గౌతమి పంపులు
వాడి మా నోటి సమస్యలను తీర్చుకొనుండి
స్వాంధరు ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్ కంపెనీ, ఫోన్లు 4839 4840
మధుగాలైన్సు, మొగల్రాజపురం. విజయవాడ-2.

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd H. NO 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 56, సంచిక 294

విజయవాడ, మంగళవారం 28-1-1969 THE ANDHRA PATRIKA ఉదయం 6 పుటలు : 12 పైసలు

మేహరాజ లేహ్యము
శరీరంలోగల్గు నానావిధములైన చర్మవ్యాధులకుశ్రేష్ఠమైన లేహ్యం నల్లటి చుక్కలు, శరీరం నల్లబడుట, నానా విధమైన తామరవ్యాధులు, మేహ పుండ్లు, దురద మొదలగు చర్మ వ్యాధులను పోగొట్టును. అర్ధరుతో రు.2/
పంపిన వి.పి.పి. ద్వారా పొందవచ్చును. 1 డి. శరీరం రూ. 10—
శ్రీ అంబికా మెడికల్ హాల్
పి. బి. నెంబరు 300, 19, కుర్నూలు మొదలి వీధి, (మురుగన్ టాకీస్ సమీపం), మద్రాసు-1. ఫోన్: 37533

పాకిస్తాన్ తో సత్సంబంధాలకు భారత్ కృషి: బల్గేరియా ప్రశంస

ద్విపక్ష చర్చలద్వారా వివాదాలు తేల్చుకోవాలనిరష్యా ఆకాంక్ష

భారత్. బల్గేరియా ప్రధానుల సమిష్టి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 27.

తాష్కెంట్ ప్రకటన ప్రాతిపదికగా పాకిస్తానతో సంబంధాలను మామూలుస్థితికి తీసుకురావడానికి భారత్ చేస్తున్న కృషిపట్ల బల్గేరియా ప్రధాని శ్రీ టోడోరిఖోవ్ ప్రశంసా భావాన్ని వ్యక్తంచేశారు.

ప్రత్యక్ష, ద్విపాక్షిక చర్చల ద్వారా భారత్, పాకిస్తాన్ దేశాలు తమ విభేదాలన్నింటినీ పరిష్కరించుకొనగలవని ఆశిస్తున్నామని ఆయన నేడిక్కడ విడుదలయిన భారత్, బల్గేరియా ప్రధానుల సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రపంచ శాంతి ప్రయోజనాల దృష్ట్యా అన్ని సమస్యలను బలప్రయోగం లేకుండా పరిష్కరించుకోవడం అత్యవసరమని ఉభయ ప్రధానులు ఆ సంయుక్త ప్రకటనలో పునరుద్ఘాటించారు.

భారత్—బల్గేరియా సంబంధాలనుగురించి ప్రస్తావిస్తూ, పూర్తి సమానత్వం, పరస్పర గౌరవ ప్రయోజనాలు ప్రాతిపదికగా ఉభయ దేశాల స్నేహ సంబంధాలు, సహకారం పెరుగుతూండడం పట్ల ఇద్దరు ప్రధానులు సంతృప్తి వెల్లడించారు.

1969—73 కు గాను ఉభయ దేశాల మధ్య వాణిజ్యం, చెల్లింపుల ఒప్పందం, సాంస్కృతిక ఒప్పందం, ఆర్థిక, శాస్త్రీయ సాంకేతిక సహకార ఒప్పందాలను, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను ఉభయులు పరిశీలించారు. ఉభయ దేశాల సంబంధాలను అన్ని రంగాలలో పటిష్టం చేసి, నిస్తరింపజేసే కృషి కొనసాగించడానికి సంసిద్ధతను వారు ప్రకటించారు.

పశ్చిమాసియా సమస్య పరిష్కారంలో జాప్యం కొనసాగడం పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, సైనిక విజయం ఫలితంగా దురాక్రమణదారునికి దక్కకుండా చేస్తే తప్ప శాంతిని కాపాడడం సాధ్యం కాదన్న దృఢ విశ్వాసాన్ని వారు పునరుద్ఘాటించారు. 1967 నవంబర్ 22న భద్రతామండలి చేసిన తీర్మానాన్నుసరించి శాంతియుత పరిష్కారం సాధించడంలో పూర్తిగా సహకరించవలసిందని వారు అన్ని పక్షాలను కోరారు.

యత్నాం విషయం ప్రస్తావిస్తూ, వియత్నాం ప్రజలు ఎవరి జోక్యం లేకుండా శాంతియుతంగా తమ భవిష్యత్తును నిర్ణయించుకొనడం త్వరలోనే సాధ్యం కాగలదన్న ఆశాభావాన్ని వారు వ్యక్తం జేశారు.

పరస్పర గౌరవం, ఇతరుల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకొనకపోవడం ప్రాతిపదికగా బాల్కన్ దేశాల మధ్య సత్సంబంధాలను, సహకారాన్ని పెంపొందించడం తమ ప్రభుత్వ విధానమని శ్రీ రిఖోవ్ శ్రీమతి గాంధీతో చెప్పినట్లు సంయుక్త ప్రకటన పేర్కొన్నది.

బాల్కన్ దేశాలలో శాంతి కొనసాగగలదన్న ఆశాభావాన్ని శ్రీమతి గాంధి వ్యక్తంచేశారు.

పెక్కు అంతర్జాతీయ సమస్యలపట్ల వైఖరి, దృక్పథం విషయంలోను, ఉభయ దేశాల మధ్య ప్రస్తుతం ఉన్న స్నేహ సంబంధాలను పటిష్టం చేయాలన్న కోరిక విషయంలోను గల సారూప్యం ఉభయ దేశాల నాయకుల చర్చలవల్ల వెల్లడైంది.

ప్రపంచ శాంతిని కాపాడి, పటిష్టం చేయడానికి చైతన్యవంతంగా కృషి చేయడం ప్రస్తుత పరిస్థితులలో అత్యంత ముఖ్యమని, ఉభయ నాయకులు గుర్తించారు. ఇది సాధించడానికి అన్ని సమస్యలు, వివాదాలను శాంతియుతంగా పరిష్కరించుకొనడం అవసరమన్న విశ్వాసాన్ని వారు పునరుద్ఘాటించారు.

—:o:—

గోవా యోధుడు రనడే విడుదల

పనాజీ, జనవరి 27.

పోర్చుగీసు ఖైదులో వున్నట్లు గోవా స్వాతంత్ర్య యోధుడు, ప్రముఖ దేశభక్తుడు అయిన శ్రీ మోహన రనాడే విడుదల చేయబడినట్లు గోవా లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ సికుల్ సేన్ నిన్న ఉదయం ఇక్కడి ప్రకటించారు.

"పోర్చుగీసు ప్రభుత్వం శ్రీ రనాడేను విడుదల చేసినట్లు విస్తృతీయ వార్తాసంస్థల ద్వారా నాకు తెలిసింది. త్వరలోనే ఆయనను మనం చూడగలమని ఆశించవచ్చు." అని శ్రీ సేన్ రిపబ్లిక్ దినోత్సవ కవాతు సందర్భంగా విలేకరులతో వ్యాఖ్యానించారు.

తదుపరి, ముఖ్యమంత్రి శ్రీ దయానంద బాందోడ్కర్ ఈ వార్తను ధృవపరచారు. "నాకు అందిన సమాచారాన్ని బట్టి శ్రీ రనాడే ఇప్పుడే రోమ్ నగరం చేరుకున్నారని తెలిసింది. అని కూడా ఆయన చెప్పారు.

పోర్చుగీసు ప్రభుత్వం శ్రీ రనాడేకి 1956 లో 28 సంవత్సరాల జైలుశిక్ష విధించింది. 1959 లో ఆయనను పోర్చుగల్‌కు పంపింది.

నాన్ ముల్కీ సిబ్బంది బదిలీపై రిట్: హైకోర్టుచే విచారణకు స్వీకరణ: ఫిబ్రవరి 5 కు వాయిదా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27:

తెలంగాణాలోని నాన్ ముల్కీ ఉద్యోగులను ఆంధ్ర ప్రాంతానికి బదిలీచేస్తూ, రాష్ట్రప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను సవాలుచేస్తూ, కొందరు రాష్ట్రప్రభుత్వోద్యోగులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు విచారణకు స్వీకరించింది.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ జగన్మోహనరెడ్డి, న్యాయమూర్తి శ్రీ ఎ. సాంబశివరావు ఈ రిట్ పిటిషన్‌ను స్వీకరించి, దీనిపై తుది విచారణను ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వోద్యోగుల నిబంధనలక్రింద తెలంగాణా ప్రాంతవారికి కేటాయించబడిన వివిధ పదవులకు 1956 నవంబర్ 1 తర్వాత నియమించబడిన తెలంగాణేతర వ్యక్తులు 1969 ఫిబ్రవరి 28 లోగా ఆ పదవులనుంచి విడుదల చేయబడాలని రాష్ట్ర ప్రభుత్వం 1969 జనవరి 21వ తేదీన జారీ చేసిన ఒక ప్రకటన ద్వారా ఉత్తర్వు చేసింది.

తెలంగాణా రక్షణలు సమర్థంగా అమలు జరుగుతుందని తీసుకొనవలసిన చర్యలను గురించి పరిశీలించేందుకు జనవరి 19వ తేదీన జరిగిన అఖిలపక్ష నాయకుల సమావేశం తీసుకున్న నిర్ణయాన్ని అనుసరించి ఇరవై ఉద్యోగులతో ప్రభుత్వం పై ఉత్తర్వు జారీ చేసింది.

తెలంగాణా నుంచి విడుదలయిన నాన్ ముల్కీ ఉద్యోగులందరికీ ఆంధ్ర ప్రాంతంలో ఉద్యోగాలు యివ్వడం జరుగుతుందని, వారి సర్వీసుకు అంతరాయం కలగదని కూడా ప్రభుత్వ ఉత్తర్వు పేర్కొన్నది.

ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా రిట్ పిటిషన్ దాఖలు చేసిన నాన్ ముల్కీ ఉద్యోగులు ప్రభుత్వ ఉత్తర్వు అమలువల్ల వెంటనే తాము ఉద్యోగాల నుంచి విడుదల చేయబడే ప్రమాదం కలదన్న భయాన్ని వ్యక్తం చేశారు.

ఈ ఉత్తర్వు రాజ్యాంగంలోని 16వ అధికరణానికి భంగకరంగా వుందని, రాష్ట్ర ప్రభుత్వం అధికారాలకు మించినదని వాదులు వాదించారు. ఇప్పుడు ప్రభుత్వం చర్యవల్ల తాము తమ కుటుంబాలను, వివిధ సంస్థలలో చదువుకొంటున్న తమ పిల్లలను వదలిపెట్టి తెలంగాణా ప్రాంతంనుంచి బయటకు పోవలసిన పరిస్థితి ఏర్పడిందన్నారు.

1957 సంవత్సరం ప్రభుత్వోద్యోగుల చట్టం, దాని నిబంధనలకు తాము తెలంగాణా ప్రాంతంలో కొనసాగడానికి ఏలాంటి సంబంధం లేదని పిటిషనర్లు పేర్కొన్నారు. పైగా తాము 1959లో నియామకం జరిగిన తేదీనిచాలా కాలం ముందే "రిక్రూట్" అయ్యామని, అందువల్ల 1959 చట్టం నిబంధనలు తమకు వర్తించవని వీరు వాదించారు.

పైగా ప్రభుత్వ ఉత్తర్వు రాజ్యాంగ బద్ధంగాకాక, రాజకీయప్రత్రం ఆధారంగా రూపొందించబడినదని వారన్నారు. ఈనెల 19వ తేదీన అఖిలపక్ష నాయకుల సమావేశం తీసుకున్న నిర్ణయం ప్రాతిపదికపై ఈ ఉత్తర్వు జారీ చేయబడిందని, కాగా రాజ్యాంగాన్ని అనుసరించి ప్రమాణస్వీకారం చేసిన మంత్రులు, గవర్నర్ సలహా నిర్ణయం తీసుకోవలసివుందని అన్నారు.

ఈ ఉత్తర్వును రద్దు చేయాలని, రిట్ పిటిషన్‌పై తీర్పు చెప్పేలోగా, ఉత్తర్వు అమలును ఆపివేయాలని, కోరిన తాము తెలంగాణా ప్రాంతం నుంచి వంపివేయబడితే కుటుంబాలు దెబ్బతినగలవని వారు కోరారు.

జంట నగరాలలో వివిధ ప్రభుత్వ కార్యాలయాలలో పని చేస్తున్న శ్రీ ఎం. రామారావు, సుమారు నలుగురు ఎస్. జి. ఒ. లు ఈ రిట్ అర్జీని దాఖలు చేశారు. శ్రీ పి. ఎ. చౌదరి (అడ్వకేట్) వారి తరపున హాజరైనారు.

అడ్వకేట్ జనరల్ శ్రీ వి. వి. సుబ్రహ్మణ్యం గారిని, ఫిబ్రవరి 3 వ తేదీలోగా "కౌంటర్" దాఖలు చేయాలని కోర్టువారు ఆదేశించారు.

దీనిపై ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సూచ్యాడుతూ, ఈ కేసు పరిష్కారం అయ్యేలోగా, అయిదుగురు అర్జీ దారులను వారి పదవులనుంచి కదలించడం జరగదని కోర్టు వారికి హామీ ఇచ్చారు.



విజయవాడలో 27వ తేదీన అన్ని విద్యాసంస్థలకు చెందిన వేలాది విద్యార్థులు సమ్మె చేసి వురేగింపు జరిపినప్పటి దృశ్యం.

ఢిల్లీలో నేతపర్వంగా రిపబ్లిక్ దినోత్సవం

20 లక్షల మందిని ముగ్ధులను చేసిన త్రివిధ బలాల కవాతు. 166 విమానాలవిన్యాసాలు

న్యూఢిల్లీ, జనవరి 27:

భారత రాజధాని నగరంలో నిన్న ఉదయం రిపబ్లిక్ దినోత్సవ కవాతు అత్యంత వైభవోపేతంగా జరిగింది. చలి గాడుపులు విస్తున్నా, ఆకాశం మేఘావృతమైఉన్నా సరకు చేయక ఇరవై లక్షల మందికి పైగా జనం ఆనందోత్సాహాలతో ఉత్సవాలను తిలకించారు.

దేశంలో తయారైన కవాతు సందర్భంగా ప్రదర్శించబడిన ఆయుధాలు—టాంకులు, తుపాకులు, విమానాలు—సైనిక సామగ్రుల తయారీలో స్వయం సమృద్ధిని సాధించడానికి భారత జాతి సాధించిన ప్రగతిని సవరంగా వెల్లడించాయి.

పతాకాలతో అలంకరించబడిన రాజపథంలో ముదురు ఎరుపు, బంగారు రంగుల దాదాపు క్రింద పూలతో సింగారించబడిన ఎత్తయిన వేదికపై నిల్చుని రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్ సైనిక వందనం స్వీకరించారు.

విజయ చౌక్‌నుంచి చరిత్రాత్మకమైన ఎర్రకోటవరకు గల 11 కిలోమీటర్ల మార్గం పొడవునా లక్ష దాది జనం నిల్చున్నారు.

భారత దేశంలో తయారైన, ప్రపంచంలో అత్యుత్తమమైన టాంకులలో ఒకటిగా పేరుగాంచిన వైజయంత టాంకు, పర్వత ప్రాంతాలలో యుద్ధాలకు ఉపయోగించే కొత్తరకం తుపాకులు, శతఘ్నులు ఎ. సి. కె. తుపాకులు రాష్ట్రపతి నిల్చున్న వేదిక ముందునుంచి వెళ్లినప్పుడు, మిగ్—21, హెచ్. ఎస్—24' గ్నాట్ విమానాలు అమితవేగంతో పైన ఎగిరినప్పుడు జనం పులకితులయ్యారు. రాక్షసి శకటాలపై అమర్చబడిన రెండుచోదితాస్త్రాలను కూడా జనం చూచారు.

ఆరు గుర్రాలుపూన్చిన బగ్గీలో బయలుదేరి రాష్ట్రపతి వేదికవద్దకు వచ్చారు. అశ్వికదళ అంగరక్షకులు రాష్ట్రపతి సైనిక ధ్వజాలను ధరించి ఆయన వెనుక ఉన్నారు. రాష్ట్రపతి బగ్గీ దిగగానే 31 తుపాకులు ప్రేల్చి ఆయనకు సైనిక వందనం సమర్పించడం జరిగింది. సైనిక బ్యాండు జాతీయ గీతం ఆలాపించింది.

భారత సాయుధ బలాల అధినేత కూడా అయిన రాష్ట్రపతికి రక్షణమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌ను, త్రివిధ బలాల అధిపతులను పదాతిబలాధిపతి జనరల్ కుమార్ మంగళం, వైమానిక బలాధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్, నౌకాబలాధిపతి అడ్మిరల్ చటర్జీ— ప్రధాన మంత్రి పరిచయం చేశారు.

రాష్ట్రపతి వేదిక నెదుట ప్రముఖుల కోసం ఏర్పాటు చేయబడిన ఆసనాలలో బల్గేరియా ప్రధాన మంత్రి తదితర మంత్రులు, హంగరీ లోహశాఖ మంత్రి, అమెరికా నావికుల ఉద్యమ నాయకుడు స్టర్లీయ హార్టిల్ లూథర్‌కింగ్ సతీమణి శ్రీమతి కొరెట్టాకింగ్, పలువురు రాష్ట్ర ప్రముఖులు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, దౌత్య ప్రతినిధులు ఆసీనులయ్యారు.

సాయుధ బలాలు, విద్యార్థి సైనికదళం, పోలీసు, తదితర భద్రతా దళాలకు చెందిన సుమారు 10 వేల మంది సిబ్బంది కవాతులో పాల్గొన్నారు. మాజీ సైనికులు, పర్వతకులు సంగీత కారులు బడిపిల్లలు వారి వెనుక ఉన్నారు. ఢిల్లీ ప్రాంతం సైనికాధికారి

(మిగతా 4 వ పేజీలో)

కేంద్రం యిచ్చే ఋణాలు రాష్ట్రాలు తీర్చడానికి వ్యవధి

కాలపరిమితి పెంపుపై ప్రణాళికా సంఘం పరిశీలన. త్యాగి వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27:

రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకునే ఋణాలను తిరిగి చెల్లించడానికి కాల పరిమితిని పెంచే విషయం ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నది.

ప్రణాళికా సంఘం పరిశీలన కోసం ఈ సూచనను అయిదవ ఆర్థిక సంఘం చేసింది.

ఆర్థిక సంఘం అధ్యక్షుడు శ్రీ సుబ్రహ్మణ్యత్యాగి ఈ విషయాన్ని నేడిక్కడ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం నుంచి తీసుకునేఋణాలు తిరిగి చెల్లించడానికి గడువు ఎక్కువ చేయాలని అనేక రాష్ట్రాలు నడేపే కేంద్ర ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తున్న విషయం తెలిసిందే. అయిదవ ఆర్థిక సంఘం వివిధ రాష్ట్రాలలో పర్యటిస్తున్న సందర్భంగా ఈ రాష్ట్రాలు పైనమస్యను గురించి ప్రధానంగా ఆర్థిక సంఘం సభ్యుల దృష్టికి తెచ్చాయి.

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ఈ సమస్యను గురించి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయితోను, కేంద్ర అధికారులతోను కూడా అనేక మార్లు ప్రత్యేకంగా ప్రస్తావించారు. సలుమార్లు రాష్ట్ర శాసన సభలో కూడా ఈ విషయం చర్చకు వచ్చిన విషయం చదువరులకు తెలిసిందే.

భారత్ లో నేపాల్ కొత్త రాయబారి

న్యూఢిల్లీ, జనవరి 27: భారత్‌లో నేపాల్ కొత్త రాయబారిగా సర్దార్ భీమ్ బహదూర్ పాండే నియమితులైనారని, నేడిక్కడ అధికారయుతంగా పత్రికా ప్రకటన వెలువడింది.

ఆంధ్రలో పెట్రోలు పోట్లు విద్యార్థుల సమ్మె: పైళ్లకు అవరోధం

తెలంగాణాలో ఆంధ్రుల హక్కులు కాపాడాలని కోరుతూ ప్రదర్శనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, జనవరి 27:

తెలంగాణాలో ఆంధ్రుల హక్కులు కాపాడాలని కోరుతూ విజయవాడ, గుంటూరు, రాజమండ్రి, నిడదవోలు, తేనాలి, ఏలూరు వగైరా పట్టణాలలో విద్యార్థులు నేడు కూడా సమ్మెలు చేసి ఊరేగింపులు, సిరసన ప్రదర్శనలు జరిపారు. పైళ్ళను, బస్సులను పెక్కుచోట్ల అడుకొయింది, రాకపోకలకు అవరోధం కలిగించారు.

విజయవాడలో

విజయవాడ, జనవరి 27: ఈ నెల 24వ తేదీన యిక్కడ ప్రారంభం అవుతుందని వున్న విద్యార్థుల సమ్మె ఆ రోజు ముఖ్యమంత్రి విద్యార్థుల సభలో ప్రసంగించటానికి అంగీకరించిన కారణంగా వాయిదా పడి యీ రోజు ప్రారంభమయింది.

అయితే సమ్మె కొనసాగింపు విషయమై యీ రోజు రాత్రి నిర్ణయించటం జరుగుతుంది. యీ రోజు యిక్కడ దుకాణాలు కూడా మూసి వేశారు.

యీ రోజు ఉదయం వివిధ కళాశాలల విద్యార్థులు అత్యంత ఆవేశంతో తమ కళాశాలలనుండి వురేగింపులు జరిపారు.

1వ టవునులోని కె. బి. ఎన్. కళాశాల నుంచి ప్రారంభమయిన వురేగింపులో చాలా మంది విద్యార్థులు పాల్గొన్నారు. వురేగింపు 1వ టవునులోని హైస్కూళ్ళ మీదుగా వచ్చింది. హైస్కూళ్ల విద్యార్థులు కూడా వురేగింపులో కలిశారు. వురేగింపుతో వస్తూ విద్యార్థులు దుకాణాలు మూయవలసిందిగా కూడా విజ్ఞప్తి చేశారు.

వురేగింపు కాళేశ్వరరావు మార్కెటు ముందుగా రైల్వేబిడ్జి క్రిందుగా హాస్పిటల్ రోడ్డుమీదుగావచ్చి గాంధినగర్ హైస్కూలు విద్యార్థులను ప్రబోధించారు. అక్కడి విద్యార్థులను కలుపుకుని సత్యనారాయణపురం ఎ.కె.టి. పి. హైస్కూలు విద్యార్థులను కూడా కలుపుకుని గవర్నరుపేట బిసెంటు రోడ్డు మీదుగా తంగిరాల రాఘవయ్యపార్కు వద్ద బందరు రోడ్డుచేరి నేరుగా సబ్‌కలెక్టర్ కార్యాలయంవద్దకున్న పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సు చేరారు.

అలాగే పాలిటెక్నిక్ ఐ. టి. ఐ. కళాశాలలనుండి విద్యార్థులు వురేగింపులో బయలుదేరారు. త్రోవలో లయోలా కళాశాలమీదుగా వచ్చారు. అక్కడి విద్యార్థులు కూడా కొంత మంది వురేగింపులో చేరారు.

ప్రభుత్వ కళాశాలనుండి బయలుదేరిన వురేగింపులో వందలాది విద్యార్థులు ఆవేశంతో పాల్గొన్నారు. నినాదాలు చేశారు. ఏబీరూ రోడ్డు మీదుగా గవర్నరుపేట బిసెంటు రోడ్డు మీదుగా వురేగింపు సాగింది. దారిలో దుకాణాలను మూయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అన్నారిపార్కు ముందుగా వురేగింపు తిరిగి, సి. వి. రెడ్డి మున్సిపల్ హైస్కూలు విద్యార్థులను కూడా కలుపుకుని పి. డబ్ల్యు. డి. కార్యాలయం మీదుగా పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సు చేరింది.

ఈ గ్రౌండ్సులో జరిగిన విద్యార్థుల సమావేశంలో వేలాది విద్యార్థులు అత్యంత ఆవేశంతో పాల్గొన్నారు. తెలంగాణాలోని ఆంధ్రులకు రక్షణ యివ్వాలి అని, ముల్కీ ఎద్దతి రద్దు చేయాలి అని, తెలంగాణా హోటళ్లను రద్దు జేయాలని ముఖ్యమంత్రి 'డవున్, డవున్' అని నినాదాలు మిన్నుముట్టాయి. సమ్మె కొనసాగింపు రాత్రి సమావేశానికి వాయిదా వేశారు.

విద్యార్థులు ప్రతి రోడ్డును గోడను యీ నినాదాలతో నింపివేశారు. రోడ్లమీద పోయే బస్సులను, లారీలను, యితర వాహనాలను అసిటాటిమాదినినాదాలు వ్రాసిన తరువాతగానవిడిచిపెట్టేవి. విద్యార్థులలో ఎంతో ఉద్రిక్తత కనిపించినా పట్టణంలో యీ రోజు ఎట్టి సంఘటనలు జరుగలేదు. ప్రశాంతంగానే వుంది. ప్రతిముఖ్యమైన రోడ్లజంక్షన్లలోను కళాశాలల, హైస్కూళ్ళముందు సాయుధ పోలీసు పిక్కెట్లను కాపలాపెట్టారు. పోలీసు అధికారులుకూడా సాయుధ పోలీసుదళంలో వ్యానులలో వివిధ ప్రాంతాలలో గస్తీసంచారం చేశారు.

విద్యార్థుల మనస్థితిచూస్తే యీరోజులో సమ్మెతగ్గేటట్టు లేదు. కొనసాగేట్టు కనిపిస్తోంది.

గుంటూరులో సమ్మె

గుంటూరు, జనవరి 27: తెలంగాణాలో జరుగుతున్న హక్కుల ఉద్యమానికి వ్యతిరేకంగా నేడిక్కడ అనేక విద్యా సంస్థల విద్యార్థులు సమ్మె చేశారు. హిందూకళాశాల, ఏ. సి. కళాశాల, జార్జిమూడి కుప్పుస్వామి కళాశాల, మహిళాకళాశాల, సంస్కృతకళాశాల, పోస్టు గ్రాడ్యుయేట్ సెంటర్, పోలిటెక్నిక్, ఎం.జి. హైస్కూలు, బలగం రామారావు హైస్కూలు, లూథరన్ మల్టీపర్పస్ స్కూలు మొదలైన ఉన్నత పాఠశాల విద్యార్థులు అందరూ సమ్మె చేస్తున్నారు.

సమ్మె ప్రశాంతంగా జరిగింది. కొంత మంది విద్యార్థులు వురేగింపు జరిపి, "ముల్కీ డవున్ డవున్, ఆంధ్ర హక్కులను రక్షించాలి" అని నినాదాలు చేశారు.

పట్టణంలో వురేగింపులు, సభలను నిషేధిస్తూ పోలీసు చట్టంలోని 30 వ సెక్షన్ అమలులో వుంది.

గుంటూరు పట్టణంలో నలుగురు విద్యార్థులు అయిదవ రోజున కూడా వరసక్రమం నిరాహారదీక్షలు సాగించారు.

ఒంగోలులో కూడా దీక్షలు సాగుతున్నాయి.

రాజమండ్రిలో

రాజమండ్రి, జనవరి 27: ఇక్కడి ప్రభుత్వ ఆర్ట్సు కళాశాల, సెకండరీ పాఠశాల విద్యార్థులు నేడు సమ్మె చేశారు. తెలంగాణా ఆందోళనకు ప్రతిగా ఆందోళనలో పాల్గొన్నారు. పూరి—హైదరాబాద్ పాసింజరులోను, తదితర రైళ్లలోను తెలంగాణా నినాదాలు ప్రతి నినాదాలు చేశారు. అయితే రైళ్ళను నిలుపుదల చేయలేదు. నష్టం కలుగ చేయలేదు. కనుగా

మిగతా 2 వ పేజీలో

ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్ బస్సు దగ్ధం

సిర్పూర్ కాగజ్‌నగర్‌లో తెలంగాణా ఆందోళనదార్ల చర్య

హైదరాబాద్, జనవరి 27: ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్—కాగజ్‌నగర్‌లో గత బుధవారంనాడు తెలంగాణా ఆందోళన కారులు రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన ఒక ఎక్స్‌ప్రెస్‌బస్‌కు నిప్పంటించి తగులబెట్టారని నిన్న ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అలస్యంగా సమాచారం అందింది.

బస్సు పూర్తిగా దగ్ధం అయింది. ఆందోళన కారులు ముందు ఆ బస్సుపై రాళ్లు విసిరారు. అందువలన కండక్టరు గాయపడటం జరిగింది.

భద్రాచలం వేర్పాటు; నిరాహార దీక్ష

భద్రాచలం, జనవరి 27: భద్రాచలం తాలూకాను ఖమ్మం జిల్లానుంచి వేరుచేసి తూర్పు గోదావరిజిల్లాలో విలీనం చేయాలని లేదా తెలంగాణా ప్రాంతం వారికిగల హక్కులను భద్రాచలం ప్రాంతానికి విస్తరింపచేయాలని కోరుతూ కూనవరంకు చెందిన షెక్ అమానుల్లా ఇప్పటినుంచి నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించారు. భద్రాచలం, దమ్మపేట, గూడెం, కూనవరంలలో నిన్న పూర్తి హర్తాల్ జరిగింది.

ఒకప్పుడు ఆంధ్రలో తూర్పు గోదావరి జిల్లాలో భాగంగా ఉండి ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో చేర్చబడిన భద్రాచలంలో నేడు పూర్తి హర్తాల్ జరిగింది.

భద్రాచలం విద్యార్థులు ప్రశాంతంగా ఆందోళన సాగిస్తున్నారు.

శ్రీ కె. కె. దొర (ఎం. ఎల్. సి) అధ్యక్షతను పెద్దల, విద్యార్థి నాయకుల సభ జరిగింది. భద్రాచలం డివిజన్‌ను తిరిగి తూర్పు గోదావరిలో చేర్చేవరకు ఆందోళన కొనసాగించాలని తీర్మానించారు.

శ్రీమతి పి. వాణి రమణారావు (ఎం. ఎల్. సి) శ్రీ ఆర్. కె. చౌదరి ముఖ్యమంత్రిని కలుసుకొని పరిస్థితులు తెలియజేయడానికిగాను నేడు హైదరాబాద్ వెళ్లారు.



లిట్ క్విజ్ నెం. 44 సొల్యూషన్

Originally	Accuracy	Instinctive	Beauty	Being
Concentration	Concord	Poverty	Desire	Destruction
Moral	Truth	Foreign	Invention	Morality
	Novels	Rational	Recreates	

WIN Rs. 25000 FIRST PRIZE & BREAK THIS RECORD!
LitQuiz NO. 45
Rs 50000
15 LANGUAGES
175 AGENTS
250 PERIODICALS FOR PUBLICITY
ASK FOR A FREE COPY OF LITQUIZ WEEKLY
SEE ENTRY FORM IN SUNDAY EDITION OF YOUR DAILY NEWSPAPER.
LITQUIZ PRIVATE LTD. BOMBAY-7.
ఎంట్రీ ఫారము తేది 7—2—69 ఆంధ్ర పత్రికా దినపత్రికలోను, తేది 2—2—69 ఆదివారం ఆంధ్రప్రభలోను చూడండి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు

టెండరు నోటీసు నెం. 1

1. చిత్తూరు (ఆంధ్రప్రదేశ్) నందలి డయరీ బిల్డింగు స్థలమునందు నిబ్బంది నివాస గృహములు నిర్మించుటకై ఈ క్రింది సంతకముదారునిచే పి.డబ్ల్యు.డి. యందు రిజిస్టరైన కంట్రాక్టర్లనుండియు మరియు పేరుగల ఫరములు నుండియు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. కంట్రాక్టు ఫారము కె-2.

2. కంట్రాక్టు విలువ రు. 33,450 డిపాజిట్ చేయువలసిన ధరావత్తు సొమ్ము రు. 850.

3. టెండరు షెడ్యూళ్లఖరీదు రు.10-3 పనిపూర్తి కావలసిన కాలము : ఆరు నెలలు.

4. ధరావత్తు డిపాజిట్టు సొమ్ముతో కూడిన టెండర్లను అందుకొను ఆఖరు తేది : 5—2—69 సా. 3 గంటలు. టెండర్లు తెరువబడు తేది—అదే దినము సా. 3—30 గం.

5. టెండరు డాకుమెంట్లకు దరఖాస్తులు అందుకొను ఆఖరు తేది 31—1—69.

6. టెండర్లు డాక్యుమెంట్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు, లాలాగూడా పోస్టు, లాలాపేట, సికింద్రాబాద్—17 నుండి ఆఫీసు పనివేళలో తేది 20-1-69 నుండి 31-1-69 వరకు పని దినములలో ఏనాడైనను పొందవచ్చును.

7. పైన తెలిపిన ధరావత్తు మొత్తమును ఈ క్రింద తెలిపిన ఖాతాకు బదులుగా డిపాజిట్ చేసి, అందుకు సంబంధించిన ఒరిజినల్ చలానా టెండరుకు జతపర్చి పంపవలెను.

"T Deposits and advances part II Advances not bearing interest other deposits on account of departmental and Judicial deposits Civil Deposits. Revenue deposits Earnest money deposits of contractors in favour of the Executive Engineer, Integrated Milk Project Secunderabad for the work as above

8. టెండర్లు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికేటు మరియు తగిన అధికారులనుండి పొందిన ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికెట్లు దాఖలు పరచిన తరువాతనే టెండరు డాకుమెంట్లు జారీ చేయబడును.

కే. రామకృష్ణరావు,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,
ఇంటిగ్రేటెడ్ మిల్క్ ప్రాజెక్టు,
సికిందరాబాద్ (ఎ. పి.)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు (ప్రాజెక్టు)
డివిజన్ మెంటు
నాగార్జునసాగర్ ప్రాజెక్టు
[కుడికాలువ]

టెండరు నోటీసు నెం 19/68-69

ఈ దిగువ సుదహరించిన పనికి 'L. S.' కాంట్రాక్టు ఫారములో సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీర్ నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్, లింగంగుంట్ల, సర్వారావుపేట పోస్టు, గుంటూరుజిల్లా వారిచే రిజిస్టరు చేయబడిన P. W. D. క్లాస్ II సీల్ కాంట్రాక్టర్లనుండి మరియు నాగార్జునసాగర్ కెనాల్సు చీఫ్ ఇంజనీరు వారి జనరలికిలోబడి విభ్యతిపొందిన సంస్థలనుండి సదరు ఆఫీసులో 26—2—69 తేదీ సాయంకాలము 4 గంటలవరకు తీసుకొనబడి, అదే రోజున 4—30 గంటలకు తెరువబడును.

1. పనిపేరు:— నాగార్జునసాగరు జలహరుకాలువ (కుడికాలువ) కి. మీ 160.93 నుండి 162.14 వరకు (మైలు 100/0 నుంచి 100/6 వరకు) త్రవ్వుట.
2. ధరావత్తు సొమ్ము:— రూ 14,400/—
3. పనిపూర్తి చేయుకాలము:— 18 నెలలు
4. టెండరుషెడ్యూలుఖరీదు:— రూ30.90

టెండరు షెడ్యూలుకొరకు ధరఖాస్తులు 15—2—69వ తేదీ వరకు తీసుకొనబడును. టెండరుషెడ్యూళ్ళు 20—2—69తేదీ నుండి సూపరింటెండింగు యింజనీయరు వారి కార్యాలయమునుండి, సదరు కార్యాలయము పని చేయు వేళలలో పొంద వచ్చును.

పై సుదహరించిన ప్రకారము షెడ్యూలు ఖరీదు స్టేటు బ్యాంక్‌ఆఫ్ ఇండియాలోగాని, స్టేటుబ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని, నాగార్జునసాగర్ పే అండ్ అకౌంట్సు ఆఫీసరు లింగంగుంట్ల వారిపేర డిమాండు డ్రాఫు ద్వారా చెల్లించవలెను. సదరు డిమాండ్ డ్రాఫు ధరఖాస్తు ఫారములో జతపరచి, సూపరింటెండింగ్ ఇంజనీయరువారి వర్క్సల్ అసిస్టెంటుగారికి పంపుకొనవలయును. టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసుచేయబడదు.

షరా:— స్థిరధరావతుసొమ్ము చెల్లించే విషయములో నాగార్జునసాగర్ కాలువల చీఫ్ ఇంజనీయరువారివద్ద రూ: 50,000/— ధరావతు చెల్లించిన కాంట్రాక్టుదారులు పైనుదహరించిన ధరావతు సొమ్ములో 2/5 వంతు మాత్రమే చెల్లించిన పూర్తి స్థిర ధరావతు చెల్లించినట్లు పరిగణింపబడును.

(సం) ఎ. వి. రాఘవరాజు,
సూపరింటెండింగ్ ఇంజినీర్
లింగంగుంట్ల, 21—1—69. } నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిలు, లింగంగుంట్ల.

* కావలెను *

ప్రముఖ అంతర్జాతిక కార్యాలయములో —

ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఏజెన్సీస్ గా

పనిచేయుటకు తగిన అర్హతలు మరియు చక్కని అనుభవము గల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

పూర్తి వివరములతో అభ్యరులు తమ దరఖాస్తులను—

Box No 303
C/o ఆంధ్రపత్రిక, మద్రాసు-1

నకు వెంటనే పంపవలసినదిగా కోరబడుచున్నారు.

ఆహార వ్యవసాయ సమాజవికాస, సహకార మంత్రిత్వ శాఖ

రక్షణ సర్వీసులకు డబ్బాలలో నిల్వ ఉంచిన పండ్లు, కూరగాయలు, జామ్సు, డబ్బాలలో నిల్వయుంచిన మాంసము తత్సంబంధమైన పదార్థములు, పంది మాంసము, సాసేజి, హామ్, డబ్బాలలో నిల్వయుంచిన చేపలు, శుద్ధిచేసిన నూనెలు, డబ్బాలతో నిల్వయుంచిన ఎండుకూరలు, పాడిసరుకులు (డబ్బాలలో వెన్న, కండెన్స్‌డ్ మిల్కు పొపొడి, డబ్బాలలో జున్ను) మిల్క్‌టాఫీ, సాల్యుబుల్, బాయిల్డ్ స్వీట్సు, చాకొలెట్/బిస్కట్స్, సాస్‌బార్సు, కాఫీపొడి, కోకో పొడరు, డ్రింకింగ్ చాకొలేట్ రమ్, సిగరెట్లు, ఆహార ధాన్యములు, కాయధాన్య ములు (పప్పులు, ముడిధాన్యములు, బార్లీ) ఎండిన పండ్లు, ఆయిల్ కేక్ వగైరాల సరఫరా నిమిత్తము రిజిస్టరు చేసుకొనదలచిన పార్టీలనుంచి చీఫ్ డైరెక్టర్ ఆఫ్ పర్చేస్, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్ (ఆహార శాఖ) ఆర్మీ పర్చేజి ఆర్గనైజేషన్, న్యూఢిల్లీవారిచే దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఆహారధాన్యములు, పప్పులు, ఎండు పండ్లు, ఆయిల్ కేకు మినహా మిగతా సరుకులు ఉత్పత్తిదార్లు సరాసరి సరఫరాచేయవలెను. మధ్యవర్తులు ఏజంట్లు అనుమతించబడరు.

రిజిస్ట్రేషనుకు ఆసక్తిగల పార్టీలు ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మినిస్ట్రీ ఆఫ్ ఫుడ్ అగ్రికల్చర్, కమ్యూనిటి డెవలప్‌మెంట్ అండ్ కోఆపరేషన్, డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ (ఆర్మీ పర్చేస్ ఆర్గనైజేషన్) క్రిషి భవన్, రాజేంద్రప్రసాద్ రోడ్, న్యూఢిల్లీ వారికి తాము ఏ అయిటముల సరఫరా నిమిత్తము రిజిస్టరు చేయించుకొనదలచినది స్పష్టంగా వివరిస్తూ దరఖాస్తు చేయవలెను.

davp 537 (179)/68

దక్షిణ మధ్య రైల్వే

పే డగ నోటీసు నెం pDD/4/68 తేదీ 13.12.68 కి సవరణ నోటీసు

పని వివరములు : దోన్ రైల్వేస్టేషనులో, యార్డు రీ మాడలింగు పనులకు సంబంధించి, I, II, III రైలుపులో నిబ్బంది నివాసగృహములు నిర్మించు విషయమై:

పని మొత్తము విలువ	రు. 2,20,000
డిపాజిట్ చేయవలసిన ధరావత్తు	రు. 5,500
పని పూర్తి కావలసిన గడువు	ఉత్తర్వులు అందుకొన్న తేదీ నుండి 6 నెలల కాలములోగా

సవరించబడిన తేదీల వివరము :

టెండరుఫారముల జారీకి కడపటి తేదీ:	పోస్టుద్వారా 30—1—69 స్వయంగా 1—2—69
ధరావత్తు డిపాజిట్టు చేయుటకు కడపటి తేదీ:	3—2—69 మ. 12గంటలు
టెండర్లు అందుకొనుటకు కడపటి తేది:	4—2—69 సా. 3 గంటలు
టెండరు తెరచు తేదీ & వేళ:	4—2—69సా. 3—30గంటలు.

పూనా
తేదీ 21—1—1969 } డివిజనల్ ఇంజనీరు (కన్‌స్ట్రక్షన్)
దక్షిణ మధ్య రైల్వే.

పతినిధులు కావలెను

ది 11. పత్రిక చూడ 300మంది ప్రతినిధులుకావలెను. అప్లికేషనులకు షరతులకు: నవగ్రహ అంత్రాలయ, మామిళ్లపల్లి పోస్టు, బాపట్ల తాలూకా గుంటూరుజిల్లాకు రు1-50 ఎం.ఒ.చేయండి.

అల్లసాని పెద్దన్న, సూరన్నల్ని ఎదిర్చేకావ్యంలో "సరోజిని త్రాలి కౌగిలి" విను గుంటూర్లోమీయింటర్లోరేడియోల్నాల్లేకార్డు (విశ్వకవిస్ట్రమాట్, బాటి1/15గంటూరు)

నాయిదాలచెల్లింపుపై ట్రాన్సిస్టర్ రు. 320 విలువగల ప్రపంచ ప్రఖ్యాత సేమ్ సోనల్ డీలెక్స్ 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ పోర్టబుల్ ట్రాన్సిస్టర్ నెలకు రు.10 వంతున చెల్లించి వద్దతిపై పొందండి. ప్రతి గ్రామమునకు పట్టణమునకు పంపగలము. నేడే వ్రాయండి.

JAPCO, (E-10)
P. O. Box 1382, Delhi-6.

రు. 500 నుండి రు. 12000వరకు ఋణము పొందండి

స్వంతపూమిపై గల నివాసము, వ్యాపారము, ఇండ్లకు, కార్లు, స్కూటర్లు వగైరాలకు 60 నాయిదాలలో సులభంగాచెల్లించవచ్చును. ఇంగ్లీషు లేక హిందీలో ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి.

Kuber Finance (P) Ltd
Seetla (K. 26) Amritsar.

లాభసాటి వ్యాపారము

మా ప్రపంచ ప్రఖ్యాత "జపాన్‌మాడల్" పాకెట్ ట్రాన్సిస్టర్‌కు నెలకు రు. 450 జీతంమీద లేక 35% కమిషన్‌మీద ఆర్డర్లు పొందుటకు పూర్తి పైన్/పార్టు టైమ్‌వంటు పనివేయుటకు స్త్రీ పురుషులుకావలయునంటూ కావలెను. శాంపిల్ సెట్‌కు వెంటనే వ్రాయండి.

Employment Officer (A P M-88)
Box-1564. Delhi-6.

దక్షిణ మధ్య రైల్వే

నోటీసు

అల్లూరుపాడు—తిలమంచి స్టేషన్ల మధ్యగల రావెర్లపాడు స్టేషను ప్రయాణికుల బుకింగ్‌కుమాత్రము బెయిన్‌హాల్టుగా 5ఫిబ్రవరి 1969 నుంచి పనిచేయును. కావున రావర్లపాడునుంచిగూడూరుమరియుఒంగోలుల ఇరువైపులకుటికెట్లు ఆతేదీనుంచిఇవ్వబడును.

డివిజనల్ సూపరింటెండెంట్,
విజయవాడ, తేది 25—1—69.

విజ్ఞప్తి

శ్రీ శ్రీ యేడిద సిద్ధాంతి భక్తమహాశయులకు విజ్ఞప్తి

శ్రీ వాల్మీకి సంస్కృత రామాయణమునుసరించి అందరకు అందుబాటులో నుండునటుల వచనకావ్యముగ దెమ్మో 1/8 సైజులో అష్ట కాండలగల 2090 పేజీలు శ్రీఆదినారాయణ భక్త అద్భుతరామాయణమును అచ్చువేయుచున్నాను. 116 రూ: ఇచ్చే భక్తులపేర్లు పై గ్రంథములో వేయబడును. వివరములకు ఈ దిగువ అడ్రస్సులకువ్రాసి చందాదారులుగా చేరకోర్తాను. శ్రీ శ్రీ యేడిద సిద్ధాంతి, రామచంద్రపురంతాలూకా యేడిద, తూ: గో: జిల్లా

ముఖపుష్పపు ముద్రణాలయం,
ఏలూరు, పసరుపేట వ: గో: జిల్లా.

తంతి తపాలా శాఖ

విజయవాడ—సూర్యాపేట మధ్య జాతీయ రహదారి పొడవునా కొయాక్సియల్ కేబుల్స్ వేయుటకుగాను 5 అడుగుల లోతున ట్రెంచెస్ త్రవ్వుటకు సీలువేసిన టెండర్లు 14—2—1969 మ. 1గంటవరకుకోరబడుచున్నవి. దరఖాస్తు ఫారము మరియు షరతులు, నిబంధనలను దరఖాస్తుమీద డైరెక్టరు ఆఫ్ టెలిగ్రాఫ్స్, మద్రాసు—హైదరాబాద్ కొయాక్సియల్ కేబుల్ ప్రాజెక్టు, 10—4—2 మాసాబ్ టాంకు, హైదరాబాద్—28 వారినుంచి పొందవచ్చును. పి.డబ్ల్యు.డి., సి.పి.డబ్ల్యు.డి. రైల్వేలు లేక ఎం.ఇ.ఎస్. లలోరు. 5 లక్షలకు పైబడిన సివిల్ పనులకు రిజిస్టరు చేయించుకొనియున్న కంట్రాక్టర్లు మాత్రమే దరఖాస్తు చేయవలెను. టెండరు ఫారం ఖరీదు రు. 3—00.

davp. 711(53)/68

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పాలపాడి ఫ్యాక్టరీ

చిట్ టెండరు నోటీసు
No 852/BZ 69.

పాలబూత్‌లు కొయ్యతో నిర్మించి సరఫరాయుటకు సీలువేసిన టెండర్లు ప్లాంట్ మేనేజరు పాలపాడి కార్మాన, విజయవాడ—2 వారిచే కోరబడుచున్నవి.

టెండరు ఫారములు, ఎస్టిమేట్స్‌ప్లానులు వగైరాలు రు: 5—15 (వదు రూపాయల పదునైదు పైసలు మాత్రము) లక్షకన్న పన్నుతోసహా చెల్లించి దిగువ సంతకం చేసిన వారి ఆఫీసునుండి పొందవచ్చును. పైకము స్వయముగా గాని మనిఆర్డరుద్వారాగాని పంపవచ్చును. టెండరు ఫారముల కొరకు వ్రాయబడు ఉత్తరములో పృష్ఠముగా "పాలబూతుల కొరకు" అని వ్రాయవలయును

1. టెండరు ఫారములు ఆఫీసు వేళలలో అమ్ముటకుఆఖరుగడువు తేది: 15—2—1969
2. టెండరుఫారముల ఆఫీసు వేళలలోతీసి కొనుటకుఆఖరుగడువు తేది: 15—2—1969
3. టెండరు ఫారములు తెరువబడు తేది మరియు సమయము 14—2—1969 సాయంత్రము: 11—00గంటలకు

(సం) యం పూర్ణచంద్రరావు
మేనేజింగ్ డైరెక్టరు.

ఇంగ్లీషు ఒక్కటే పూర్తి అధికారభాష

6నెలల్లోగానిర్ణయం: లేకపోతేప్రత్యక్షచర్య: కేంద్రానికి హిందీయేతర సభ హెచ్చరిక

కోయంబత్తూరు, జనవరి 27:

ఇంగ్లీషు ఒక్కటే అధికారభాషగా ఉండాలని హిందీకి ప్రాంతీయ భాషా ప్రతిపత్తి మాత్రమే ఉండాలని ఇక్కడి జరిగిన హిందీయేతర రాష్ట్రాల సమావేశంలో తీర్మానించారు.

సమావేశంవారి కోర్కెలను దృష్టిలోనుంచుకొని ఆరు నెలలలో ఎరిశలించకపోతే ప్రత్యక్ష చర్యకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందనికూడా పేర్కొన్నారు.

పైన పేర్కొన్న భాషా విషయక తీర్మానం అమలు జరగడానికి రాజ్యాంగానికి తగు సవరణలు చేయాలని వారు కోరారు.

ఈ ఆరు నెలల వ్యవధిలో ఎట్టి ప్రత్యక్ష చర్యకు దిగ వద్దని విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

ఇంగ్లీషు పూర్తి అధికార భాషగా ఉండాలని కోరుతూ మైసూరు, ఆంధ్ర, కేరళ వంటి హిందీయేత రాష్ట్రాలు శాసనసభలలో తీర్మానాలు చేయాలని కోరారు. ద్విభాష సిద్ధాంతాన్ని అమలు పరచినందుకు తమిళనాడు ప్రభుత్వాన్ని సమావేశం వారు అభినందించారు.

హిందీయేతర రాష్ట్రాలలో పాఠశాలలోను, కళాశాలలలోను బోధనా భాషగా ఇంగ్లీషు, ప్రాంతీయ భాష ఉండాలని, భాషా విషయకంగా అల్ప సంఖ్యాకులకు రక్షణ ఉండాలని వారు పేర్కొన్నారు.

సుప్రీం కోర్టులోను, హైకోర్టులలోను కోర్టువారి భాషగా ఇంగ్లీషు కొనసాగాలని కూడా తీర్మానించారు. హిందీయేతర ప్రాంతాల విద్యార్థులపై త్రిభాషా సూత్రం అధికభారాన్ని కలుగజేస్తుందనారు.

అన్ని ప్రాంతీయ భాషలలోను యు.పి.ఎస్.సి. పరీక్షలు జరుపడానికి సమావేశం వారు విముఖతను తెలుపుతూ, యథాతథ పరిస్థితి కొనసాగించాలన్నారు. ఆకాశవాణి ద్వారా ప్రత్యక్షంగాగాని, పరోక్షంగాగాని హిందీని రుద్దడాన్ని సమావేశంవారు ఖండించారు.

పై తీర్మానాల అమలుకు కార్యక్రమంలో రూపొందించడానికి అయిదుగురు సభ్యులు గల అంతరాష్ట్ర సంఘాన్ని నియమించాలని సమావేశంవారు తీర్మానించారు.

నాగభూమి ప్రభుత్వాన్ని అధికార భాషా విషయంలో సమావేశంవారు అభినందించారు.

శంకర్ మరణంపై సంతాప తీర్మానం

కార్పొరేషన్ సమావేశం నుంచి 10 మంది వాకౌట్

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27: సదాశివపేట పోలీసు కాల్పులలో 17 ఏళ్ల విద్యార్థి శంకర్ మరణానికి సంతాప తీర్మానాన్ని ప్రతిపాదించడంలో హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు నేడు విఫలమయ్యారు. దీనిఫలితంగా పదిమంది ప్రతిపక్ష సభ్యులు సభ నుంచి వాకౌట్‌చేశారు.

అజెండాలోని ఏడవ విషయాన్ని తీసుకోవలసిందని స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ లక్ష్మీనారాయణను మేయర్ శ్రీమతి కుముద నాయక్ కోరారు.

శ్రీ కె. నరసింహారావు లేచి మాట్లాడుతూ, శంకర్ మరణంపై సంతాప తీర్మానాన్ని తీసుకుని, ఆమోదించాలని సూచించారు.

శ్రీ పి. వి. పద్మనాభన్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డినిగురించి కొంత వ్యాఖ్యానం చేశారు. తమ వ్యాఖ్యను శ్రీ పద్మనాభన్ ఉపసంహరించుకోవాలని శ్రీ వై. వెంకయ్య కోరారు. ఆ వ్యాఖ్యను రికార్డు నుంచి తొలగించాలని శ్రీ రామచంద్రయ్య చెప్పారు. శ్రీ లక్ష్మీనారాయణ కూడా యీ సూచనను సమర్థించారు. తమవ్యాఖ్యనురికార్డు నుంచి తొలగించడానికి శ్రీ పద్మనాభన్ తుట్టతుదకు అంగీకరించారు.

ఈ రోజు అజెండా పూర్తయిన తర్వాత తీర్మానాన్ని తీసికోవచ్చునని శ్రీ ఎం. ఆర్. శ్యామారావు చెప్పారు. ఈ అభిప్రాయంతో మేయర్ కూడా ఏకీభవించి, తీర్మానాన్ని ఆ తర్వాత పరిశీలించవచ్చునని చెప్పారు. అంత దీనికి నిరసనగా పదిమంది ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు.

యోధుల సంస్మరణ

హైదరాబాద్, జనవరి 27 : భారత స్వాతంత్ర్య సమరంలో అసువులు అర్పించిన వారి సంస్మరణార్థం 30 వ తేదీ ఉదయం 11 గంటలకు రెండు నిమిషాలు మౌనం పాటిస్తారు.

మంత్రి శ్రీ వి. బి. రాజు

హైదరాబాద్, జనవరి 27: రెవిన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు ఫిబ్రవరి మొదటి తేదీన కర్నూలుకు బదలీఅయ్యారుతారు. మరు రోజు జిల్లా వాణిజ్య మండలి సమావేశానికి ప్రారంభోత్సవం చేస్తారు. అక్కడనుంచి కోయిలకుంట్ల వెడతారు. ఫిబ్రవరి 3 న రాజధానికి తిరిగి వస్తారు.

శ్రీ సంజీవరెడ్డి

లోక్‌సభ సభాపతి డాక్టర్ ఎన్. సంజీవరెడ్డి 30 న ద్రోణాచలంనుంచి యిక్కడకు వస్తారు. 31 న ద్రోణాచలంకు బయలుదేరి వెడతారు. ఇక్కడ లేక్‌వ్యూ అతిథి గృహంలో సదస్సు చేస్తారు.

ప్రత్యేక తెలంగాణా ఉద్యమం

మార్చి 1 న ప్రతినిధుల సమావేశం ఏర్పాటు

హైదరాబాద్, జనవరి 27 : ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర నిర్మాణ లక్ష్యాన్ని సాధించడానికిగాను, తెలంగాణా జిల్లాల ప్రముఖ నాయకులు, విద్యార్థి ప్రతినిధుల సమావేశం మార్చి ఒకటవ తేదీన జరగనుంది. ఆ సమావేశంలో ఒక కేంద్ర కార్యాచరణ సంఘం ఏర్పడి, భవిష్యత్తులో అవసరం కాగల ఆందోళనను కొనసాగించడానికి నాయకత్వం వహించగలదని ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థి సంఘం కార్యదర్శి, ప్రత్యేక తెలంగాణావాదుల నాయకుడు శ్రీ మల్లిఖార్జున్ ఒక ప్రకటనలో తెలియజేశారు.

ఇంతవరకు జరిగిన ఆందోళన ద్వారా గత పన్నెండు సంవత్సరాలుగా తెలంగాణాకు జరిగిన అన్యాయాలు ప్రజలు, పత్రికలు, విద్యార్థుల దృష్టిని ఆకర్షించాయని, ఆ విధంగా తమ ఉద్యమంలో తొలి ఘట్టం ఫలప్రదం అయిందని అన్నారు.

ఆంధ్రప్రాంతం ప్రజలమీద తమకు ఎలాంటి ద్వేషభావాలు లేవని, ప్రభుత్వం ద్వారా తెలంగాణాకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా మాత్రమే తాము పోరాడుతున్నామని కూడా ఆయన తన ప్రకటనలోవివరించారు.(పి.టి.ఐ.)

ముల్కీ ఇంజనీర్ల ఉద్యోగాలు

ప్రభుత్వ ప్రకటన

హైదరాబాదు, జనవరి 27 : ఆంధ్రప్రదేశ్ పి. డబ్ల్యు. డి. ఆఫీసులలో 1968 డిసెంబర్ కాలంలో ఇంజనీరింగ్ పట్టభద్రుల ఖాళీలు ఏర్పడ్డాయి. రాష్ట్రంలోని ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలో నమోదు చేసిన తెలంగాణా ప్రాంతపు (సివిల్) ఇంజనీరింగ్ పట్టభద్రులందరికీ యిప్పుడు ఉద్యోగాలు యివ్వబడినాయి. ఎక్స్ఛేంజిలో నమోదుకాని ముల్కీ ఇంజనీర్లు వుంటే, అద్యతనభావిలో రాగల ఖాళీల నిమిత్తం వారిని పరిశీలించేందుకుగాను, తమకు సమీపాన గల ఎక్స్ఛేంజిలో నమోదు కావడం మంచిదని ఒక పత్రికా ప్రకటన తెలుపుతున్నది.

పాకిస్తాన్ అంతటా కల్లోల పరిస్థితి

నారాయణగంజ్‌లో కాల్పులు, ముగ్గురి మృతి : పెక్కు పట్టణాలలో ఆందోళన: కర్ఫ్యూ పొడిగింపు

న్యూఢిల్లీ, జనవరి 27: తూర్పు పాకిస్తాన్‌లోని నారాయణగంజిలో నిన్న కర్ఫ్యూ ఉల్లంఘించిన గుంపుపై పోలీసులు కాల్పులు జరపగా ముగ్గురు మరణించారని, ఏడుగురు గాయపడ్డారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

ఖుల్నాలో ఇద్దరు వ్యక్తులను ఎవరో కత్తితో పొడిచారని, వారికి చికిత్స జరుగుతున్నదని తెలుస్తోంది.

కర్ఫ్యూ విధించినప్పటికీ కరాచీలో అయూబ్ వ్యతిరేక ప్రదర్శకులచే దవుర్జన్య చర్యలు, గృహదహనాల సంఘటనలు జరిగినవి.

ప్రదర్శకులు 144వ సెక్షన్‌ను ఉల్లంఘించి సమీకూడి ఒక బస్ డిపోకు నిప్పు అంటించారు. ప్రదర్శకులను చెదరగొట్టేందుకు పోలీసులు పెక్కు పార్లు బాష్పవాయువు ప్రయోగించి, లాఠీచార్జీ చేశారు. కరాచీలోని రెండు వర్గాల మధ్య కాల్పులు జరుగగా పెక్కుమంది గాయపడ్డారని పాకిస్తాన్ రేడియో తెలిపింది.

ఢాకాలో 36 గంటలు, నారాయణగంజిలో 39 గంటలు, కరాచీలో 48 గంటలు కర్ఫ్యూ పొడిగించారు.

అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఈ కల్లోల పరిస్థితులను గురించి పరిశీలన జరిపేందుకు ఢాకాకు తన సలహాదారు ఫిదాలను నిన్న పంపారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిపే ఆందోళనలో దవుర్జన్య చర్యలు జరగడం పట్ల ఎయిర్‌మార్షల్ అగాషన్ నిన్న రాత్రి విచారం వ్యక్తం చేశారు. అయితే పరిస్థితి తీవ్రతను అవగాహన చేసుకోవాలని ఆయన అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను హెచ్చరించారు. చట్టానికి లోబడి ప్రతిపక్షాల ఉద్యమం సాగాలని తాను వాంఛిస్తున్నానని ఎయిర్ మార్షల్ అన్నారు. అయితే ప్రభుత్వం జాతి దోరణిని అవగాహన చేసుకోవడం లేదన్నారు.

గత శుక్రవారంనుంచి తూర్పు పాకిస్తాన్‌లో మృతుల సంఖ్య 5 కి పెరిగింది. తూర్పు పశ్చిమ పాకిస్తాన్‌లలో 500 మంది దాకా అరెస్టయినారు. మొన్న కరాచీలోనే 225 మంది అరెస్టయినారు.

లక్ష్మీతాబాద్‌లో పోలీసు స్టేషన్‌పై 600 మంది గుంపు దాడి చేయగా, వారిని పోలీసులు ప్రతిఘటించారు. జక్రీరావద్ద పోస్టాఫీసులు దుండగులు తగులబెడుతుండగా పోలీసులు నిరోధించారు.

కరాచీ పాలిమేరలలో యువకుల గుంపు ముస్లిం లీగ్ ఆఫీసు పైన, ప్రభుత్వ భవనంపైన దాడి చేసి, ఫర్నిచర్‌ను తగులబెట్టారు.

గుంపును అదుపులో పెట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఢాకాలో విద్యార్థుల అఖిలపక్ష కార్యాచరణ సంఘం గత వారం పోలీసులు, సైన్యం జరిపిన కాల్పులలో మరణించిన వారిపట్ల సంతాప మాచరణంగా మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా మరింత పెద్ద ఉద్యమానికి పౌరులు, విద్యార్థులు ఆండగా ఉండవలసిందిగా విజ్ఞప్తి చేసింది

ప్రభుత్వ వర్గమైన పాకిస్తాన్ టైమ్స్ (రావల్పిండి) పత్రిక సంపాదకీయంలో ప్రభుత్వం మరింత పట్టు విడుపు దోరణి అవలంబించవలసిందిగా ప్రభుత్వానికి సూచించింది.

ఢాకాలో మొన్నరాత్రి కర్ఫ్యూ ఉల్లంఘించిన గుంపుపై సైనికులు కాల్పులు జరుపగా ఒక వ్యక్తి మరణించాడు. మరి ఆరుగురు గాయపడ్డారు. ఖుల్నాలో సంఘర్షణలలో అయిదు గురు మరణించారని తెలియవచ్చింది. వీరిలో ఇద్దరుకత్తి పోట్లతో మరణించారు. అయిదుగురు పోలీసులు గాయపడ్డారు.

లాహోర్, కరాచీల్లో సైన్యం రప్పింపు

పోలీసులం, అయూబ్ ఖాన్ వ్యతిరేక ప్రదర్శకుల మధ్య ఘర్షణల ఫలితం

న్యూఢిల్లీ, జనవరి 27

పోలీసులకు, అయూబ్‌ఖాన్ ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శకులకు మధ్య పెక్కుసార్లు సంఘర్షణలు జరిగిన ఫలితంగా నేటి మధ్యాహ్నం లాహోర్, కరాచీలలో సైన్యం రప్పించడం జరిగిందని పాకిస్తాన్ రేడియో నేడు ప్రకటించింది.

డక్కాలో ప్రభుత్వ వ్యతిరేక ఉద్యమకారులు కర్ఫ్యూను ధిక్కరించారు. పెక్కు చోట్ల నల్ల జెండాలు ఎగురవేశారు. అయూబ్‌ఖాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాన్ని కొనసాగించగలమని వారు శపథం చేశారు.

గతవారం సైనికుల కాల్పుల కారణంగా 16 మంది తూర్పు పాకిస్తానీల మృతి సందర్భంగా మూడు రోజుల పాటు విషాదదినాలుగా పాటించటం జరుగుతున్నది. దీనిలో భాగంగా డక్కాలోని వారు నల్ల బాడ్జీలు ధరించి, నల్ల పతాకాలు ఎగురవేశారు.

మనుషులను వీధుల్లో 'కుక్కల్లాగా చంపేస్తున్నప్పుడు' దానిపై చర్చించకుండ తమను నిరోధించడం అసాధ్యమని ఒక ప్రతిపక్ష సభ్యుడు కేకవేశారు.

చివరకు ఒక ప్రభుత్వపక్ష సభ్యుడు సభ రక్షకాధికారిని చర్య గైకొనవలదని కోరారు. సభాపతి 15 నిమిషాలు సభను వాయిదా వేశారు.

ఫిబ్రవరి 1 న పి. సి. సి కార్యవర్గ సమావేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 27 : ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం ఫిబ్రవరి ఒకటవ తేదీన ఇక్కడి పి. సి. సి. కార్యాలయంలో, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కాకాని వెంకటరత్నం అధ్యక్షతన సమావేశ మవుతుంది.

జిల్లా కాంగ్రెసు కమిటీల అధ్యక్షు, కార్యదర్శులను, జిల్లా పరిషత్తులలో కాంగ్రెసు నాయకులను ఈ సమావేశానికి ఆహ్వానించినట్లు [illegible]

పాక్ జాతీయ శాసన సభలో గందరగోళం

ప్రతిపక్ష సభ్యులను సభనుంచి త్రోసివేయవలసిందని సభాపతి సభ రక్షణాధికారి కిచ్చిన ఆదేశాన్ని ప్రతిపక్షసభ్యులుప్రతిఘటించడంతో నేడు పాకిస్తాన్ జాతీయ శాసనసభల్లో గలభా చెలరేగింది.

గత శుక్రవారంనుంచి నేటి వరకు 15 ప్రాణాలు బలిగొన్న దవుర్జన్య కాండను గురించి సభ చర్చించాలని ప్రతిపక్ష సభ్యులు అయిదుగురు కోరగా, సభాపతి వారిని వెళ్లి పాల్గొనవారు [illegible]

ఆంధ్రలో ఉద్యమం

(1వ పేజీ తరువాయి)

బద్దంగాను, ప్రశాంతంగాను ఆందోళన సాగింది)

తెనాలిలో

తెనాలిలో విద్యార్థుల విజ్ఞప్తులను పురస్కరించుకొని నేడు హర్తాల్ జరిగింది. అన్ని దుకాణాలు, సినిమా హాలులు మూసివేశారు. అన్ని కాలేజీలు, హైస్కూళ్లు, ఐ.టి.ఐ.తో సహా నేడు సమ్మెచేసి, ఆందోళనలో పాల్గొన్నారు. సంఘటనలు నివారించడానికిగాను ఆర్. ట

సంతి తపాలాశాఖ

మద్రాస్ టెలిఫోన్స్, మద్రాస్-1.

పై ఆఫీసులో టెలిఫోన్ ఆపరేటర్ల కేడరునకు నియమింపబడుటకై స్త్రీ అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. జీతము రు. 110-4-150-5-175 ఇబి-6-205-ఇబి-7-240 మరియు హామీలు అలవెన్సులు. ఖాళీలు సుమారు 46 వుండవచ్చునని భావింపబడుచున్నది. వీనిలో 15 షెడ్యూల్డ్ కులముల వారికిన్ని మరియు 6 షెడ్యూల్డ్ తెగల వారికిన్ని కేటాయింపబడును. వయస్సు: తేది 1-7-1968 నాటికి 18 మరియు 23 యేండ్ల మధ్య వుండవలెను. ప్రభుత్వ నిబంధనల ప్రకారము షెడ్యూల్డ్ కులములకు/షెడ్యూల్డ్ తెగలకు మరియు మరికొన్ని వర్గములకు చెందిన అభ్యర్థులకు హెచ్చు వయోపరిమితి నిబంధనలు సడలింపబడును.

కనీస విద్యార్హతలు: ఏ రాష్ట్రమునందైనగల యే యూనివర్శిటీతోగాని లేక యే బోర్డుచేగాని నడుపబడు మెట్రిక్యులేషన్ పరీక్ష యందు లేక అందుకు సమానమైన పరీక్ష యందు ఉత్తీర్ణత.

ఇతర ముఖ్య అర్హతలు: (1) కనీసపు ఎత్తు 1.45 మీటర్లు (4½) మంచి ఆరోగ్య పుష్టి కలిగి వుండవలెను. (3) రంగుల హ్యాన్డ్రిస్టీ వుండరాదు. (4) చక్కని వినికిడి (5) స్పష్టమైన, మంచి కంఠధ్వని (6) ఇంగ్లీషు మరియు స్థానిక భాషయందు ధారాళముగా మాట్లాడగలిగి యుండవలెను. ఈ క్రింది ఫారములో రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనరు నుండి ఒరిజినల్ సర్టిఫికేటు దాఖలు పర్చవలెను.

"నేను శ్రీమతి/కుమారి.....పరీక్షింతుమనియు, ఆమెకు మంచి దేహారోగ్యముగలదనియు, రంగుల హ్యాన్డ్రిస్టీ లేదనియు, ఆమె పొడవు.....పేటర్లనియు లూ సర్టిఫికేట్ జారీచేయుచున్నాను.

స్థలము:
తేది:

మెడికల్ ప్రాక్టీషనరు సంతకము
రిజిస్టర్డ్ నెంబరు.

బోనస్ మార్కులు: ఇంటర్మీడియట్, డిగ్రీ మరియు అంతకంటే హెచ్చు పరీక్ష యందు ఉత్తీర్ణతకున్ను, మరియు క్రీడలందు అర్హతలకున్ను, నిర్ణీత బోనస్ మార్కులు యివ్వబడును.

ఎన్నిక విధానము: మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష యందు పొందిన మార్కులశాతము క్రమము ననుసరించి, సెలెక్షన్ బోర్డు వారిచే నడుపబడు ఆప్టిట్యూడ్ టెస్టందు లేదా ఉద్యోగమునకు అర్హులుగా నిర్ణయింపబడుటపై ఆధారపడి యెన్నిక చేయబడుదురు. పైన తెలిపిన మార్కులనుండి అదనపు ఆప్షనల్ సబ్జక్టులలో పొందిన మార్కులు తగ్గింపబడుచూ, వానికి, బోనస్ మార్కులు ఉన్నయెడల చేర్చబడును.

శిక్షణ: ఎన్నుకొనబడిన అభ్యర్థినులకు రెండు నెలలకాలము మద్రాస్‌నందుగాని లేక డిపార్టుమెంటు నిర్ణయించు మరి యే యితర స్థలమునందుగాని శిక్షణ ఇవ్వబడును.

అగ్రిమెంటు: ట్రెయినింగులో చేరగానే అభ్యర్థినులు, 5 యేండ్ల కాలము లూ డిపార్టుమెంటులో పనిచేయగలమని అగ్రిమెంటు వ్రాసి యివ్వవలెను. శిక్షణ కాలములో నెలకు రు. 65 వంతున స్టయిఫండు యివ్వబడును.

ఉద్యోగము చేయవలసిన ప్రాంతము: మద్రాస్ సిటీ మరియు చుట్టు ప్రక్కలకు చెందిన మద్రాస్ టెలిఫోన్ డిస్ట్రిక్టునందు పనిచేయవలెను. లోగడ యెన్నైనా అభ్యర్థుల మార్కుల శాతము ఓ.సి 69.5; ఎస్. సి. 55.2; ఎస్. టి. 42.5.

ఈ క్రింద యివ్వబడిన స్పెసిమన్ కాపీ ప్రకారం దరఖాస్తు ఫారమును చక్కగా టైపువేసి, అందులోని యెంట్రీలన్నియు అభ్యర్థినుల స్వదస్తూరితో ఇంగ్లీషులో భర్తీ చేయవలెను. ఈ ఆఫీసునుండి అచ్చు ఫారములు సప్లయి చేయబడవు. అభ్యర్థినులు తమ దరఖాస్తు ఫారములో యీ క్రింద తెలిపిన సర్టిఫికేట్లయొక్క అటెస్టెడ్ కాపీలు జత పర్చి పంపవలెను. (1) మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్ష సర్టిఫికేటు మరియు హెచ్చు విద్యార్హతల తెలుపు సర్టిఫికేటు మరియు తమ మెట్రిక్యులేషన్, లేక ఎస్.ఎస్.ఎల్.సి. లేక దానికి సమానమైన పరీక్ష సర్టిఫికేటులో చూపబడుకున్నయెడల క్రీస్తుశకము ననుసరించి అభ్యర్థినుల జన్మదినమును—తేదిని తెలుపు సర్టిఫికేటు. (2) యూనివర్శిటి లేక బోర్డు జారీచేసిన మెట్రిక్యులేషన్ లేక ఎస్.ఎస్.ఎల్.సి. లేక హెచ్చు విద్యార్హతల పరీక్షలందలి మార్కుల పట్టీ. (3) ఇంటర్మీడియేట్ మరియు డిగ్రీ సర్టిఫికేట్లు—ఉన్న యెడల వాని కాపీలు. (4) కడపట చదివిన పాఠశాల లేక కాలేజినుండి నడవడిక మరియు శీలము సర్టిఫికేట్లు. (5) స్పోర్టు సర్టిఫికేట్లు—వున్న యెడల. (6) లోగడ అనుభవము సర్టిఫికేటు—వున్నయెడల. (7) షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులైనచో ఆ వివరములు తెలుపు సర్టిఫికేటు.

భర్తీ చేసిన దరఖాస్తులకు, పైన తెలిపిన సర్టిఫికేట్ల అటెస్టెడ్ కాపీలన్నియు జతపరచి, తేది 15—2—1969 కి ముందుగా లేక ఆ దినమున జనరల్ మేనేజర్, మద్రాస్ టెలిఫోన్స్, మద్రాస్—1 వారికి చేరునట్లు సరాసరిగా లేక ఎంప్లాయిమెంటు ఎక్స్ఛేంజిద్వారా పంపవలెను. ఎన్నికల ఫలితమును యెన్నికైన అభ్యర్థులకు మాత్రమే తెలియజేయబడును. మరియు పై ఆఫీసు నోటీసు బోర్డునందు కూడా ప్రకటింపబడును. దరఖాస్తులనుగూర్చిన యెట్టి విచారణలకు లేక ఉత్తరాలకు జవాబులు యివ్వబడవు.

APPLICATION FORM FOR RECRUITMENT TO THE CADRE OF TELEPHONE OPERATORS (WOMEN) IN MADRAS TELEPHONES

1. Name in full and address:
   (State whether Kumari or Srimathi)
2. Name of father / husband:
3. Date of birth:
   (In Christian era as recorded in the Matriculation or its equivalent examination certificates)
   Note: If you are applying for recruitment under any age concessions furnish attested copy of certificate as proof.
4. Married or Single:
5. If married, did you marry a person already having wife living.
6. If a member of Scheduled Caste or Scheduled Tribe, State the exact Community.
7. Give below the particulars of your educational qualifications Viz. Matriculation or S.S.L.C. or euivalent examination in which you have passed and also other higher examination passed, if any, with proof.

Name of the Examination	Year of passing the examination	Subjects taken	Marks obtained in each subject	Total number of marks obtained	Percentage of aggregate marks	Name of University or Board
1	2	3	4	5	6	7

(Note: Attach additionl sheet if space is found insufficient)

8. Give particulars of games / sports in which you took part or are taking part in International events/National events/State Sports events/College/School events, etc. with proof.
9. Have you ever been employed in Govt. If so, full details thereof may be given.
10. State if you have ever been debarred from Government employment, if so, why?
11. Give below a list of the copies of certificates or other documents accompanying this application.

I....., hereby declare that the statements in the application are true to the best of my knowledge and belief and that I possess original certificates which will be produced when demanded. If any information furnished herein is later on found to be false or incorrect, my selection, if made, will be null and void without prejudice to such further action as the P & T Department may decide to take against me for furnishing false or incorrect information. I also understand that if selected, I should serve in Madras Telephones District for atleast three years before seeking a transfer elsewhere and I abide by it.

I am a citizen of India by birth and/or domicile.
(Strike out the portion not applicable to you)
Note: If you are not a citizen by birth and / or domicile give details of your nationality.

Place:
Date: Signature:

దేశమంతటా వైభవంగా 19వ రిపబ్లిక్ దినోత్సవాలు

జాతీయ సమైక్యతకు మరింత కృషి చేయాలని నాయకుల ఉద్బోధ: స్వాతంత్ర్యం సమగ్రతల రక్షణకు యువకుల దీక్ష

న్యూఢిల్లీ, జనవరి 27:

భారతదేశ సుంతిటా నిన్న 19వ రిపబ్లిక్ దినోత్సవం కడు వైభవోపేతంగా జరిగింది. సైనిక, పోలీసు, విద్యార్థి దళాల కవాతులు, ఆయా ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించే శకటాల ప్రదర్శన, జానపద నృత్యాలు జరిగాయి.

ఈ ఏడాది రిపబ్లిక్ ఉత్సవాలు మరింత కనులపండువుగా జరిగినట్లు వివిధ రాష్ట్రాల రాజధాని నగరాలనుంచి వార్తలు అందాయి.

భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత జన్మించి యిప్పుడే వోటింగ్ హక్కు పొందిన యువతీ యువకులు దేశ సమగ్రత, స్వాతంత్ర్యాల పరిరక్షణకు దీక్షా కంకణాన్ని ధరించారు.

తమిళనాడులో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా కవాతులు, జాతీయ పతాకావిష్కరణలు జరిగాయి.

రాజధాని నగరంలో గవర్నర్ సర్దార్ ఉజ్జల్‌సింగ్ మెరీనాలో గాంధి విగ్రహంముందు నిలబడి శ్రీవిధ బలాల, పోలీసుల, అగ్నిమాపక దళాల వందనాన్ని స్వీకరించారు. ఎన్. సి. సి. కార్యకలాపాలను గత ఏడాదినుంచి నిలిపివేసినందువల్ల కళాశాలల విద్యార్థులు ఈ కవాతులో పాల్గొనలేదు.

ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై మినహా మిగిలిన మంత్రులందరూ ఉత్సవానికి హాజరయ్యారు. అన్నాదురై అస్వస్థులుగా వున్నందున రాలేకపోయారు. జిల్లా కేంద్ర పట్టణాలలో కలెక్టర్లు జాతీయపతాకాలను ఆవిష్కరించారు.

గవర్నర్ ఉజ్జల్‌సింగ్ మొన్నటి యంకాలం రాజభవన్‌లో ప్రముఖులకువిందుచేశారు. కేంద్ర మంత్రి శ్రీ దినేష్‌సింగ్, అమెరికన్ వైద్యుడు డాక్టర్ మిల్లర్ ప్రభృతులు ఈ విందుకు హాజరయ్యారు.

దౌర్జన్యం విడనాడాలని మైసూర్ గవర్నర్ విజ్ఞప్తి

బెంగుళూరు, జనవరి 27— దేశం యింతవరకు సాధించిన ప్రగతి పటిష్టం కావడానికి రానున్న సంవత్సరాలలో ముందుకు పురోగమించడంకోసం వివాదాలు, విభేదాల పరిష్కారానికి దౌర్జన్యాన్ని ఒక సాధనంగా చేసుకోవడాన్ని విడనాడాలని మైసూరు గవర్నర్ శ్రీ బి. ఎన్ పడక్ నిన్న విజ్ఞప్తి చేశారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పెద్ద సభలో శ్రీ పథక్ ప్రసంగిస్తూ, జాతీయ సమైక్యతను అభివృద్ధి చేయవలసిన అవసరాన్ని గత ఏడాది చరిత్ర మనోహరమనకు గుర్తిచేసినదన్నారు.

విభజనకు దారితీసే ఎలాంటి విభేదాలకు లోను కారాదని, అందరూ భారతీయులు, ఒకే త్రాటిపై నడవాలని ఈ చారిత్రాత్మకమైన దినాన మనం శపథం తీసుకోవాలన్నారు.

గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వివిధ దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

మైసూరుసెమిన్యూ మంత్రి శ్రీ హెచ్. వి. కవుజాత్తి బెల్గామ్‌లో జాతీయపతాకాన్ని ఆవిష్కరిస్తూ ఫెడరికం నిర్మాణంలో ప్రభుత్వం చేస్తున్న కృషిలో సహకరించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కేరళలో

తిరువేంద్రం, జనవరి 26: — దౌర్జన్య పూరితమైన, చట్టవిరుద్ధమైన ఘాతుకాల నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి ప్రజలు కృతనిశ్చయులు కావాలని కేరళ గవర్నర్ శ్రీ పి. నిత్యనాథన్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా జరిగిన సభలో గవర్నర్ ప్రసంగిస్తూ, రాజ్యాంగాన్ని మార్చడానికి, లేదా సమాజవ్యవస్థను మార్చడానికి అక్రమ పద్ధతులను, దౌర్జన్య పద్ధతులను అవలంబించాలని ఆలోచించడం సమంజసం కాదని అన్నారు.

సైనిక, నావికా, ప్రత్యేక సాయుధ పోలీసు, రైల్వే పోలీసులు, ఎన్. సి. సి., స్కౌట్స్, గైడు దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని గవర్నర్ స్వీకరించారు.

బొంబాయిలో యువకుల ప్రతిజ్ఞ

బొంబాయి, జనవరి 26: పతాకోత్సవాలు మహారాష్ట్ర ప్రభుత్వం, వివిధ సాంఘిక, సాంస్కృతిక సంస్థలు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు బొంబాయిలో రిపబ్లిక్ ఉత్సవాలలో విశేషంగా పేర్కొనవచ్చును.

ఈ ఏడాది బొంబాయిలో జరిగిన రిపబ్లిక్ ఉత్సవంలో మరో ప్రత్యేక విశేషం వున్నది. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత జన్మించి, జనవరి 25 నాటికి 21 సంవత్సరాల వయస్సు వచ్చిన యువకులు అనధికార, అధికారయుతంగా జరిగిన పలు ఉత్సవాలలో కవాతం తీసుకొన్నారు. దేశ సమైక్యత, సౌభాగ్యాల సాధనకు కృషిచేయగలమని, సర్వసత్తాక ప్రత్తికి విధేయులై వుండగలమని, జాతీయ పతాకం గౌరవాన్ని పరిరక్షించగలమని శపథం తీసుకొన్నారు.

దాదాపు అయిదులక్షలమంది పాఠశాల బాల బాలికలు కనీవినీ ఎరుగని ఉత్సాహంతో రిపబ్లిక్ దినోత్సవాన్ని జరుపుకొన్నారు.

హుటామాంచాక్‌లో రాష్ట్ర రిజర్వుపోలీసు దళాలు, బొంబాయి పోలీసుదళాలు, రైల్వే పోలీసుదళాలు, హోమ్‌గార్డులు, ఎన్. సి. సి. దళాలు, అగ్నిమాపకదళాలు కూడా జరిపాయి.

మహారాష్ట్ర గవర్నర్ డాక్టర్ పి. వి. చెరియన్ ఈ దళాలు అన్నికలిసి సమర్పించిన గౌరవవందనాన్ని స్వీకరించారు. ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, తదితర మంత్రులు ఈ ఉత్సవాన్ని తిలకించినవారిలో వున్నారు. బొంబాయి మేయర్ శ్రీ కుసుంకర్ణి మాత్రం అధికారయుతంగా జరిగే ఏ ఉత్సవంలోనూ పాల్గొనలేదు. ఇరాన్ రాజుకు వీడ్కోలుచేసే సభలో తన కారును పోలీసులు నిలిపివేసినందుకు నిరసనగా ఆయన ఈ చర్య తీసుకున్నారు.

సాహసం ప్రదర్శించిన యిద్దరు పోలీసులకు వారి మరణానంతరం యివ్వబడిన పతకాలకు గౌరవార్థం ఆ పోలీసుల భార్యకు బహూకరించారు.

మహారాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ డి.ఎన్. దేశాయ్ పూనాలో పోలీసుల, హోంగార్డుల, ఎన్. సి. సి. దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. వేర పరిసరాలలో ప్రశంసనీయమైన సేవ చేసినందుకు నలుగురు పోలీసుఅధికారులకు, పోలీసులకు తోడ్పడిన ఒక మహిళను ఈ సందర్భంలో సన్మానించారు.

యువకులు,కార్మికులుసగరవీధులలో సమతా ప్రదర్శన జరిపారు.

శ్రీ దేశాయి తన ప్రసంగంలో యుటీవల తెలంగాణాలోను, కేరళలోను విద్యార్థులు జరిపిన అల్లర్లనుగురించి ప్రస్తావించి వారితో పోల్చిచూస్తే మహారాష్ట్ర విద్యార్థుల స్వర్గీయ ప్రశంసనీయమైనదిగాను, ఫలప్రదమైనదిగాను వున్నదని అన్నారు.

దేశంలో నిజమైన పాలను పునః ప్రవేశపెట్టే తరుణం కోసం వేచిచూస్తున్న శక్తులు పట్ల అప్రమత్తంగా వుండాలని ఆయన హెచ్చరించారు.

మధ్యప్రదేశ్

భోపాల్, జనవరి 26: మధ్యప్రదేశ్ గవర్నర్ శ్రీ కె. సి. రెడ్డి వివిధ దళాలు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. సాహసం చూపిన, ప్రశంసనీయమైన సేవ చేసిన 40మంది పోలీసు అధికారులకు ఆయన అవార్డులను, పతకాలను ప్రదానంచేశారు. యిందులో ఏడుగురికి రాష్ట్రపతి పతకాలు వచ్చాయి.

జగదల్‌పూర్‌లో జరిగిన రిపబ్లిక్ ఉత్సవంలో 11 ఆదివాసీ నృత్యబృందాలు నృత్యం చేశాయి.

బీహార్

బీహార్ గవర్నర్ శ్రీ నిత్యానంద కనుంగో రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా పాట్నాలో జరిగిన బహిరంగమైన సభలో ప్రసంగిస్తూ దేశం సౌభాగ్యానికి, పురోగతికి, శాంతియుత వాతావరణం అత్యవసరమని, అన్ని రంగాలలో శాంతి పరిరక్షణకు ప్రజలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ కనుంగో జాతీయపతాకాన్ని ఆవిష్కరించి సైనికుల, పోలీసుల ఎన్.సి.సి. దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు

పట్నంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలూ సైనా, విద్యాసంస్థలలోను జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. సారాయి, మాంసం దుకాణాలను మూసివేశారు.

పంజాబ్, హర్యానా

పంజాబ్, హర్యానాలలోను, కేంద్రపాలిత ప్రాంత చండీఘర్‌లోను జాతీయ పతాకాల ఆవిష్కరణోత్సవాలు, కవాతులు, సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

అమృత్‌సర్‌లో పంజాబ్ గవర్నర్ డాక్టర్ డి. సి. పావేటి కవులపండుగైన కవాతులో గౌరవ వందనాన్ని స్వీకరించారు.

పదిమంది పోలీసులకు పోలీసు పతకాలను ఆయన బహూకరించారు.

హర్యానా గవర్నర్ శ్రీ బి. ఎస్. భక్కన్ రోహ్‌తక్‌లో జాతీయపతాకాన్ని ఎగురవేశారు. హర్యానా పురోగతిని సూచించే 50 శకటాలను ప్రదర్శించారు. మగ్గురు పోలీసులకు గవర్నర్ పోలీసు పతకాలను అందజేశారు.

చండిఘర్‌లో చీఫు కమీషనర్ శ్రీ దానా దండాను గౌరవ వందనాన్ని స్వీకరించారు.

అంబాలాలో హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బన్సీలాల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సమ్మత ఆర్థిక సంవత్సరంలో 20 వేల గొట్టపు బావులను త్రవ్వగలమని ప్రకటించారు.

పశ్చిమ బెంగాల్‌లో

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా కలకత్తాలో నిన్న జరిగిన కార్యక్రమాలలో కనులపండువుగా అలంకరింపబడిన శకటాలు ప్రత్యేక విశేషం. సైనిక, పోలీసు, ఎన్. సి. సి. దళాలకు చెందిన 3 వేలమంది కవాతు జరిపి, గౌరవ వందనాన్ని సమర్పించగా గవర్నర్ శ్రీ ధర్మవీర్ స్వీకరించారు.

ఒరిస్సా

భువనేశ్వర్‌లో గవర్నర్ డాక్టర్ ఎస్.ఎస్. అన్సారీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఒరిస్సా ఫ్లయింగ్ క్లబ్‌కు చెందిన కెప్టెన్ మిశ్రా చేసిన విన్యాసాలు ఇక్కడ జరిగిన ఉత్సవంలో ఒక విశేషం. స్వర్గీయ అప్పలమని పెరుమాళ్ళునాయుడుకు మరణానంతరం ఉత్తమ జీవనరక్ష పతకాన్ని గవర్నర్ బహూకరించారు.

అస్సాం

అస్సాం, నాగభూమి గవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూజాట్ రెజిమెంట్ భారతవైమానికదళం, సరిహద్దు భద్రతాదళం సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు.

వెనుకటి తరంవారు త్యాగం, సేవలద్వారా సాధించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించి దానికి మరింత బలం చేకూర్చాలని ప్రస్తుత తరంవారికి ఆయన విజ్ఞప్తి చేశారు.

గౌహతిలో రిపబ్లిక్ దినోత్సవం కడు వేడుకగా జరిగింది. 20 వేల మంది ప్రజలు పోలీసుల, ఎన్. సి. సి విద్యార్థుల కవాతును, జాతీయపతాకావిష్కరణను తిలకించారు.

గుజరాత్

1200 మంది రిజర్వు పోలీసులు, నగర పోలీసులు, హోంగార్డులు ఎన్. సి. సి. విద్యార్థులు అహ్మదాబాద్‌లో జాతీయ పతాకానికి అభివాదం చేస్తూ కవాతు చేసినప్పుడు దాదాపు లక్షమంది ప్రజలు తిలకించారు.

గవర్నర్ శ్రీ శ్రీమన్నారాయణ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ప్రశంసార్హమైన సేవలు చేసిన ఎనిమిది మంది పోలీసు అగ్నిమాపక అధికారులకు ఆయన పతకాలు బహూకరించారు.

జమ్మూ

జమ్మూలో జాతీయ పతాకావిష్కరణలు, సైనికుల, ఎన్.సి.సి. విద్యార్థుల, పోలీసుల కవాతులు జరిగాయి. రాష్ట్ర గవర్నర్ శ్రీ భగవాన్ సహాయి గౌరవ వందనం స్వీకరించారు.

మోహనాయి సంగీతంతోను, ప్రభాత పేరీలతోను రిపబ్లిక్ ఉత్సవం ప్రారంభమైనది. 1966లో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన సి పి. వోహ్రాకు పదివేల రూపాయిల బహుమతిని గవర్నరు యిచ్చారు. 16 మంది కైదీలను విడుదల చేశారు.

మణిపూర్

ఇంఫాల్ (మణిపూర్)లో రిపబ్లిక్ ఉత్సవం శోభాయమానంగా జరిగింది.

చీఫ్ కమీషనర్ శ్రీ బలేశ్వర్‌ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మణిపూర్ రైఫిల్సు ఆంధ్ర ప్రత్యేక పోలీసులు, ఎన్. ఎన్. సి., రాష్ట్ర పోలీసు దళాలు గౌరవ వందనాన్ని సమర్పించాయి.

నాగభూమిగవర్నర్ శ్రీ బి. కె. నెహ్రూ రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా కొహిమా ఆకాశవాణి కేంద్రంనుంచి మాట్లాడుతూ, దౌర్జన్యాన్ని ధ్వంసంతమ మార్గాలుగా చేపట్టిన కొందరు నాగ ప్రజల వైఖరిని విమర్శించారు.

హిమాచల ప్రదేశ్

సిమ్లా (హిమాచల్‌ప్రదేశ్) లో జరిగిన రిపబ్లిక్ దినోత్సవ సభలో లెఫ్టినెంట్ గవర్నర్ అన్వార్ బహదూర్‌సింగ్ మాట్లాడుతూ, మొత్తం దేశం అభివృద్ధికి ప్రజలు ఐక్యతతో కష్టించి పని చేయాలన్నారు.

పోలీసుల, హోంగార్డుల గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. వివిధప్రాంతాల వారు జానపద నృత్యాలను ప్రదర్శించారు. వేలాదిమంది ప్రజలు ఎముకలు కొరికే చలిలో నిలబడి ఈ కార్యక్రమాన్ని తిలకించారు.

రాజస్థాన్

జైపూర్‌లో రాజస్థాన్ గవర్నర్ శ్రీ హుకుంసింగ్ రిపబ్లిక్ కవాతులో గౌరవ వందనాన్ని స్వీకరించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

పలువురు పోలీసు అధికారులకు ఆయన పోలీసు పతకాలను బహూకరించారు.

యుద్ధవిరమణ పట్లు సైగాన్ ఆసక్తి

పారిస్ వర్గాల వెల్లడి

పారిస్, జనవరి 27: వియత్నాంలో పోరాటాన్ని విడుదలచే విషయమై సైగాన్ ప్రతినిధివర్గం ఆతురత చెందుతున్నట్లు వార్తలు వచ్చాయి కాని ఈ వార్తలపై వ్యాఖ్యానించడానికి దక్షిణ వియత్నాం ఉపాధ్యక్షుడు నుయెన్‌కావోకీ నిరాకరించారు.

జనరల్ కీ సైగాన్ నుంచి నిన్న ఉదయం ఇక్కడకు వచ్చారు. ఆయన రాగానే అమెరికా ప్రతినిధివర్గనాయకుడు హెన్రి కాబట్‌లాడ్జిని కలుసుకుని సంభాషణలు జరిపారు.

వియత్నాంలో సైనిక సమస్యల పరిష్కారం పట్ల సైగాన్ ప్రభుత్వం ఆసక్తి చూపుతున్నదని జనరల్ కీ చెప్పారు. కాగా ముందు రాజకీయపరిష్కారం కావాలని జాతీయ విముక్తి సంఘటన నాయకుడు ట్రాన్ బూకిహో పేర్కొన్నారు.

AUTOMOTIVE

లారి టిప్పర్లు కావలెను

లారి టిప్పర్లు పోర్టు లడ్డాకు నడిపించేయుటకు ఈ దిగువ ఎడ్రస్సువారిని ది. 30—1—1969రోపున సంప్రదించవలెను. బొమ్మిరెడ్డి హనుమంతరావు, కంట్రాక్టరు, కొప్పూరు, పశ్చిమగోదావరిజిల్లా, పిన్ నెం.49.

ప్రకటన

జీవిత భీమాసంస్థ, మచిలీపట్నం—ఆంధ్రా ఇన్సూరెన్సు కంపెనీవారు శ్రీ ఉన్నవ సుబ్బారావుగారికి ఇచ్చిన పాలసీ నెం. 7505038రు పోయినది. దాని డూప్లికేటు పాలసీ వారికి ఇచ్చుటకు ఎవ్వరు ఏలాంటి అభ్యంతరము నెలలోపుగా మాకు తెలుపనిచో ఇవ్వబడును. (సం.) ఎం. రామారావు, డివిజనల్ మేనేజరు. తేదీ : 25—1—1969.

దక్షిణ మధ్య రైల్వే

సవరణ

ఆంధ్రపత్రిక 17—1—69 పేపరులో ప్రకటించిన టెండరునోటీసు నెం.B/W/132/1/1/69 లో మొదటి పేరాలో సిండర్ల సైజు 1½" అని వున్నది. దానిని ½" ప్రమాణమునకు లోపు అని సవరించుకొనగలరు.

డివిజనల్ సూపరింటెండెంట్ (వర్క్స్)
విజయవాడ.

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ

నోటిఫికేషన్

1969 మార్చి నుండి మే నెల వరకు యీ యూనివర్శిటీచే నడుపబడు పరీక్షలు ఆయా పరీక్షకు యెదురుగా ఈ క్రింద గుర్తింపబడిన తేదీ నుండి ప్రారంభింపబడగలవని యీ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పూర్తి టైమ్‌టేబుల్స్ కాలేజీ ప్రిన్సిపాల్స్ కందరికీ పంపబడును. మరియు 1969 మార్చి మొదటి వారములో ఆంధ్ర ప్రదేశ్ గజిట్‌నందు కూడా ప్రకటింపబడును.

వరుస నెం.	పరీక్ష పేరు		ప్రారంభపు తేదీ
1.	మెట్రిక్యులేషన్, ప్రీ-యూనివర్శిటీ మరియు ఓరియంటల్ టైటిల్స్	—	24 మార్చి 1969
2.	పార్టు I: మొదటి యేడాది బి.ఏ., బి.ఎస్‌సి., బి.కాం. (రిపైజ్డ్ రెగులేషన్స్) మరియు బి. ఏ. (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు	—	7 ఏప్రిల్ 1969
3	పార్టు I: రెండవ యేడాది బి.ఏ., బి.ఎస్‌సి., బి. కాం. (రిపైజ్డ్ రెగులేషన్స్) మరియు బి. ఏ. (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు.	—	8 ఏప్రిల్ 1969
4	పార్టు II: బి.ఏ., బి.ఎస్‌సి. మరియు బి.కాం. డిగ్రీ పరీక్షలు (మూడు ఏండ్ల పాత రెగులేషన్స్) మరియు పార్టు II: మొదటి యేడాది బి.ఏ., బి ఎస్‌సి, బి. కాం. (రిపైజ్డ్ రెగులేషన్స్) మరియు బి ఏ. (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు.	—	14 ఏప్రిల్ 1969
5.	పార్టు II: రెండవ ఏడాది బి ఏ., బి.ఎస్‌సి, బి కాం. (రిపైజ్డ్ రెగులేషన్స్) మరియు బి ఏ. (శాస్త్రములు) డిగ్రీ పరీక్షలు.	—	15 ఏప్రిల్ 1969
6.	పార్టు II: మూడవ ఏడాది బి.ఏ., బి.ఎస్‌సి. మరియు బి.కాం. డిగ్రీ (రిపైజ్డ్ రెగ్యులేషన్స్) పరీక్షలు	—	16 ఏప్రిల్ 1969
7.	బి మ్యూజిక్ — సంగీత విశారద, నాట్య విశారద మరియు వాద్య విశారద టైటిల్స్	—	7 ఏప్రిల్ 1969
8	మొదటి ఎం. బి. బి. ఎస్. పార్టు I	—	19 మే 1969
9	మొదటి ఎం. బి. బి. ఎస్. పార్టు II	—	7 ఏప్రిల్ 1969
10	మొదటి ఎం. బి. బి. ఎస్. పార్టు III	—	8 ఏప్రిల్ 1969
11.	రెండవ ఎం బి. బి. ఎస్. పార్టు I	—	25 ఏప్రిల్ 1969
12.	రెండవ ఎం. బి. బి. ఎస్. పార్టు II	—	26 మార్చి 1969
13.	ఆఖరు ఎం. బి. బి. ఎస్. పార్టు I	—	25 మార్చి 1969
14.	ఆఖరు ఎం. బి. బి. ఎస్. పార్టు II	—	15 ఏప్రిల్ 1969
15.	బి. ఇడి.	—	17 మార్చి 1969

ఈ యూనివర్శిటీ యితర పరీక్షల ప్రారంభపు తేదీలు ప్రత్యేకముగా ప్రకటింపబడును.

పై పరీక్షలకు సంబంధించిన హాల్ టిక్కెట్లు, టైమ్ టేబిల్స్, అభ్యర్థులకు సంబంధించిన హాల్ కాపీలు, అన్నియు ఆ యా పరీక్షా కేంద్రముల చీఫ్ సూపరింటెండెంట్లకు పంపబడును. అభ్యర్థులు తమ హాల్ టిక్కెట్లు వగైరాలను ఆ యా పరీక్షలు ప్రారంభమగు తేదీకి మూడు దినములకు ముందుగా తీసికొనగలరైనది.

తిరుపతి.
తేది 22-1-69

కే. వి. వి. సుబ్బరాజు,
రిజిస్ట్రారు.

మలేసియాకు బ్రిటిష్ యుద్ధ విమానాలు

విక్రయించరాదని అమెరికా సలహా: మలేసియా నిరసన

వాషింగ్టన్, జనవరి 27: మలేసియాకు సూపర్ సాబర్ బాంబర్ విమానాలు విక్రయించవద్దని బ్రిటన్‌కు అమెరికా విజ్ఞప్తి చేసింది.

బ్రిటిష్ లైట్నింగ్‌జెట్ విమానాలను, ఫ్రెంచి మిరేజి విమానాలను సంపాదించాలని మలేసియా ప్రయత్నిస్తున్నదని, ఈ ప్రయత్నాలు ఫలించకుండా అమెరికా చర్యలు తీసుకుంటున్నదని వచ్చిన వార్తల పై వ్యాఖ్యానించవలసిందనివిలేఖరులు కోరగా, అమెరికావిదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్ మెక్లాస్కీ సమాధానమిస్తూ, ఈ సమస్యపై బ్రిటిష్ విదేశాంగ శాఖతో తాము సంప్రతించిన మాట నిజమేనని చెప్పారు.

ఆస్ట్రేలియాలో ఆయుధ పోటీని నివారించాలని అమెరికా కోరుతున్నదని చెప్పారు.

సూపర్‌సాబర్ జెట్ వంటి తీవ్రమైన ఆయుధాలను మలేసియా సంపాదిస్తే అర్థిక సహాయాన్ని

గంటల పంచాంగం

శ్రీ కీలకనామ సం మాఘ శుద్ధ దశమి

1969 సం. జనవరి 28 మంగళవారం
సూ దయము: ఉ 7.32, రోహిణి: రా. 1.19, వర్జ్యం: సా. 4.19 మొదలు 6.7 వరకు.

1969 సం. జనవరి 29 బుధవారం
బుధ: ఏకాదశి: ప. 10.8, మృగశిర: తె. 4.17, వర్జ్యం: ఉ. 7.37 మొదలు 9.25 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరింపని
పరవర యప్రియము తన మనంబునకును ద
నొరులకు నవి పేయకునికి
పరాయణము పరమ ధర్మపథముం కెల్లన్
(మహాభారతము

శ్రీ కీలకనామ సం. మాఘ శుద్ధ దశమి
మంగళవారం

రాష్ట్రపతి ఆందోళన

—:o:—

రిపబ్లిక్ దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి విద్యార్థులలో అశాంతిని, క్రమశిక్షణను గురించి ప్రస్తావించారు. క్రమశిక్షణ లోపిస్తున్నదానిని గురించి తీవ్రతర ఆందోళనను గూడా ఆయన వ్యక్తం చేశారు. దేశంలో పర్వులు ఈ ఆందోళనను గ్రహించగలుగుతున్నారా? ఎందుచేతనంటే జాతీయ జీవనంలో ఈ అశాంతి ఇప్పుడు తీవ్ర విషయం అయిపోయింది. రాష్ట్రపతి అన్నట్లు ఇద్దుట బాధ్యతలు గ్రహించి బడుకి, చుక్కులే ప్రధానమై పోయినువల్ల ఈ స్థితి ఏర్పడుతున్నదా? బాధ్యతలకూ ఆలోచనకూ, ఆదరణలలో సర్వస్థానం ఇవ్వాలని రాష్ట్రపతి ఉద్బోధించడంలో ఉన్న అర్థం ఇదిగానే తోస్తుంది. మహాత్మా గాంధీ గూడా ఒక్క విద్యార్థుల విషయంలో నేగాక, దేశ ప్రజలు అందరి విషయంలో ఇటువంటి సూత్రాన్నే ప్రవచించి ఉన్నారు. ప్రపంచ మానవ హక్కుల సంఘంవారు హక్కులను గురించి గాంధీగారిని అడిగినప్పుడు వారికి గూడా ఇదే రకమైన సలహాను ఇచ్చి ఉన్నారు.

అయితే ఈ బాధ్యతలను ఎంతమంది ఏ విధంగా నాలిస్తున్నారన్నది అప్పటికీ ఇప్పటికీ పెద్ద ప్రశ్నగానే ఉండిపోతున్నది. ఎక్కడ విద్యార్థుల ఉద్యమం బయలు దేరినా, ఆ ఉద్యమాలకు విద్యార్థుల నిజమైన సమస్యలకన్నా ఇతరమైన విషయాల ప్రోద్బలం వానికి ఉన్నట్లు చెప్పబడుతూ వస్తున్నది. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో జరిగిన ఉద్యమం దగ్గరనుంచి, తెలంగాణా ఉద్యమందాకా వినిపిస్తున్న విషయాలు ఇట్లాగే ఉంటున్నాయి. ఇందులో రాజకీయవేత్తల, రాజకీయ పక్షాల ప్రమేయం అధికంగా ఉన్నట్లు చెప్పబడుతూ, ఈ ఉద్యమాల స్వరూపం విక్షేపితమై, ఇది అంతా ఒకరకమైన "అలవాటు" క్రింద పరిణమిస్తున్నదా అనిపిస్తున్నది. అందుచేత విద్యార్థులుగాని, ప్రజలుగాని, బాధ్యతలు గుర్తెరిగి వ్యవహరించాలి అంటే, రాజకీయ పక్షాలు, ఆ పక్షాల నాయకులు ఈ బాధ్యతలను ఎరిగి వ్యవహరించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది.

రిపబ్లిక్ రాజ్యాంగం అమలులోకి వచ్చి పద్దెనిమిది సంవత్సరాలు దాటి ఎంతోమందో సంవత్సరంలో ప్రవేశిస్తున్నా, రాజకీయ ఎజెండాలలో రిపబ్లికన్ క్రమశిక్షణగాని, ప్రజాస్వామ్య క్రమశిక్షణగాని ఏర్పడి లేదన్నప్పుడు, ఇంకా ఇతరమైన విషయాలను గురించి ఏమి చెప్పాలి? ఇది అట్లా ఉండగా, దేశంలో ఎప్పుడు విద్యార్థుల ఉద్యమం బయలుదేరినా, దానిని రెచ్చగొట్టి, తమ తమ స్వప్రయోజనాల కోసం వినియోగించుకోవాలనుకున్నవారు ఉన్నట్లు అరోపణలు వినవస్తూ ఉండటంగూడా ఈ సందర్భంలో స్మరించవలసి ఉంది. ఇందుమూలంగా విద్యార్థుల సమస్యలు ఏమిటో సారి ఉద్యమాల లక్ష్యం ఏమిటో అర్థంగాక ఆ ఉద్యమాలు పోనుపోను దారి తేన్నూ లేని పరిస్థితిలో ఎడి విద్యార్థులకోసగాక, ప్రజలకు, దేశానికి గూడా బాధాకరంగా పరిణమిస్తున్నాయి

కొన్ని కొన్ని సందర్భాలలో విద్యార్థులుకాని వారు గూడా విద్యార్థి ఉద్యమాలలో చేరి వానిని వేరు మార్గాలు పట్టిస్తున్నట్లు చెప్పబడుతున్నది. మరి కొన్ని సందర్భాలలో విద్యార్థి నాయకులు తామే దేశాన్ని నడువుతున్నధోరణిలో వ్యవహరిస్తూ ఉండటం గూడా గోచరిస్తున్నది. ఇట్లా అంటున్నందుకు ఎవ్వరికీ కోపం రానవసరం లేదు. పరిస్థితి అట్లా ఉన్నది. ఇందుమూలంగా విద్యార్థి లోకానికేగాక, దేశానికి గూడా అనేక సమస్యలు ఏర్పడుతున్నాయి అందువల్ల ఈ విషయాన్ని ఇంకా లోతుగా ఆలోచిస్తేకాని, ఇందుకు తగిన పరిష్కార మార్గాలు లోపరంకావు

ఒక సందర్భంలో రాజకీయ ఎజెండాలు, రాజకీయ నాయకులు విద్యార్థులకు దూరంగా ఉండాలని, విద్యార్థులు కూడా రాజకీయాలకు దూరంగా ఉండాలని మొదలైన సూచనలు వినిపించాయి కాని వానిని ఆచరిస్తున్నవారే కనిపించరు. ఈ ఒక్కదానిని బట్టే అసలు విషయం ఏమిటో అర్థం అవుతున్నది. నాయకులైనవారు ఏమి చెబుతున్నారో, దానిని ఆదరించలేక పోతున్నారన్న అనేకరకాల సమస్యలను సృష్టిస్తున్నది ఇతర దేశాలలో విద్యార్థి ఉద్యమాల సందర్భంలో కూడా ఇటువంటి విషయమే ప్రస్తావనకు వచ్చి ఉండటం గమనార్హం. ఈ లోపాన్ని ముందు తీర్చుకుంటేగాని పరిస్థితి విశదం కాదు.

కొందరు విద్యావేత్తల విద్యార్థులలో అలజడికి విద్యా విధానంలో ఉంబూఉన్న లోపాలే కారణంగా నిరూపిస్తున్నారు విద్యా విధానం యాంత్రికంగా తయారైందని, పరీక్షలు ఇచ్చినవారికి జీవికను సాధించిపెట్టలేకపోతున్నదని నిరుద్యోగాన్ని పెంచుతున్నదని, ఇందుమూలంగా విద్యార్థిలోకంలో ఒక విధమైన అవ్యవస్థ ఏర్పడుతున్నదని అంటున్నారు ఈ లోపాలను తీర్చవలసిన బాధ్యత ప్రభుత్వం ముందు ఉంది. దేశంలోని విద్యావిధానంలోను విద్యావ్యవస్థలోను కూడా ఇంతవరకు బహురకాల సంస్కరణలు ప్రవేశపెట్టబడినాయి. ఇంకా ప్రవేశపెట్టబడుతున్నాయి అయితే ఏదీ కూడా ఈ లోపాన్ని తీర్చేదిగా కనిపించడం లేదు. దారిద్ర్యంతో బాధపడుతున్న దేశంలో విద్యా విధానం, విద్యావ్యవస్థ ఎట్లా ఉండాలన్న ధోరణిలో ఈ ఆలోచనలు జరిగిఉన్నట్లయితే పరిస్థితి ఈ నాటికి కొంతవరకు బాగుపడి ఉండేది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. ఇతర దేశాలను చూచికానీ, దేశంలో ఉన్న పరిస్థితులకు అనుగుణంగా విద్యా విధానాన్ని రూపొందించి, అది విజ్ఞానాభివృద్ధికేగాక జీవనోపాధికి కూడా మార్గాన్ని చూపిందగలిగేదిగా రూపు కట్టించబడితే అప్పుడు ఈ వ్యవహారం ఒక విధమైన మార్గంలో పడుతుందేమోనని అనిపిస్తుంది.

హైదరాబాద్‌లో రిపబ్లిక్ వేడుకలు

టాంక్ బండ్ నుంచి పెచ్చుమీరుతున్న వివిధ దళాలకవాతు: గవర్నరుంచే పంచినస్వీకారం

19వ రిపబ్లిక్ దినోత్సవం సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ రాజధాని నగరంలో వివిధ దళాల కవాతు కార్యక్రమం ఘనంగా జరిగింది. రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖందూభాయ్ దేశాయ్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.

సైనిక, ప్రాంతీయ సైనిక, ప్రత్యేక పోలీసు, ఎన్.సి.సి. హోమ్‌గార్డ్ తదితర దళాలు కవాతు జరిపి గవర్నర్‌కు వందనం చేశాయి.

గిన్నీయుద్ధాన్ని నివారించేందుకు ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ ఆత్మా జయరామ్‌కు రాష్ట్రపతి పోలీసు, అగ్నిమాపకసేవాపతకాన్ని ప్రకటించినందుకు సేవాసేనందుకు ఏడుగురు పోలీసు అధికారులు పోలీసు పతకాలను గవర్నర్ ప్రదానం చేశారు.

సికింద్రాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్, మెకానికల్ ఇంజనీరింగ్‌లకు సంబంధించిన సైనిక కళాశాలలో పని చేస్తున్న శ్రీ పారిమాసేదానికు ధైర్యం, చొరవ చూపినందుకుగాను రాష్ట్రపతి జీవన్‌రక్షా పతకాన్నికూడా గవర్నర్ బహూకరించారు. బంటలలో చిక్కుకున్న పొరుగింటి బాలికను రక్షించడానికి శ్రీ దాసు సాహసోపేతమైన ప్రయత్నాన్ని చేశారు.

సైనిక, విద్యార్థిదళాల కవాతు టాంక్ బండ్ దగ్గరనుంచి ప్రారంభమైనది. నగరంలోని ముఖ్య కేంద్రాలగుండా రెండు మైళ్ల మేరకు పురోగింపు జరిపింది.

కుటుంబ నియంత్రణ, హరిజనోద్ధరణ, యాత్రాభివృద్ధి, గిరిజన సంక్షేమం, విద్యాభివృద్ధికి చెందిన శకటాలు కూడా ఈ కవాతులో పాల్గొనడం రాజధానిలోని ఈ ఏడాది రిపబ్లిక్ ఉత్సవాలలో చెప్పుకోదగ్గ విశేషం. కుటుంబ నియంత్రణ శకటంపై ఎక్కువ మంది పిల్లలుగల తల్లిదండ్రుల పాట్లను, హరిజనోద్ధరణ శకటంపై దేవాలయాలకు హరిజనుల ప్రవేశాన్ని, బడే బావిమంచి అన్ని కులాలవారు నీరు తోడుకోడాన్ని విద్యాభివృద్ధి శకటంపై విద్యాభివృద్ధికి సంబంధించిన అంశాలను చిత్రీకరించారు. గిరిజనాభివృద్ధి శకటం మాత్రం అందర్నీ ఆనందంగా ఆకర్షించింది. ఆ శకటంపై మనోహరమైన గిరిజన నృత్యం ఏర్పాటయింది.

గౌరవవందనం స్వీకారం వేదిక దగ్గరకు గవర్నర్ రాగానే ముఖ్యమంత్రి శ్రీకాసు బ్రహ్మానందరెడ్డి ఆయనకుస్వాగతంపలికారు. జాతీయగీతం ఆలాపిస్తుండగా గవర్నర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

వేల సంఖ్యలో పిల్లలు, పెద్దలు ఈ ఉత్సవాన్ని తిలకించారు.

హైదరాబాద్ మేయర్ శ్రీమతి కుముద్ నాయక్ సరోజినీ నాయుడు సంస్థ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్మిక శాఖ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి నగర కాంగ్రెస్ సంఘం ఆధ్వర్యాన జరిపిన సభలో సుల్తాన్‌బజార్ చారాస్తా దగ్గర జాతీయ జెండాను ఎగురవేశారు.

గవర్నర్ దగ్గరనుంచి ఈ క్రిందివారు పోలీసు పతకాలను స్వీకరించారు. శ్రీ ఎస్ ఆనందరావు (దక్షిణ ప్రాంతం డి ఐ. జి.) శ్రీ జె. లక్ష్మణరావు (అదిలాబాద్ డి.ఎస్.పి.) శ్రీ ఎస్. ఇంద్రారెడ్డి (అవినీతి నిరోధకశాఖ ఇన్‌స్పెక్టర్) శ్రీ ఎం. వి. సుబ్రహ్మణ్యం, (అవినీతి నిరోధకశాఖ ఇన్‌స్పెక్టర్) శ్రీ వి. ఎస్. ప్రభోధనరావు (సి. ఐ. డి. ఇన్‌స్పెక్టర్). శ్రీ మహబూబ్‌అలీ (సి.ఐ.డి. హెడ్ కాన్‌స్టేబుల్), శ్రీ డి. పాపారావు. (హెడ్ కానిస్టేబుల్, తూర్పుగోదావరిజిల్లా)

జిల్లా కేంద్ర పట్టణాలలో కూడా పోలీస్, ఎన్.సి.సి., హోమ్‌గార్డ్ దళాలు రిపబ్లిక్ దినోత్సవ కవాతును జరిపాయి. అయాజిల్లాల కలెక్టర్లు గౌరవ వందనాన్ని స్వీకరించారు.

నెల్లూరులో పట్టాల ప్రదానం

నెల్లూరులో రిపబ్లిక్‌దినోత్సవ సందర్భంలో యిండ్లులేనివారికి, భూములు లేనివారికి యిండ్ల స్థలాల పట్టాలను, భూముల పట్టాలను బహూకరించారు.

నెల్లూరులోని ఎస్. జి. జి. వోలు 600 యిండ్ల స్థలాల పట్టాలను, కలెక్టర్ ప్రదానం చేశారు. జిల్లాలోని 13 గ్రామాలలో పరిశ్రమలు చేసినందుకు ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ ఆత్మా జయరామ్‌కు రాష్ట్రపతి పోలీసు, అగ్నిమాపకసేవాపతకాన్ని ప్రకటించినందుకు సేవాసేనందుకు ఏడుగురు పోలీసు అధికారులు పోలీసు పతకాలను గవర్నర్ ప్రదానం చేశారు.

గణనీయమైన సేవలు చేసినందుకు ఇన్‌స్పెక్టర్—జనరల్ శ్రీ ఆత్మా జయరామ్‌కు రాష్ట్రపతి పోలీసు, అగ్నిమాపకసేవాపతకాన్ని ప్రకటించినందుకు సేవాసేనందుకు ఏడుగురు పోలీసు అధికారులు పోలీసు పతకాలను గవర్నర్ ప్రదానం చేశారు.

దక్షిణమధ్య రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజరు కార్యాలయం ఆవరణలో రిపబ్లిక్ వేడుకలు జరిగింది.

జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. స్వామినాథన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

రైల్వే రక్షక సిబ్బంది బ్యాండుదళం జాతీయ గీతాన్ని ఆలాపించింది.

హైదరాబాద్ యంగ్‌మెన్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన హాస్టల్స్ ఆవరణలో జరిగిన సభలో శ్రీ ఎర్రం సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆటల పోటీలను, వ్యాసరచన పోటీలలోను గెలుపొందిన వారికి బహుమతులను పంచిపెట్టారు.

ప్రత్యేక తెలంగాణా ఆందోళన నిరసించి జరిపినందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. భాషా ప్రాతిపదికపై రాష్ట్రాలు విభజించిన తరువాత యిలాంటి ఆందోళనలు జరగడం విచారకరమన్నారు. గతాన్ని నిస్మరించి, దేశ మంతటికోసం దీక్షయుతంగా కృషి చేయాలని ఆయన ఉద్బోధించారు.

మునిసిపల్ కాలేజీలోను, మల్కాపేట రవీంద్ర స్కూలులోను, కోటలోని అశోక్ స్తంభం ఎదుట రిపబ్లిక్ దినోత్సవం జరిగింది.

ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆవరణలో ఆర్ట్స్ కళాశాల ముందు రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. ఆర్ట్స్ కామర్స్ కళాశాల ప్రిన్సిపాలు డాక్టర్ ఆర్యేంద్రశర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

సీతాఫల్ మండీలోని ఆర్యసమాజ్ వద్ద పండిత నరేంద్రజీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యానగర్, న్యూఎల్లకుంట, జవహర్ నగర్‌లలో రిపబ్లిక్ దినోత్సవం జరిగింది. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ వద్ద స్టేషన్ సూపరింటెండెంట్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు.

రాజభవన్‌లో ఎందుతో సన్నటి కార్యక్రమాలు ముగిశాయి.

రాత్రి జంటనగరాలలోని ప్రభుత్వ, ప్రయివేట్ భవనాలను, సచివాలయ శాసనసభ, శాసన మండలి భవనాలను, జూబిలీహాలును, పబ్లిక్ గార్డెన్స్‌ను, చార్మినార్‌ను విద్యుద్దీపాలతో అలంకరించారు.

విజయవాడలో పీపుల్స్ ఫ్రంటు

కమిటి ఏర్పాటు

విజయవాడ, జనవరి 27: దేశంలో కమ్యూనిస్టు ఉద్యమం అల్లకల్లోలంగా వుంది. ఆంధ్ర కమ్యూనిస్టులు అమాయకులు. నాయకత్వం లోపంవల్లనే యిట్టి దుస్థితి సంభవించింది అని యిక్కడ "పీపుల్స్‌ఫ్రంటు" సదస్సు ప్రారంభిస్తూ కాకినాడ పురపాలక సంఘ మాజీ అధ్యక్షులు, శాసన సభ్యులు శ్రీ సి. వి. కె. రావు స్పష్టం చేశారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు అధ్యక్షత వహించి, ప్రజా సమస్యలకు దూరమై పోవటం వల్లనే కమ్యూనిస్టు పార్టీలలో చీలికలు సంభవిస్తున్నాయని, ప్రజాసామ్యశక్తులన్నిటిని సమీకరించి సంఘటితపరచి ప్రజాస్వామ్య సోషలిస్టు సమాజాన్ని స్థాపించటానికే యీ పీపుల్స్‌ఫ్రంటు ఏర్పడిందని స్పష్టం చేశారు.

ప్రస్తుతం విజయవాడ పట్టణానికే యీ ఫ్రంటు పరిమితమైందని, యితర ప్రాంతపు ప్రజాస్వామ్య శక్తులను కలుపుకొని పరికొంత కాలంలో రాష్ట్రానికంతకూ ఒక ఫ్రంటు ఏర్పడవచ్చునని తెలియ చేశారు.

ఈ ఫ్రంటును ఏర్పాటు చేయటానికి శ్రీయుతులు రాజగోపాలరావు (అధ్యక్షులు), చింతా సాంబశివరావు (ప్రధాన కార్యదర్శి), కె. సాంబిరెడ్డి (సంయుక్త కార్యదర్శి), వై. వి. రామకోటయ్య (కోశాధికారి)గా ఎన్నుకోబడ్డారు. శ్రీయుతులు నానాసాహెబ్, బెల్లపు వెంకటరామయ్య, బి. వెంకటరామిరెడ్డి, ఎస్. నాజీర్‌పర్షి, టి. నారాయణప్రసాద్, ఎం. కొండలరావు, అల్లం వెంకటరత్నం, పరమగోపి కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. శ్రీ బెల్లపు వెంకటరామయ్య స్వాగతం పలికారు. శ్రీ వై. వి. రామకోటయ్య వందన సమర్పణ చేశారు.

సాయంత్రం గాంధినగరం స్కూఇండియా సెంటర్‌లో శ్రీ కోటి సాంచిరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ప్రసంగిస్తూ శ్రీ సి. వి. కె. రావు దేశంలో కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఏర్పడకపోవటానికి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వ అసమర్థతే అని ఆరోపించారు. ప్రస్తుత తెలంగాణా, ఆంధ్ర ఆందోళనోద్యమాలకు ప్రభుత్వమే కారణమని ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడ ఎట్టి దుష్పరిణామం జరిగినా ముఖ్యమంత్రి బాధ్యత వహించాల్సిందేనని తప్పకోవటానికి వీలులేదని హెచ్చరించారు.

శ్రీ కాట్రగడ్డ రాజగోపాలరావు ప్రసంగిస్తూ కమ్యూనిస్టు ఆశయాలతో ప్రజాసేవ చేద్దామని జీవితం అంతా అంకితంచేసిన తాము తమ్మినపోతరాజు కమ్యూనిస్టు పార్టీలకు దూరంకావటం కమ్యూనిస్టు పార్టీల ముఠావర్గ సంకుచిత తత్వంవల్లనే అన్నారు.

బస్సుకు నిప్పంటుకొని 31 మంది సజీవ దహనం

ఉత్తరప్రదేశ్‌లోని బదేన్ జిల్లాలో దుర్ఘటన

న్యూఢిల్లీ, జనవరి 27

ఉత్తరప్రదేశ్‌లో బదేన్ జిల్లాలో శనివారం వద్ద శుక్రవారం రాత్రి యాత్రికుల బస్సు ఒకటి తిలర్‌ధనుల్లో, నిప్పంటుకుని ప్రమాదంలో బస్సులో ప్రయాణం చేస్తున్న 20 మంది యాత్రికులు సహా మొత్తం 31 మంది సజీవదహనం అయినట్లు వార్తలు వచ్చాయి. బస్సు ఢీకొట్టడం వల్ల సంభవించిన ప్రమాదం ద్వారా తెలుస్తోంది.

డ్రయివరు, కండక్టర్‌తోపాటు బస్సులో ప్రయాణిస్తున్నవారు కూడా చిక్కుకుపోయి మంటలకు ఆహుతులయినారని ఇక్కడనున్న అధికార వర్తమానం ద్వారా తెలియవచ్చింది.

ఈ ఘోరానికి బదేన్, షాజహాన్‌పూరు జిల్లాల సరిహద్దులోని మారుమూల ప్రాంతంలో జరిగింది. అందువలన సమాచారం అందడం ఆలస్యమైనది అని జిల్లా అధికారి ఒకరు తెలియ జేశారు.

యాత్రికులు బదేన్ నుంచి కలాన్ వెడుతుండగా ఘోర ప్రమాదం సంభవించింది.

యాత్రికుల బస్సులో ముందు 20 మంది పున్నారనీ ఆ తరువాత బదేన్‌లో ఒక న్యాయవాది, ఒక పోలీసుకానిస్టేబుల్‌తో సహా మరో 11 మంది ఎక్కారనీ సైనిక అధికారి తెలియజేశారు.

బస్సు యిటువంటి ఘోర ప్రమాదానికి ఎల్లలోనూ అయినదో ఏమో తెలియటంలేదు కాని ఉస్సాన్ సమీపాన 1మైలు దూరంలో బస్సుకు నిప్పంటుకుని ప్రయాణికులంతా సజీవంగా కాలిపోయారని, ఆయన తెలిపారు.

జిల్లా మేజిస్ట్రేటు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు ప్రత్యక్షంగా దర్యాప్తు జరిపేందుకు ప్రమాదస్థలానికి వెళ్ళారు.

శవపరీక్ష జరిపించేందుకు బదేన్ సివిల్ సర్జన్ అక్కడకు వెళ్ళారు.

మంటలనుంచి ఏ ఒక్కరుకూడా ఎందుకు తప్పించుకోలేకపోయినారు అనే విషయం గురించి దర్యాప్తుచేసి నిర్ణయించవలసిందిగా బారెల్లీరేంజి డెప్టీఇన్‌స్పెక్టర్ శ్రీ దీక్షిత్ రాష్ట్ర పోలీసు శాఖలోని శాస్త్రీయవిభాగం సిబ్బందిని ఆదేశించారు.

ఇతర వివరాలేవీ తెలియ రాలేదు.

ఫ్రాన్స్‌లో రిపబ్లిక్ ఉత్సవం

(10 వ పేజి తరువాయి)

మేజర్ జనరల్ ఎస్. కె. కౌల్ కవాతుకు అధ్యక్షత వహించారు.

19 వ శతాబ్దం ముగ్ధాంతి జ్వరంబు బేసే అశ్వికి, ఉర్దూ దళాలు కవాతులు నుండు భాగం పన్నాయి. వాటి నిండ ఫైజుయంత, సెంచూరియన్ సర్వ్యరకం టాంకులు, సర్వ్యరకపు తుపాకులు, శత్రువులు పర్వత ప్రాంతంలో వినియోగించే తుపాకులు, పీరంగులు తరలివెళ్ళాయి.

ఒక శకటంపై అమర్చబడిన స్నైపర్ విమానాన్ని మారి జనం హర్షధ్వానాలు చేశారు. దాని తరువాత బడార్ సెల్, తుపాకులు పడిన గాలి గుమ్మటాలు గల వాహనాలు తరలి వచ్చాయి.

జిక్, డోగ్రా, గూర్కా, మహార్, జాట్ మరియు ఇతర పదాతి దళాలు—సైన్యానికి జీవగర్రవంటివి—బ్యాండు వేశాలతో వెళ్ళాయి. నౌకా, విమాన బలాలకు చెందిన దళాలు కూడా కవాతులో పాల్గొన్నాయి.

అత్యాధునికసాధనాలతో భారతదేశం సాధించిన ప్రగతిని ప్రదర్శిస్తూ తమిళనాడునుంచి కాశ్మీర్‌వరకు, మణిపూర్‌నుంచి రాజస్థాన్‌వరకు వివిధ రాష్ట్రాలకు, ప్రాంతాలకు చెందిన శకటాలు తరలి వచ్చాయి.

కవాతు చెన్నకు సైనికులు రంగురంగుల దుస్తులతో గిరిజన, గ్రామీణనృత్యాలు నృత్యం చేస్తూ వెళ్ళారు. నాగాల యుద్ధ నాట్యం, తమిళనాడు కవాడినాట్యం, త్రిపురా పాజరిక నాట్యం, గుజరాత్ భిల్ నాట్యం మేళతాళాలతో ప్రదర్శించబడ్డాయి.

ఇంతలో జాతీయ పతాకాలతో విమానాలు ఎగురుతూ వచ్చిన పెనెట్రేటర్ల ప్రోత్సాహం ఎక్కువైంది. ఎ. ఎస్—12 భారీ రవాణా విమానాలు, కాన్‌బెర్రా బాంబర్లు ఆ వెంటనే వచ్చాయి.

ఇవి సుదూర ఆకాశంలో అదృశ్యమయ్యాయో లేదో స్నైట్ మిస్టరీ హంటర్ విమానాలు జట్లు జట్లుగా దూసుకు వచ్చాయి.

ఈ ప్రదర్శనల అంతంలో మారుత, మిగ్—21 విమానాలు గంటకు 500, 650 మైళ్ళ వేగంతో చాలా తక్కువ ఎత్తునుంచి ఎగిరాయి. ఒక్కసారిగా 44 మిగ్ విమానాలను విమ వీధిలో ప్రదర్శించడం ఇదే ప్రథమం. ఈ ప్రదర్శనలో మొత్తం 166 విమానాలు పాల్గొన్నాయి.

లేఖలు

రాష్ట్రంలో అనైక్యత

అయ్యా!

భారతీయులు, అందులో ప్రత్యేకంగా మన ఆంధ్రుల సురదృష్టమేమోగాని రాష్ట్రపు చరిత్ర ప్రారంభంనుండి నేటి వరకూ రాష్ట్ర విచ్ఛిన్నీకరశక్తులు నిరంతరమూ విజృంభించుచునేయున్నవి. మనము చరిత్ర తెలిసినప్పటి నుండి సదృష్ట వాదులకే చాలా సర్వాయములు జయము కలిగినది. చారిత్రక చారిత్ర కారణములచే మార్కులు చిక్కులై తమిళ, కన్నడ, మహారాష్ట్ర, ఉత్కళ రాష్ట్రములలో మనము కడిసి భాగములు పోగా మిగతా భాగములన్నీ ఏక రాష్ట్రముగా ఏర్పరచుకొనవలయునని మన పెద్దలు న్యాయపక్షపాతపు, దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, కొండావెంకటప్పయ్య, కాశీనాథుని నాగేశ్వరరావు, పట్టాభి, పట్టాభి, వాలేశ్వరరావుగార్లవారి నాయకత్వమున ముక్కోటి ఆంధ్రులు అనేక దశాబ్దాలు కలలుకని, కష్టించి అనేక త్యాగములతో సంపాదించిన, ఆంధ్రైక్యత నిట్టనిలిపి రెండు దశాబ్దాలు కూడా నిలవకుండా విచ్ఛిన్నకరశక్తులు విజృంభించి అటు తెలంగాణా ప్రాంతమునుండి యిటు ఆంధ్ర ప్రాంతమునుండి రాష్ట్ర విభజనకై ఆందోళన ప్రారంభించుట మన దురదృష్టమేగాకమరేమి? తెలంగాణా ప్రాంతపు సోదరులు సంఘవిద్రోహశక్తుల మోసమునకు చిక్కుకుని అవాంఛనీయమైన ఆందోళన చేయుచున్నారని కోస్తా ఆంధ్ర సోదరులు కూడా అట్టి పనియే చేయుటసమంజసమా? అవాంఛనీయమైన అభివృద్ధి నిరోధకమైన రాష్ట్ర విచ్ఛిత్తి ఎవరుచేసినా నిందితులేకదా? ఈ అసమంజసమైన పరిస్థితికి కారణములేవైనా విజ్ఞులు రాష్ట్ర ఐక్యతకై ప్రజలకు విజ్ఞప్తి చేయుటగా సభలు సమావేశములు ఏర్పాటు చేయవలయుననియూ, పత్రికలవారు ఐక్యతా భావము పెంపొందించుటకై ప్రత్యేక వ్యాసములు ప్రచురించవలయుననియూ కోరుచున్నాను. ప్రభుత్వము నిస్సహాయులై చూస్తూ ఉండక ఒక ప్రాంతపు వార్తలుంటకే ప్రాంతపువారిని అనుమానించకుండా, ద్వేషించకుండా, ఊర్ధ్వదృష్టి కూడా ఉండు సభకమునునేసి అరికట్ట, సాంఘిక, వైజ్ఞానిక, రాజకీయరంగాలలో కార్యక్రమములు నడిపించవలసియున్నది. ఐక్యత సాధించుటకై ప్రయత్న పూర్వకమైన కృషి యింతకుముందు జరుగకుండుటయే ఇప్పటి శోచనీయమైన స్థితికి కారణము.

(విజయవాడ) మిన్నికంటి వెంకటేశ్వరరావు.

* * *

ఆంధ్రుల యాతనలు

అయ్యా!

తెలంగాణా ఉద్యమంలో ఆంధ్రులుపడిన యాతనలు అంతా ఇంతకాదు. పత్రికలుకాని, కాంగ్రెసునాయకులుకాని, తదితరనాయకులుకాని విద్యార్థుల పిల్లచేష్టలను గర్హించలేక పోయారు.

తెలంగాణా ప్రజలు ఆంధ్రులంతా చాల భాగ్యవంతులు అనుకుంటున్నారు. ఆంధ్రలో నూటికి 95మంది బీదవారని వారికితెలియదు. పరంగల్లు వాస్తవ్యుడైన శ్రీ బమ్మెర పోతన 'ఆంధ్ర మహా భాగవతమును" రచించాడు. 'అయితే విద్యార్థులు ఆంధ్ర శబ్దంమీద పడి చేయడం హాస్యాస్పదంగా ఉంది.

ఆంధ్రలో రాయలసీమ, శ్రీకాకుళం, కృష్ణా, గోదావరి, గుంటూరుజిల్లాలలో అనేక భాగములు చాలా వెనుకబడియున్నవని వారికి తెలియదు. హైదరాబాదు రాష్ట్ర రాజధాని అవటంవలన దాదాపు 500 కోట్ల రూపాయల మేలు అనేక విధాలుగా తెలంగాణ ప్రజలకు లభించింది అనేది నిజం.

అనేకవేలమంది నిరుద్యోగులు ఆంధ్రలో ఉన్నారని వారికి తెలుసా?

తెలంగాణా రాష్ట్రంవలన ఆంధ్రులకు చాలా లాభం! అయితే తెలంగాణా రాష్ట్రం ఏర్పడితే పాకిస్తాన్ ఏజంట్ల చేతుల్లో పడి పోతారనేదే ప్రజల భావం. తెలంగాణా ఉద్యమం ఉర్దూ భాషలో నడిచిందంటే అందరికీ ఆశ్చర్యం కలిగింది.

తెలుగుభాషాస్వతంత్రతకూ చేతుల్లో కీలుబొమ్మ లైనహైదరాబాద్ విద్యార్థులు తమ స్థితిని గ్రహించి శాంతియుత పద్ధతుల్లో తమ కోరికలను తీర్చుకోవాలి.

(సికింద్రాబాద్) యం. సి. రామయ్య.

* * *

"చిలుమూరు - తెనాలి" రోడ్డు దుస్థితి

అయ్యా!

చిలుమూరు—తెనాలి 10 మైళ్ళ రహదారి ప్రయాణమునకు అయోగ్యమగా యున్నది. చుట్టుప్రక్కల గ్రామాలవారు, పంట పరుకులను తెనాలి పరిసరప్రాంతాలకు చేరవేయవలసిన్నా, ప్రయాణికులు, ఆ రహదారిలోనడిచే బస్సులో ప్రయాణము చేయవలసిన్నా, ఎంతో ప్రయాసలకు లోనగుచున్నారు.

కాన ప్రభుత్వంవారు, వెంటనే తగు శ్రద్ధ వహించి, యీ రోడ్డు నిర్మాణ శాఖాధికారులకు లేదా ఆదేశాలు యిచ్చి, వెంటనే రోడ్డు బాగు చేయించగలరని కోరుచున్నాను.

(చిలుమూరు) హరి. శంకరరావు

—:o:—

గుడివాడలో ధనుర్మాసం హరికథలు

గుడివాడ, జనవరి 27: ధనుర్మాసం సందర్భముగా గుడివాడ మునిసిపల్ బిల్డింగ్సు దగ్గర గత నెల రోజులుగా హరికథ కాలక్షేపములు జరిగాయి. ఆంధ్ర దేశంలో ప్రముఖ హరిదాసులు హరిదాసినిలచే హరికథలు చెప్పించి, సత్కరించారు. శ్రీ అరికెపూడి వెంకటేశ్వర్లు పట్టణ ప్రజల సహకారంతో యీ ధనుర్మాసం కాలక్షేపములు చేయించారు.

దినఫలం

నూతనవ్యవహారాలకు: జనవరి 28 మంగళవారం—మంచిది. 29 బుధవారం— ఉదయం గం 10.8 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది.

ప్రయాణాలకు: జనవరి 28 మంగళవారం తిథి మంచిది. నక్షత్రం సామాన్యం (మాతంగ యోగం మంచిది.) 29 బుధవారం— ఉదయం గం 10.8 వరకు తిథి మంచిది. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది. (అమృతయోగం మంచిది.)

(వర్

ఆంధ్రలో ఆందోళన ఉధృతి: నందిగామలో గాలిలోకి కాల్పులు

పశ్చిమగోదావరిలో స్కూళ్లు మూసివేత

పాల్వంచలో ఆంధ్రులకు భయానక పరిస్థితి

హైదరాబాదు, జనవరి 27

తెలంగాణాలోని ఆంధ్రుల హక్కుల రక్షణకు ఆంధ్రప్రాంతంలో విద్యార్థులు చేస్తున్న ఆందోళన మ్నున్న రెండవ రోజున కూడా కొనసాగింది. పలుచోట్ల విద్యార్థులు సమ్మె జరిపారు, రైళ్ళను నిలిపివేశారు.

కృష్ణాజిల్లాలోని నందిగామలో ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు గాలిలోనికి కాల్పులను జరిపారు.

పశ్చిమ గోదావరిజిల్లాలోని విద్యాసంస్థల నన్నిటినీ వారంరోజులపాటు మూసివేశారు

ఏలూరు, విజయవాడ మున్నగు ప్రాంతాలలో నిషేధపు ఉత్తర్వులను అమలు చేశారు.

హైదరాబాదులో నిషేధపు ఉత్తర్వులను మరో వారం రోజులు పొడిగించారు. సదాశివపేటలో 144 సెక్షన్ అమలులో ఉంది.

తెలంగాణా జిల్లాలనుంచి మూములు సమ్మెలు, బస్సులవారీ నిరాహారదీక్షలు మినహా ఎలాంటి సంఘటనల వార్తలూ అందలేదు

ఖమ్మంజిల్లాలోని పాల్వంచలో తెలంగాణా ఆందోళనకారులు దవుర్జన్య వైఖరి కారణంగా, అక్కడి ఆంధ్రులు ప్రాణభయంలో ఉన్నారు. వీరిలో కొంతమంది తమ కుటుంబాలను పట్టణం బయటికి పంపివేశారు.

ఆంధ్రప్రాంతంలో విద్యార్థుల ఆందోళన నేటి నుంచి ఉధృతం కావచ్చునని భావిస్తున్నారు.

నార్కెట్‌లోని ఆంధ్ర విశ్వవిద్యాలయ విద్యార్థులు మొన్న కూడా సమ్మెను ప్రశాంతంగా కొనసాగించారు.

విశ్వవిద్యాలయ ఆవరణలో ఒక సంయుక్త కార్యాచరణ మండలి ఏర్పడింది. తెలంగాణాలో ఆందోళన కారణంగా ఆంధ్రప్రాంతం వాళ్ళకు రక్షణకు శాంతియుతంగా ఆందోళన జరపవలసిందని అనుబంధ కళాశాలల విద్యార్థులకు అందరికీ లేఖ పంపడం జరిగింది.

పాల్వంచలో 200 మంది బదిలీ ఉత్తర్వులు

పాల్వంచలో ఉన్న సుమారు 200మంది ఆంధ్ర ఉద్యోగులకు అప్పుడే బదిలీ ఉత్తర్వులు అందినట్లు, అక్కడినుంచి రాష్ట్ర ఎస్. జి. ఒ. కేంద్ర కార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తోంది.

అక్కడి తెలంగాణావారి దవుర్జన్యవైఖరి దృష్ట్యా, అక్కడి ఆంధ్రులు తమ ఇళ్లలో నుంచి బయటికి రావడంగాని, ఆఫీసులకు వెళ్లడంగాని చేయలేకపోతున్నారు.

పట్టణంలో పరిస్థితి ఉద్రేకంగా ఉంది. ధర్మల్ కేంద్రంవద్ద గట్టి పోలీసు కావలా పెట్టారు.

నందిగామలో గాలిలోకి కాల్పులు

విజయవాడ, జనవరి 25. తెలంగాణాలోని ఆంధ్రుల ప్రాణాలకు రక్షణకోరుతూ ఆందోళన సాగిస్తున్న 400 మంది విద్యార్థుల గుంపును చెల్లాచెదురు చేయడానికి నందిగామలో పోలీసులు గాలిలోకి తుపాకీకాల్పులు చేసినట్లు ఇక్కడికి చేరిన అధికారవర్తమానాన్నిబట్టి తెలుస్తున్నది.

విజయవాడకు 30 మైళ్ళలో నందిగామ వుంది.

విద్యార్థులు నందిగామబస్సు స్టాండువద్ద చేరి విజయవాడ—హైదరాబాద్ రహదారినిబంధ్ చేశారని, మోటారు బండ్లమీద రాళ్ళురువ్వారని తెలుస్తున్నది.

పోలీసులు జోక్యం కలిగించు కొనగా, వారి మీదికూడా రాళ్ళురువ్వారని, ఇద్దరు పోలీసులకు స్వల్పంగా గాయాలు తగిలాయని అధికారవర్తమానంవల్ల తెలుస్తున్నది. అప్పుడు పోలీసులు గాలిలోకి వట్టితూటాలు కాల్చారని ఆ వెంటనే గుంపుచెల్లాచెదురు అయిపోయిందని తెలుస్తున్నది.

ఇక్కడి ఉద్రిక్త పరిస్థితుల కారణంగా పోలీసు సూపరింటెండెంటు శ్రీ ఆర్. ప్రభాకరరావు నందిగాము వెళ్లారు.

యు. ఎస్. ఐ. విలేఖరి ఇలా వ్రాస్తున్నాడు:

నందిగాము విద్యార్థులు మొన్న ఉదయం నుంచికొన్ని జిల్లాలో రాజధానిని కలుపుతున్న ప్రధాన జాతీయ రహదారిమీద గుంపులుగా చేరడం ప్రారంభించారు.

ఇక్కడి ఉద్రిక్త పరిస్థితుల దృష్ట్యా, హైదరాబాద్‌కు సగటి ఎక్స్‌ప్రెస్‌బస్సులన్నీ నిలుపుచేశారు. సబ్—కలెక్టరు, గ్రామీణాడిప్యూటి పోలీసు సూపరింటెండెంటు అక్కడికి వెళ్ళారు.

నందిగాము మీదుగా రాకపోకలు నిన్నటి దాదాపు తొమ్మిది గంటలసేపు విద్యార్థి ఆందోళనకారులు నిలుపు వేశారు. రోడ్డుమీద మూడు గంటలలో ఇరువైపులా సూడుమైళ్ళ పొడవుకుప్పగా లారీలు వాహనాలు నిలిచిపోయాయి. అర్ధరాత్రికి గాని నిరోధాన్ని నివారించడానికి వీలులేకపోయింది.

రాకపోకల నిలుపుదలతో ఉద్రిక్తత పెరిగింది. వెంటనే పోలీసుబలాన్ని అక్కడికి పంపించారు. ఆర్. టి. సి. వారు మూడు గంటలు ఆలస్యంగా నిన్నటి రాత్రి సర్వీసు నడిపారు.

పశ్చిమ గోదావరిలో

దక్షిణమధ్యరైల్వే కార్యాలయానికి వచ్చిన వార్తలనుబట్టి పశ్చిమగోదావరిలో భీమవరం, ఉండి, ఆకివీడు, తణుకు, తదితరప్రాంతాలలో రైళ్ళను మొత్తం మూడు గంటలసేపువిద్యార్థి ఆందోళనకారులు నిలిపివేసినట్లు తెలుస్తున్నది.

ఏలూరులో సభలు, పూరేగింపులు నిషేధిస్తూ పోలీసులు ఉత్తర్వులు జారీచేశారు

ఏలూరుమీదనో, మిగతాజిల్లా [illegible] కాలేజీలు, [illegible] పెట్టుమూసివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు.

సరసాపురంలో నిరాహారదీక్ష

నర్సాపురం, జనవరి 25 : నిన్నటి నుంచి ఇక్కడి వై. ఎస్. ఎల. కళాశాల విద్యార్థులు 182 మంది తరగతులకు హాజరు కాలేదు. కళాశాల మెయిన్ గేటు వద్ద విద్యార్థులు నిరాహారదీక్ష శిబిరాన్ని ప్రారంభించారు.

విద్యార్థులు కె. చలపతిరావు, వై. ఎస్. ఎస్. లక్ష్మీరావులు నిరాహారదీక్షలు ప్రారంభించారు.

విద్యార్థులు ఎట్టబంధ్ పూరేగింపు జరిపారు. అఖిలపక్ష ఒప్పందానికి నిరసనగా నినాదాలు చేశారు. కళాశాలకు, టైలరు ఉన్నత పాఠశాలకు 25వ తేదీ నుంచి ఫిబ్రవరి రెండవ తేదీ వరకు సెలవు ప్రకటించారు. పరిస్థితి ప్రశాంతంగా ఉంది.

భీమవరం రైలుస్టేషన్‌లో హైదరాబాదు—పూరీ పాసింజరుకు దాదాపు అంగంటసేపు నిలిపారు. మద్రాసు—కాకినాడ ఎక్స్‌ప్రెస్ ప్యాసింజరును ఉండిలో 15 నిముషాలు నిలిపారు. ఎక్స్‌ప్రెస్ రైలును తీపర్రులో 32 నిముషాలు, పెంద్రలో 30 నిముషాలు, ఆరవల్లిలో 15 నిముషాలు నిలిపారు. పూరీ—హైదరాబాదు పాసింజరును కల్దారి—తణుకు సెక్షన్‌లమధ్య 40 నిముషాలు, తణుకులో 43 నిముషాలు ఆపివేశారు.

గుంటూరు జిల్లాలో

గుంటూరుజిల్లాలోని బాపట్లలో ఆందోళన చేస్తున్న విద్యార్థులు రైళ్ళను 18 నిముషాలు నిలుపివేసి, పెట్టెలమీద నినాదాలు వ్రాశారు. లెవెల్ క్రాసింగ్‌వద్ద ఎ. పి. డి. టెలిఫోన్‌తీగెలు పాడు చేశారు.

గుంటూరునుంచి "ఆంధ్రపత్రిక" విలేఖరి కింది విధంగా తెలియజేస్తున్నాడు:—

తెలంగాణాలో ఆంధ్రప్రాంతం ఉద్యోగులను అక్కడి నుండి పంపివేస్తున్నందుకు నిరసన తెలియ జేస్తూ నేడిక్కడ హిందూ కాలేజీ, మహిళాకాలేజీ, హిందూకాలేజీ హైస్కూలు, ఎమ్. జి. హైస్కూలు విద్యార్థులు సమ్మె జరిపారు. సమ్మె ప్రశాంతంగా జరిగింది. గుంటూరు విద్యార్థులు సమ్మె జరుపజూరిని నిన్న రాత్రి ఇక్కడ జరిగిన ఒక సభలో విద్యార్థులు ముఖ్యమంత్రికి హామీ యివ్వడం జరిగింది. అయితే విద్యార్థులలో సమ్మె విషయమై విభిన్నాభిప్రాయాలు ఉన్నాయి.

బాపట్లలో విజయవాడ — రేణిగుంట పాసింజరు రైలును ఆపివేసిన విద్యార్థులు 500 మందివరకు వున్నారు.

హైదరాబాద్‌లోని దక్షిణమధ్యరైల్వే కేంద్రకార్యాలయానికి అందిన సమాచారాన్నిబట్టి బాపట్లస్టేషన్‌లోని టెలిఫోన్స్‌ను, అక్కడి లెవెల్ క్రాసింగ్‌ను విద్యార్థులు పాడు చేసినట్లు తెలుస్తోంది. కొన్ని రైళ్ళను నిలిపివేసినట్లు కూడా వార్తలు అందాయి.

అనంతపురం—విశాఖపట్నం జిల్లాలలో కూడా తెండవలోజన విద్యార్థులు తరగతులకు హాజరుకాలేదని అధికార వర్తమానం చేరింది.

రాజధాని. హైకోర్టు హైదరాబాదు నుంచి ఆంధ్రప్రాంతానికి తరలించాలని ఈ జిల్లాలలోని విద్యార్థులు అందోళన చేస్తున్నారు. అయితే ఈ జిల్లాలలో దవుర్జన్య చర్యలు జరిగినట్లు వార్తలు రాలేదని పోలీసు వర్గాలు చెబుతున్నవి.

ఈ అన్నిజిల్లాలలోను శాంతిభద్రతలు కాపాడడానికి ఎరిగిగా బందోబస్తు జరిగినట్లు కూడా వీరు అన్నారు.

విశాఖలో విద్యార్థి ప్రదర్శనలు

500 మంది పూరేగింపు

విశాఖపట్నం, జనవరి 27 : తెలంగాణా ఒప్పందానికి వ్యతిరేకంగా సమ్మె జరుపుతున్న ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యార్థులు మొన్న 500 మందితో యిచ్చట పూరేగింపు జరిపారు. ఈ పూరేగింపు విశ్వవిద్యాలయం ఆవరణ నుండి బయలుదేరి పార్టువరకు వెళ్ళి, తిరిగి వచ్చారు.

విద్యార్థుల పూరేగింపు జరుపుతుండగా, పోలీసులు కీలకస్థానాలలో కావలా వున్నారు. పూరేగింపు ముందు, పెనకలగూడా పోలీసు బృందాలు వెళ్ళాయి.

ప్రదర్శన ప్రశాంతంగా జరిగింది. ముఖ్యమంత్రి, యితర రాష్ట్రమంత్రులకు వ్యతిరేకంగా విద్యార్థులు నినాదాలు చేశారు.

ఆంధ్ర ఉద్యోగులను అవమానంచేస్తున్నట్లు బొమ్మలనుండి, వరంగల్‌నుండి తమకు టెలిగ్రామ్‌లు అందినట్లు విద్యార్థి నాయకుడు [illegible]

కరావీరా కాల్పులు: 8మందిమృతి

కరాచి, జనవరి 27: ఇక్కడి సమీప జరిగిన అయూబ్ వ్యతిరేక ఆందోళనలో ఎనిమిది మంది మరణించారు. ఎరిలో నలుగురు పోలీసు కాల్పులవల్ల, నలుగురు గుంపుల దవుర్జన్యాలవల్ల మరణించారు.

డక్కాలో కర్ఫ్యూను ధిక్కరించిన ప్రదర్శకులపై సైనికులు కాల్పులు జరిపిన ఫలితంగా కొందరు మరణించారని అక్కడనుంచి వార్త అందింది. 24వ అక్కడ అల్లర్లు జరిగిన కారణంగాకర్ఫ్యూ విధించటం జరిగింది.

కరాచీలో కొత్తదిక్కులైన గుంపులపై పోలీసులు జరిపిన కాల్పులకు నలుగురు వ్యక్తులు మరణించారు. విద్యార్థి ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువు ప్రయోగం జరిపినప్పుడు జరిగిన దవుర్జన్య కాండలో మరో నలుగురు మరణించారు. విద్యార్థులు అయూబ్ ప్రభుత్వానికి నిరసనగా ప్రదర్శనలు జరిపారు.

—:o:—

మోరీనాలో కర్ఫ్యూ

ధోపాల్, జనవరి 27 : మోరీనాలో ఉంది పోటులను అరికట్టాలని ప్రదర్శనలు చేస్తున్న వారు మొన్న రైలు స్టేషన్‌ను నాశనంచేయాలని ప్రయత్నం చేయగా 24 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

ఢిల్లీవెడుతున్న దక్షిణ ఎక్స్‌ప్రెస్‌ను ప్రదర్శకులు నిలిపివేసి, ప్రయాణికులపై ప్రదర్శకులు రాళ్ళువేయగా పోలీసులు వారిపై బాష్పవాయువు ప్రయోగించారు.

జవహర్‌లాల్ హాలిటెక్నిక్

విద్యార్థుల ఆందోళన

హైదరాబాద్, జనవరి 27 : ఉప్పల్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ కోర్కెలు సాధించేందుకు విద్యార్థుల తరగతులకు హాజరుకావడం లేదు. ప్రదర్శనలు జరిపారని విద్యార్థిసంఘం రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యార్థులను కోరింది.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 16 పాలిటెక్నిక్‌లు వున్నాయి.

సదాశివపేట కాల్పుల వివరాలు

మదర్‌జిల్లా సదాశివపేటలో మొన్న జరిగిన పోలీసు కాల్పులను గురించి రాజధానిలోని పోలీసు కార్యాలయానికి అందిన సమాచారం ప్రకారం ఒక సబ్‌డివిజనల్ మెజిస్ట్రేటు, ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఒక రిజర్వుపోలీసు—ఇన్‌స్పెక్టరులతో సహా 20 మంది పోలీసులు గాయాలు అగాయాలు. పరిస్థితిని ఎదుర్కొనడానికిగాను 35 పట్టా తూటాలు, 5 మందు తూటాలు కాల్చారు.

ఆదిలాబాద్, ఖమ్మం, మెదక్ జిల్లాలలో మొన్న కూడా ఉద్యమం కొనసాగినట్లు పోలీసు వార్తలు అందాయి. (యు. ఎస్. ఐ.)

—:o:—

రైల్వే భద్రతా అధికారి సస్పెన్షన్

హైదరాబాద్, జనవరి 27 : భద్రతా అధికారిగా దక్షిణమధ్యరైల్వేకు నియమించబడిన పోలీసు సూపరింటెండెంటు శ్రీ పి. రాఘవేంద్రరావును, రైల్వేమంత్రిత్వశాఖ విభాగం ప్రధాన డైరెక్టర్ నిర్వహించిన దర్యాప్తు ఫలితంగా సస్పెండ్ చేసినట్లు యిక్కడి అధికారపూర్వకంగా తెలియజేయబడింది.

శ్రీ రాఘవేంద్రరావు కొన్ని అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపించబడింది.

భారత ప్రజలకు విదేశీ ప్రముఖుల అభినందనలు

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా బ్రిటన్, రష్యా, పాకిస్తాన్ నాయకుల సందేశాలు

న్యూఢిల్లీ, జనవరి 27 : భారత్, బ్రిటన్ దేశాల స్నేహం అవగాహన ఉభయ దేశాల ప్రజల పరస్పర ప్రయోజనకారకంగా బలపడడం కొనసాగగలదని ఆశిస్తున్నామని బ్రిటిష్‌రాణి ఎలిజబెత్ రాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుస్సేన్‌కు రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా పంపిన సందేశంలో పేర్కొన్నారు.

బ్రిటిష్ ప్రధాని విల్సన్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి ఒక సందేశం పంపుతూ, ఆమె యిటీవల బ్రిటన్ రాజధాన్ని, బ్రిటన్ కామన్వెల్త్ కార్యదర్శి భారత్ రాకను ప్రస్తావించారు. ఉభయదేశాల మధ్యగల స్నేహ బంధాలను, పరస్పర ప్రయోజనకరంగా సహకారం పెరిగే అవకాశాలను ఈ యాత్రలు నొక్కి చెబుతున్నవని ఆయన పేర్కొన్నారు.

కోసిగిన్ సందేశం

రిపబ్లిక్ 19వ వార్షికోత్సవ సందర్భంగా సోవియట్ ప్రధాని శ్రీ అలెక్సీకోసిగిన్ భారత్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ కొక అభినందన సందేశం పంపారని టాస్‌వార్తాసంస్థ మొన్న ప్రకటించింది.

సోవియట్ అధ్యక్షుడు శ్రీ పోడ్‌గోర్నీ, భారత రాష్ట్రపతి డాక్టర్ జాకీర్‌హుస్సేన్‌కు కూడా అలాంటి సందేశం పంపారని టాస్ తెలియజేసింది.

ఉభయదేశాల మధ్య సంబంధాలు పెంపొందిన బలపడగలవన్న విశ్వాసాన్ని శ్రీ కోసిగిన్ తమ సందేశంలో వ్యక్తం చేశారు. పూర్తి సమానత్వం, ఒకరి స్వాతంత్ర్యవ్యవహారాల్లో ఒకరు జోక్యం చేసుకోకపోవడం, పరస్పర గౌరవం ప్రాతిపదికగా ఉభయదేశాల స్నేహం, సహకారం కొనసాగుతూ వున్నదని అందున పేర్కొన్నారు.

శాంతికై జరిపే పోరాటంలో ఉభయదేశాల ప్రజలకు ఒకేవిధమైన లక్ష్యాలు కలవని శ్రీ పోడ్గోర్నీ తమ సందేశంలో పేర్కొన్నారు.

అయూబ్‌ఖాన్ సందేశం

పాకిస్తాన్ ప్రజలు, ప్రభుత్వం తరఫున పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ రాష్ట్రపతికి ఒక అభినందనసందేశంపంపుతూ, రాష్ట్రపతి ఆరోగ్యానందాలను, భారత్ ప్రజలకు శాంతి సౌభాగ్యాలను ఆకాంక్షించారు.

గురజాల-మాచర్ల ఉపాధ్యాయుల హైకోర్టు ఉత్తర్వు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

గుంటూరు, జనవరి 25: గురజాల, మాచర్ల సమితులలో పనిచేస్తున్న 12 మంది ఉపాధ్యాయులనువారిని ఉద్యోగాలనుంచి తొలగించమని కోరుతూ సెబ్మిట్టుకున్న రిట్ పిటిషనుపై, ఆంధ్ర హైకోర్టు న్యాయమూర్తి శ్రీ చిన్నపరెడ్డి స్టే ఉత్తర్వు జారీ చేశారు. రెండు సంవత్సరాలకుపైబడి సర్వీసులోవున్న 12 మంది ఉపాధ్యాయులను నిరసనగా [illegible] కొత్తవారికి ఉద్యోగాలు [illegible]

ఖోరానాకు పద్మ విభూషణ్ బిరుదు

ఎంతాను గేష్కర్, పృథ్వీరాజ్‌లకు పద్మభూషణ్ : రాష్ట్రపతి అవార్డుల ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 26 : రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి అవార్డులు ప్రకటించారు:

పద్మ విభూషణ్

శ్రీ దంగ్రీష్, (ఫిలాసఫీ) (కేంద్ర మంత్రివర్గ సహాయ కార్యదర్శి), శ్రీ ఘనశ్యాం పాండే (రైల్వేబోర్డు మాజీ అధ్యక్షుడు), డాక్టర్ హరగోవింద్ ఖొరానా (బయోకెమిస్ట్ విశ్వవిద్యాలయం సంస్థలో పరిశోధనా సంస్థలో ప్రొఫెసర్, సోర్బన్ విశ్వవిద్యాలయం (ఫ్రాన్స్) డాక్టర్ హెచ్. సింహమోహన (విద్యావేత్త, ఉదయపూర్) శ్రీ రజేశ్వర్ దయాల్ (ఉత్తరాంధ్ర మాజీకార్యదర్శి).

పద్మ భూషణ్

శ్రీ గోవిందర్ బిరాలాల్ (ప్రముఖ రచయిత జాన్ ప్రాన్సిస్కా) ప్రొఫెసర్ హరూన్‌ఖాన్ షెర్వాని (విద్యావేత్త, హైదరాబాద్) కన్హైలాయ్ లాల్‌భాయ్ (పారిశ్రామికవేత్త, అహమ్మదాబాద్) శ్రీ కస్తూరిస్వామి శ్రీనివాసన్ (జవుళి పెత్నాలజీ, కోయంబత్తూరు) శ్రీమతి కేసరీబాయ్ కేర్కార్ (సంగీతవేత్త, పూనా) శ్రీ కేశవ్ ప్రసాద్ గోయంకా (పారిశ్రామికవేత్త, కలకత్తా), డాక్టర్ కేశవరావు కృష్ణారావుదత్, (ప్రజ్ఞాశీలి, బొంబాయి), శ్రీ కృష్ణచందర్ (రచయిత, బొంబాయి), శ్రీ కృష్ణరామ్‌చంద్ కృపలాని (సాహిత్య అకాడెమీ కార్యదర్శి, న్యూఢిల్లీ), కుమారి లతామంగేష్కర్ (గాయని, బొంబాయి), ప్రొఫెసర్ మోహన్‌లాల్ అల్లూభాయ్ దంత్‌వాలా (ఆర్థికవేత్త, బొంబాయి), డాక్టర్ నారాయణ భికాజీ పరూల్‌కర్ (డెయిరీ సహకార సంపాదకుడు, పూనా), శ్రీ నావల్ హరేమిస్‌జీ తాతా (పారిశ్రామికవేత్త, బొంబాయి), డాక్టర్ నీహార్‌రంజన్‌రే (డైరెక్టర్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీస్, సిమ్లా), డాక్టర్ ప్రఫుల్ల కుమార్ సేన్ (సర్జన్, బొంబాయి), శ్రీ పృథ్వీరాజ్‌కపూర్ (నటుడు, బొంబాయి), శ్రీ రఫీ ఉద్దీన్‌ఖాన్ డాగర్ (సంగీతవేత్త, న్యూఢిల్లీ), శ్రీ రాజారావు రచయిత, టెక్సాస్), శ్రీ రామన్ మాధవన్ నాయర్ (ట్రిబ్యూన్ సంపాదకుడు, అంబాలా), శ్రీ సమద్ యార్‌ఖాన్ 'సఖర్‌మిజామీ' — (ఉర్దూ కవి, న్యూఢిల్లీ), శ్రీ సెమ్మంగుడి శ్రీనివాస అయ్యార్ (సంగీతవేత్త, మద్రాసు), శ్రీ సుబ్రహ్మణ్యం శ్రీనివాసన్ వాసన్ (చిత్ర నిర్మాత, మద్రాసు), డాక్టర్ తారాశంకర్ బందోపాధ్యాయ (నవల రచయిత, కలకత్తా), డాక్టర్ వల్లభ్‌దాస్ విఠల్‌దాస్ షా (ఫిజిషియన్, బొంబాయి), డాక్టర్ వాంక్కుమరుపల్ హరియణమీనన్ (సంగీతవేత్త, బొంబాయి), శ్రీ విఠల్‌భాయ్ జవేరీ (చిత్రనిర్మాత, బొంబాయి), శ్రీ విఠల్ లక్ష్మణ్ పడ్కే అనే సూరజ్ ప్రకాశ్‌పడ్కే (సాంఘిక కార్యకర్త, అహమ్మదాబాద్), శ్రీ యశ్వంత్ దినకర్ పెండార్కర్ (కవి, పూనా).

పద్మశ్రీ

బల్‌రాజ్ సహానీ, సరోజాదేవి, బోర్డేకు కూడా

న్యూఢిల్లీ, జనవరి 27: నెల్లూరుజిల్లా లోని అరవ గ్రామానికి చెందిన శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డికి పద్మశ్రీ బిరుదును రాష్ట్రపతి ప్రదానం చేశారు. శ్రీ రెడ్డి ప్రముఖ సంఘసేవకులు.

పద్మశ్రీ పొందినవారిలో ప్రముఖ సినీ నటులు శ్రీ బల్‌రాజ్‌సాహ్నీ, ప్రముఖ నాట్య కత్తె శ్రీమతి ఇంద్రాణి, రహ్మాన్, తుంబా రాకెట్ కేంద్రం డైరెక్టర్ శ్రీ హెచ్. గోవిందరాజు (శ్రీనివాసమూర్తి, సినీచిత్ర నిర్మాత శ్రీ బర్జాత్యా అహ్మద్‌అబ్బాస్ ప్రభృతులు ఉన్నారు. సినీనటి బి. సరోజాదేవికికూడా పద్మశ్రీనిచ్చారు.

ప్రఖ్యాత క్రికెట్ ఆటగాడు చందూ బోర్డేకి రాష్ట్రపతి పద్మశ్రీ బిరుదును బహూకరించారు.

ఎన్ బాలకృష్ణారెడ్డికి పద్మశ్రీ

పద్మశ్రీ పొందినవారిలో ప్రముఖ సినీ నటులు శ్రీ బల్‌రాజ్‌సాహ్నీ, ప్రముఖ నాట్య కత్తె శ్రీమతి ఇంద్రాణి, రహ్మాన్, తుంబా రాకెట్ కేంద్రం డైరెక్టర్ శ్రీ హెచ్. గోవిందరాజు (శ్రీనివాసమూర్తి, సినీచిత్ర నిర్మాత శ్రీ బర్జాత్యా అహ్మద్‌అబ్బాస్ ప్రభృతులు ఉన్నారు. సినీనటి బి. సరోజాదేవికికూడా పద్మశ్రీనిచ్చారు.

ప్రఖ్యాత క్రికెట్ ఆటగాడు చందూ బోర్డేకి రాష్ట్రపతి పద్మశ్రీ బిరుదును బహూకరించారు.

శంకర్ మృతి

సదాశివ పేటలో కాల్పులకు గురైన విద్యార్థి

హైదరాబాద్, జనవరి 27 : సదాశివపేటలో మొన్న జరిగిన పోలీసులకాల్పులలో గాయపడిన 17 సంవత్సరాల విద్యార్థి శంకర్ ఇక్కడ ఆస్పత్రిలో మరణించాడు.

పదకొండు రోజులుగా జరుగుతున్న తెలంగాణా ఆందోళనలో మరణించిన తొలి వ్యక్తి యితడే.

కాల్పులలో గాయపడిన మరొక విద్యార్థి కృష్ణపరిస్థితి విషమంగా వున్నది. కాల్పులలో గాయాలుతగిలి సంగారెడ్డి ఆస్పత్రిలో చేర్చిన మరొకవ్యక్తిని మొన్న వరంగల్‌లోని గాంధీ ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారి పరిస్థితి గురించి వైద్యశాఖ డైరెక్టర్ ఆస్పత్రికివెళ్ళి తెలుసుకున్నారు. (యు. ఎస్. ఐ.)

టివియస్ వారు
అమ్మే విడిభాగాలు చాలా
నమ్మకమైనవి

TORSION
టార్షన్
స్ప్రింగులు అండ్ లీఫులు

XLO
ఎక్స్‌యల్ ఓ
ప్రొపెల్లర్ షాఫ్టులు
అండ్ యూనివర్సల్
జాయింటులు



MAHLE
మాలే
పిష్టనులు



GOETZE
అసలైన
గట్జే పిస్టన్
రింగులు



టివియస్‌ను మీరు నమ్మవచ్చు
మద్రాసు, కేరళ, మైసూరు మరియు ఆంధ్రాలకు డిస్ట్రిబ్యూటరులు:
టి.వి. సుంద్రం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై-తిరుచి-తిరునల్వేలి-పుదుక్కోట్టై-సేలమ్-కోయంబత్తూరు-త్రివేంద్రమ్-ఎర్నాకులము
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-బెంగళూరు-సికింద్రాబాద్-విశాఖపట్టణము
TVS-4823

పారిస్‌లో విస్తృత వియత్నాం చర్చలు

నాలుగుపక్షాలమధ్య ప్రారంభం

పారిస్, జనవరి 26 : వియత్నాం సమస్య నాలుగుపక్షాల—అమెరికా, ఉత్తరవియత్నాం, దక్షిణవియత్నాం, వియత్కాంగ్— మధ్య నేడు ప్రారంభమైన తొలి విస్తృత శాంతి చర్చలు యిచ్చట ఆరున్నర గంటలసేపు జరిగాయి.

మొన్నటి సమావేశం అనేకాలా ప్రతినిధివర్గ కొత్త నాయకుడు శ్రీ హెన్రీ కాబట్‌లాడ్జ్ ప్రసంగిస్తూ, వియత్నాంనుండి విదేశీసేనలన్నీ ఉపసంహరింపబడాలనీ, దీనికి అమెరికా సిద్ధంగా వున్నదనీ అన్నారు.

చరిత్రాత్మకమైన యీ సమావేశంలో వియత్కాంగ్ "విదేశాంగమంత్రి ట్రాన్ బూ కీప్ ప్రసంగించారు.

—:o:—

న్యూఢిల్లీ, జనవరి 26 : భారతదేశం యుద్ధం గాలిపటాలను ఎగురవేయడం చేయుటం ద్వారాగూడా విదేశీమారకం ఆర్జిస్తున్నది. ప్లాస్టిక్ గాలిపటాలను బొంబాయికి చెందిన ఒకసంస్థ పశ్చిమజర్మనీకి ఎగుమతి చేస్తున్నది. గాలిపటాలకై అమెరికానుండి గూడా ఆర్డర్లు అందుతున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి

ఆంధ్రా బ్యాంకు చైర్మన్ గోపాలరావు స్పష్టీకరణ

విజయవాడ, జనవరి 27: ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధితో ఆంధ్రాబ్యాంకు అభివృద్ధి పెనవేసుకుని వుందని ఆంధ్రాబ్యాంకు అధికారుల, సిబ్బంది సమర్థమైన సేవలవల్ల రాబోవు అయిదుసంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌రూపురేఖలే మారిపోగలవని మొన్న సాయంత్రం విజయవాడ చేంబర్‌ఆఫ్‌కామర్సు అధ్యక్షులు శ్రీ పచ్చిపులుసువెంకటసుబ్బారావు గృహంలో జరిగిన సన్మానసభలో ఆంధ్రాబ్యాంకు చైర్మన్ శ్రీ కె. గోపాలరావు ప్రకటించారు.

ఈ సభకు శ్రీ కాకరపర్తి భావనారాయణ శ్రేష్ఠి అధ్యక్షత వహించారు. అనేక సంస్థల ప్రతినిధులు పుష్పమాలలు సమర్పించారు. శ్రీ పచ్చిపులుసు వెంకటసుబ్బారావు స్వాగతం చెప్పారు.

వ్యాపారుల అవసరాలను నిర్లక్ష్యం చేయకుండా రాష్ట్రంలో వ్యవసాయ, పారిశ్రామిక అభివృద్ధికి ఆంధ్రాబ్యాంకు సహాయం చేయగలదనిఆయన విశదం చేశారు. త్వరలో ఆంధ్రాబ్యాంకు 100వ బ్రాంచి ప్రారంభం కాగలదని యితర జిల్లాలలో చిన్న తరహా పరిశ్రమలకు ఆర్థిక సహాయం చేస్తూ తూర్పుగోదావరి జిల్లాలో ఆర్థిక సహాయం కేంద్రీకృతం చేయవలసిందిగా పరిశ్రమలశాఖ డైరెక్టర్ సూచించారని, అలాగే పశ్చిమ గోదావరిజిల్లాలో 2 గ్రామాలను నిర్ణయించి అక్కడ సాంఘిక వ్యవసాయ అభివృద్ధికి ప్రతిపాదికుటుంబానికి ఆర్థిక సహాయం చేయవలసిందిగాను, అలాగే కృష్ణాజిల్లాలో గన్నవరంతాలూకాలో ఒక గ్రామంలో సాంఘిక వ్యవసాయాభివృద్ధికి తోడ్పడగలమని వివరించారు.

నలుగురు ఆంధ్ర పోలీసు అధికారులకు రాష్ట్రపతి పతకాలు

న్యూఢిల్లీ, జనవరి 27 : మచిలీపట్నం లోని డిప్యూటీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ బంకం రామచంద్రారెడ్డికి రాష్ట్రపతి పోలీసు పతకం లభించింది.

1969 సంవత్సరం రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్రపతి పోలీసు పతకాలు ప్రకటించిన 135 మంది పోలీసు అధికారులలో విశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీ మల్లి అప్పలరాజు, గుంటూరుజిల్లాలో సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ కొండముది హనుమంతరావు, తూర్పుగోదావరి జిల్లాలో సబ్‌ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ షబ్రహింగారి గూడా వున్నారు.

ఖమ్మం జిల్లా పరిషత్ సెక్షన్ క్లర్కుగా పనిచేస్తూ నిర్లక్ష్యాన్ని సహించేస్తూ ఉపాధ్యాయులు హైకోర్టులో రిట్ దాఖలు చేశారు. న్యాయమూర్తి స్టే ఉత్తర్వులను జారీచేస్తూ ఉపాధ్యాయుల నిజ పిర్యాదు ఎందుకు అంగీకరించరాదో సంజాయి

భారత్-సింహళం సహకార విస్తరణ

సంయుక్త పరిశ్రమల స్థాపన. ఎగుమతుల నిర్వహణకుఒప్పందం దినేష్‌సింగ్‌ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 27:

ప్రాంతీయ సహకారం కింద ప్రాధాన్యతల ప్రాతిపదికపై భారత్, సింహళం దేశాలమధ్య వాణిజ్యానికి ఉభయ దేశాలమధ్య ఒక ఒప్పందం కుదిరిందని కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ దినేష్‌సింగ్ నిన్న ఇక్కడి వెల్లడించారు.

సంయుక్తంగా పరిశ్రమలు నెలకొల్పి, మూడవ పక్షం దేశాలకు సంయుక్తంగా వస్తువుల ఎగుమతికి కూడా అంగీకారం కుదిరిందని ఆయన చెప్పారు

సింహళం, భారతదేశాల మధ్య ద్వైపాక్షిక ప్రాతిపదికపై సహకారం పటిష్ఠం చేయడానికి, ఆసియా దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాలసంస్థ కిందగల వర్తమాన దేశాలలో ప్రాంతీయ సహకారానికి పునాదులు వేయడానికి ప్రథమచర్యను తీసుకున్నట్టు అయిన తెలియజేశారు.

చేనేత, చర్మ పరిశ్రమ ప్రతినిధులు శ్రీ దినేష్‌సింగ్‌ను విమానాశ్రయంవద్ద కలుసుకున్నారు వాణిజ్య మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ కె. బి. లాల్‌తో, నిన్న మధ్యాహ్నం కొలంబోనుంచి ఇక్కడకువచ్చిన దినేష్ సింగ్ జెనీవా బయలుదేరి వెడుతున్నారు. జనవరి 28 వ తేదీన అక్కడ జరిగే యూరోపియన్ పార్లమెంటు సమావేశంలో ఆయన ప్రసంగిస్తారు.

భారత్-సింహళం ఆర్థిక సహకారసంఘం పేన్న జరిపిన ప్రథమ సమావేశంలో వాణిజ్య, పరిశ్రమలకు రెండ ఉపసంఘాలు ఏర్పాటు చేశారు. మేలో ఈ సంఘం మళ్లీ సమావేశం జరిపేలోగా ఈ సమస్యను గురించి పరిశీలించవలసిందిగా ఈ ఉపసంఘాలను కోరడం జరిగింది.

ద్వైపాక్షిక ప్రాంతీయ సహకారం విస్తరణకు, ప్రాధాన్యతపు సుంకాలు, కోటాలు, విదేశీ మారకద్రవ్యంవంటి వాటిలో ప్రాధాన్యత ఏర్పాట్లు, ప్రభుత్వ వాణిజ్యసంస్థలు, ప్రభుత్వ కొనుగోళ్లు, వాణిజ్యం చెల్లింపులు, పరపతి సౌకర్యాలలో ద్వైపాక్షిక ఏర్పాట్లు చేయాలని ఈ సంఘం తన ప్రథమ సమావేశంలో అంగీకరించాలి

పారిశ్రామిక అభివృద్ధి స్థాయి, ఆర్థిక వ్యవస్థ పరిమాణం, జీవన ప్రమాణాలు, చెల్లింపులు సమస్యలపట్ల ఉభయ దేశాల మధ్య నూతన సహకారం అవసరమని కూడా గుర్తించింది

మొత్తం ఆర్థిక రంగానికి సంబంధించి భారత్, సింహాల మధ్య ఏర్పాటుకు ముఖ్యమైన చర్యలపై ఈ సంఘం నిర్ణయం తీసుకున్నది.

పరస్పర ప్రయోజన కరమైన ఏర్పాట్లకు సింహళ ప్రభుత్వం 'అవిత వాంచను' వ్యక్తం చేసినట్లు చర్చలు సూచించినవని శ్రీ దినేష్ సింగ్ అన్నారు ద్వైపాక్షిక ప్రాతిపదికపై జరిగే ఈ వాణిజ్యాభివృద్ధి ప్రాంతీయ సహకారంలో భాగంగా వుంటుందని, ఆసియా దూరప్రాచ్య ఆర్థిక వ్యవహారాల సంఘంలోని ఇతరదేశాలు కూడా భారత, సింహళం దేశాలతో చేతులు కలపవచ్చునని ఆయన అన్నారు.

ఆసియన్ సమిష్టి మార్కెట్ విషయంలో ప్రశ్నకు ఆయన బదులుచెబుతూ, అది వాంఛనీయమేనని, కాని సమిష్టి మార్కెట్‌కు దారితీసే సన్నిహిత సహకారాన్నిగురించి వారు ఆలోచించాలని సూచించారు.

——:o:——

తూర్పు ఆఫ్రికన్ దేశాల్లో విదేశీ ద్రవ్యనిబంధలు కట్టుదిట్టంచేస్తూ చర్యలు

నైరోబి, జనవరి 27 : దేశీమారక ద్రవ్యాన్ని ఆదా చేసుకునేందుకు ఏలుగా తూర్పు ఆఫ్రికాలోని కెన్యా, ఉగాండా, టాంజానియా దేశాల సెంట్రల్ బ్యాంకులు కొన్ని చర్యలు తీసుకున్నాయి.

కొత్త వాణిజ్య లైసెన్సుల చట్టం ఫలితంగా మరి కొద్ది మాసాలలో ఆసియా వర్తకులు నిధులు తరలించుకు పోయే అవకాశం వున్నందున ఈ చర్యలు తీసుకున్నట్లు వచ్చిన వ్యాఖ్యానాలను కెన్యా సెంట్రల్ బ్యాంకు అధికారి నిరాకరించారు.

విదేశాలకు ప్రయాణం చేసేవారికి కేటాయించే విదేశీ ద్రవ్యంలో కూడా కోత విధించబడింది.

మల్లవీరులకు గుంటూరులో సన్మానం

గుంటూరు, జనవరి 27 : జెంగుళూరు మల్ల యోధుడు శ్రీ కృష్ణప్ప పహిల్వాన్, నెల్లూరు మల్లయోధుడు శ్రీ మునుస్వామి పహిల్వాన్‌లను ఇక్కడ బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో పట్టణ కన్నడ సంఘంవారు సన్మానించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీమాన్ కొమాండూరి సంపత్‌కుమార్ ఆచార్య అధ్యక్షత వహించారు.

సర్వశ్రీ మోతుర్ల ప్రభాకరరావు, గర్రె వీరభద్రయ్యగుప్తా, పురపాలక సంస్థాధ్యక్షులు శ్రీ నేదురుపల్లి వెంకయ్య(ఏం.ఎల్.ఎ.), శాసన సభ్యులు శ్రీ శంకర్యాయల అంకమ్మనాయుడు గారలు ప్రసంగిస్తూ మల్ల యుద్ధం పోటీల్లో పాల్గొన్నవారిని అభినందించారు. పట్టణ రెజిస్టింగ్ కమిటీవారు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో ఈ నెల 12వ తేదీనుండి మల్ల యుద్ధం పోటీలు నిర్వహించారు. బెంగుళూరు, షిమోగా, కొల్హాపూర్, నెల్లూరు, కాకినాడ, విజయవాడ మొదలైన పట్టణాలనుండి మల్లవీరులు వచ్చి ఈ పోటీల్లో పాల్గొన్నారు. మల్లవీరుల ప్రతిభను సభ్యులు ప్రశంసించారు. శ్రీ కృష్ణప్ప పహిల్వాన్, శ్రీ మునుస్వామిపహిల్వాన్, ఉచితరీతిని కృతజ్ఞత తెలియజేశారు. కన్నడసంఘం కార్యదర్శి శ్రీ ఎం. వెంకట్రావు వందనసమర్పణ చేశారు.

శ్రీకాకుళం ఆసుపత్రి భవనం

జిల్లా కలెక్టరుచే ప్రారంభోత్సవం

శ్రీకాకుళం, జనవరి 27: ప్రభుత్వ ఆసుపత్రికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆదేశానుసారం జిల్లా కలెక్టరు శ్రీ బి. ఆర్.కె.శాస్త్రి ఈ నెల 20వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. అయిదువేల మంది ఈ ప్రారంభోత్సవ సభకు హాజరయినారు. నూతన పడకలతో మూడు ఆపరేషన్ థియేటర్లతో ఈ ఆసుపత్రి భవన నిర్మాణం జరిగింది.

ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీ టి. ఎల్. నరసింహారావు అభ్యాగతులకు స్వాగతం చెప్పారు.

అన్ని పరికరాలతో యిలాంటి ఆసుపత్రి ఏర్పాటు జిల్లా ప్రజల అదృష్టంగా ఆయన పేర్కొన్నారు.

వైద్య సేవల అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ బి. రామచంద్రన్‌ను పరిచయం చేశారు.

అన్ని సౌకర్యాలతో శ్రీకాకుళం వారికి నేడు ఆసుపత్రి సమకూరిందని ప్రారంభోత్సవం చేస్తూ శ్రీ శాస్త్రి చెప్పారు. మానవదృష్టితో రోగులకు డాక్టర్లు, సిబ్బంది సేవ చేయుగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు. ముఖ్య అతిథికి డాక్టర్ రమణరావు పుష్పమాల సమర్పించారు. డాక్టర్ టి. ఎల్. నరసింహారావు వందనసమర్పణ చేశారు. (స్వ. వి.)

——:o:——

బూపట్లలో గాంధీ శతజయంతి ఉత్సవం

బూపట్లు, జనవరి 27 : స్థానిక రోటరీక్లబ్ క్షేత్రప్రచారశాఖ వారి ఆధ్వర్యాన గాంధిజీ శతజయంతి ఉత్సవములు 28, 29 తేదీలలో జరుగుతాయి. 30 వ తేదీన గాంధిజీ వర్ధంతి జరుగుతుంది. శ్రీ స్థానం పార్థసారథి. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్య, శ్రీ బెండపూడి నారాయణరావు, శ్రీ ఇస్కాచెంచయ్య, శ్రీ బొడమేధ చంద్రమపులి, శ్రీ యం. వి. రామమూర్తి లు పై కార్యక్రమాలలో పాల్గొంటారు.

ఐకమత్య సాధనకు దీక్ష వహించాలి

రిపబ్లిక్ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు గవర్నరు దేశాయ్ సందేశం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 27 : "రాజకీయ స్వాతంత్ర్యం సాధించుటంలో విజయం సాధించినప్పటికీ, ఆర్థిక, సాంఘిక స్వాతంత్ర్యాలు కూడా సాధించేవరకు మన అసలు సమస్యలు తీరవు. ఇది మహాత్మా గాంధి శత జయంతి సంవత్సరం కనుక, మనం జాతీయ సమైక్యతా భావం పెంపొందించుకొని దేశ పురోభివృద్ధికి, మత సామరస్యానికి మన జీవితాలు పునరంకితం చేసుకోవాలి అని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్, గత రాత్రి భారత రిపబ్లిక్ 19 వ వార్షిక దినోత్సవం సందర్భంలో ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంనుంచి రాష్ట్ర ప్రజల నుద్దేశించి ఇచ్చిన సందేశంలో విజ్ఞప్తి చేశారు. శ్రీ ఖండూభాయ్ దేశాయ్ తమ సందేశంలో ఈ క్రింది విధంగా అన్నారు:

"నేటి భారత రిపబ్లిక్ అవతరించి 19 సంవత్సరాలు పూర్తి అయినది. నిజంగా ఇది ఆనందోత్సాహాలు వెల్లివిరిసే సమయం. ఈ ఉత్సవాన్ని మన ప్రజలు సముచితంగా జరుపుకొన్నారు. ఆంధ్రప్రదేశ్ పొరుగుకు, ఇతర ప్రాంతాల ప్రజలుకూడా రిపబ్లిక్ దినోత్సవ సందర్భాన శుభాభినందనలు తెలుపుతున్నారు.

ఈ రోజున స్వార్థ రహితంగా దేశానికి సేవ చేయుటకు మనం పునః దీక్షాకంకణ బద్ధులం కావాలి. మనం ఇంతవరకు సాధించిన ఫలితాలను బేరీజు వేసుకొనుటకు కూడా ఇది తగిన సమయం. కుల, మత, వికృతగానీ, ధనికుడు, బీదతేడాలుగానీ, విద్యావంతుడునిర్విద్యహీనుడు అనే తేడాగానీ ఏమీ లేకుండా, స్వేచ్ఛా భారతంలో అందరు సర్వోజనులకు వోటింగు హక్కు, మన ప్రజాస్వామిక రాజ్యాంగం ప్రసాదిస్తున్నది. కాని ఇంకా ఆర్థిక స్వాతంత్ర్యం. సాంఘిక స్వాతంత్ర్యం సాధించవలసివుంది. అందుకని పేదరికం, వ్యాధులు, నిరక్షరాస్యత, అజ్ఞానం, నిరుద్యోగం, అంధ విశ్వాసాలు, అస్పృశ్యత, తదితర సాంఘికమైన చెడుగులన్నీ తొలగించుటకు మనం కృషి చేస్తున్నాము.

"నేటి ఉదయం భారతీయ పదాతిసైన్యం, వైమానికదళం, పోలీసు, ఎన్. సి. సి., హోంగార్డు, జెయిలుగార్డు, అగ్నిమాపక దళం, ఆశ్విక పోలీసు దళంవాటన్నిటికీ చెందిన విభాగాలు అధికారులు, సిబ్బంది పాల్గొన్న సైనిక విన్యాసం చాలమంది చూసి వుంటారు. అట్టి సైనిక విన్యాసాన్ని తిలకించే గౌరవం నాకు లభించటం అదృష్టంగా భావిస్తున్నాను అట్టి గొప్ప ప్రమాణానికి చెందిన సైనిక విన్యాసంలో పాల్గొన్న, వివిధ దళాల విభాగాల వారందరికీ నా అభినందనలు తెలుపుతున్నాను.

పోలీసు పతకాల విజేతలకు నేను ఉదయం పతకాలను అలంకరించటం ఎంతో సంతోషకలిగించింది. వారిని కూడా అభినందిస్తున్నాను

"1950 జనవరి, 26 వ తేదీన మన దేశం సమగ్రమైన ప్రజాస్వామ్య రిపబ్లిక్‌గా రూపొందినది. ఆ రోజునే, అందరికీ సమానావకాశాలు ఆర్థిక, రాజకీయ సాంఘిక న్యాయం భావస్వాతంత్ర్యం, వాక్ స్వాతంత్ర్యం అందరికీ కల్గించే రాజ్యాంగాన్ని అమల్లోకి తెచ్చాము. కడచిన 19 సంవత్సరాలనుంచీ మన లక్ష్యాల సాధనకు ప్రయత్నం చేస్తున్నాము. పేద ప్రజల ఆర్థికస్థితిగతులు మెరుగుపరచాలనే ఆశయం దేశ వ్యాప్తంగా ప్రచారంలోకి వచ్చింది.

మన దేశంవంటి అభివృద్ధి చెందిన దేశంలో నిరుద్యోగం ప్రధాన సమస్య. వంశపర్వ ప్రణాళికల వలన ఏర్పడిన ఉపాధి అవకాశాలు, జనాభా విపరీతంగా అభివృద్ధి చెందినందువలన ఏమాత్రం నిరుద్యోగ సమస్యను పరిష్కరించడం ఉపయోగకరం కాలేకపోతున్నవి.

"సామ్యవాద సమాజ స్థాపన మన లక్ష్యం. అట్టి సమాజాన్ని ప్రతి గ్రామంలోని సహకార సంఘాలను నెలకొల్పి గ్రామంలోని ప్రతి కుటుంబానికి అందులో సభ్యత్వం ఉండేట్టు చేయటంద్వారా సాధించవచ్చును.

సహకార సంఘాలద్వారా ప్రజలకు అన్నివిధ లైసెన్సుల సౌకర్యాలు అందించటం సులభం. గ్రామస్థులలో ఐక్యత ప్రజాస్వామ్య పునాదుల పటిష్టం చేయటం అట్టి సహకార సంఘాలద్వారా సాధ్యం అవుతుంది.

"రాజకీయ స్వాతంత్ర్యం ప్రజలందరకూ ప్రజాస్వామిక, అహింసాయుత, శాంతియుత పద్ధతిలో శ్రేయోభాగ్యాలను సాధించుటకు సాధనం మాత్రమే అనే విషయం చెప్పనక్కరలేదు ఐక్యత పెంపొందించటం పరంపరంగా గట్టి కృషి చేయటం చాల ముఖ్యం. అనైక్యతవలన మన దేశం లోగడ ఎన్నో ప్రమాదాలకు గురి అయినట్లు చరిత్ర గుణపాఠం చెప్పుతోంది. అందుకని సహనం, పరస్పర అవగాహన అలవర్చుకోవాలి. ఇవి ఐక్యతకు అవసరమైన గుణాలు.

"మనకు స్వతంత్రత సిద్ధించి 21 సంవత్సరాలు మాత్రమే అయింది. రాజకీయంగా చిన్న దేశమే అయిన మనకు సంప్రదాయమైన సంస్కృతీ సంపద ఉన్నది. ఆధ్యాత్మిక ఔన్నత్యం ఉన్నది. మనం అభ్యుదయానికి కృషి చేయటంలో ఈ నైతిక ఆధ్యాత్మిక విలువలను విస్మరించకూడదు. క్రమశిక్షణతో కర్తవ్య దీక్షతో, చిత్తశుద్ధితో ఎవరి విధుల వారు స్వార్థరహితంగా నిర్వర్తించటం కావలసినది. అలా జరిగినప్పుడు ఇప్పుడు కనపడకుండా చాల దూరంగా ఉన్నట్టు తోస్తున్న అభ్యుదయం చాల త్వరలోనే సాధించవచ్చును.

"ఇది గాంధి శత జయంతి సంవత్సరం కనుక ఈ రిపబ్లిక్ దినోత్సవానికి విశేష ప్రాధాన్యం ఉంది. గాంధిజీ మనకు స్వదేశీ సిద్ధాంతంద్వారా జాతీయతా భావం ఆత్మగౌరవం కల్గించారు. జాతీయ సమైక్యతా భావం మనలో గట్టిగా నాటుకొనుటకు గాంధి శత జయంత్యుత్సవాలు మనలో స్ఫూర్తిని కల్గించాలి. ఈ శుభ సమయంలో గాంధిజీ బోధించిన జాతీయ ఐక్యతకు, సమతాసామరస్యానికీ, హరిజన ఉద్ధరణకు దీక్షాంకణబద్ధులు కావలసినదిగా ఆంధ్రప్రదేశ్ పౌరులకు విజ్ఞప్తి చేస్తున్నాను."

పారాయణగారిడి గారు సభకు వాయిదావేయవలసి వస్తున్నారు.

శ్రీ గద్దె విష్ణుమూర్తి జిల్లా సంఘం ఏర్పరచేందుకు సభ ఏర్పాటుచేసే సమిత్తం శ్రీఆలపాటి సత్యనారాయణగారు సమావేశకర్తగా ఉంటారని సూచించారు.

ఏలూరు పొగాకు బోర్డు వర్తక సంఘాధ్యక్షులు శ్రీ ఉమ్మా జనార్దనరావు, మంత్రి గార్కి విజ్ఞప్తి సమర్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పొగాకు అమ్మకంపై కూడా అమ్మకపుపన్ను విధించాలని ఆలోచిస్తున్నదని ఈ ఆలోచన చాలా గర్హనీయమైనదనీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారు తమ దూరపు విరమించుకోవలసిందిగా సలహా యివ్వాలనీ కోరారు.

(స్వ.వి.)

పొగాకు రైతుల సంఘాల ఏర్పాటు

సాధక బాధకాల నివారణకు అవసరమని కేంద్రమంత్రి రఘురామయ్య వివరణ

ఏలూరు, జనవరి 27: ఢిల్లీలో ఎంతో సేపూ వర్తకులగోడు వినపడుతుండిగాని, రైతుగోడు వారి కష్టసుఖాలు వినపడవు. ఈ పరిస్థితి మారాలంటే పొగాకు రైతులంతా సంఘటితమైన సంఘంఏర్పరుచుకోవాలి అని పండూరులో జరిగిన పశ్చిమగోదావరిజిల్లా నాటుపొగాకు రైతుల సభకు కేంద్రపెట్రోలు రసాయనిక శాఖల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య చెప్పారు. సభకు అన్నిచోట్లనుండి పొగాకు రైతులు, సర్వశ్రీ కొమ్మారెడ్డి సూర్యానారాయణ,మాగంటి అంకినీడు, అప్పారిబాపినీడు, గద్దెవిష్ణుమూర్తి, మొలపర్తి రామమోహనరావు, వీర మాచనేని వెంకటనారాయణ, వేగుంటదశరథరామయ్య,గారపాటిచినకనకయ్య, బాచిన సుబ్బారావు, శిష్ట బ్రహ్మయ్య, ఉమ్మా జనార్దనరావు,బలున బుచ్చయ్యమొదలైనవారు హాజరైనారు. శ్రీ మొదపర్తి రామమోహనరావు సభకధ్యక్షత వహించారు.

శ్రీ కొమ్మారెడ్డిసూర్యానారాయణ, కేంద్ర ప్రభుత్వంవారికి మన నాటుపొగాకు రైతుల యిబ్బందులు తెలియకుపోవడం వలనకూడా ఇలా పొరబాట్లు జరుగుతున్నాయన్నారు.

నాటుపొగాకు యుతదేశాలవారు కూడా ఘాటుసిగరెట్లు నిమిత్తం కొంటున్నారు ఈ సమస్యలన్నీ ఆలోచించే నిమిత్తం త్వరలో కేంద్రఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీదేశాయ్ వాణిజ్యశాఖపట్టణం రానున్న అవకాశం పురస్కరించుకుని ఏలూరులో అఖిలాంధ్రపొగాకు ఉత్పత్తిదార్లసభ ఏర్పాటు చేస్తానంటే శ్రీ రఘురామయ్య అంగీకరించారు. భిమడోలులో పంచదారమిల్లు స్థాపించడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అంగీకరించాయి. కొలదికాలంలోనే మంజూరుకావచ్చు.

తరువాత నాటుపొగాకు రైతులు సంఘం తరపున అధ్యక్షులు శ్రీఆలపాటి సత్యనారాయణ మూర్తి స్వాగతపత్రంసమర్పించి, పొగాకు రైతుల యిబ్బందులు తెలిపారు.

కార్యదర్శి శ్రీ చల్లగళ్ళ సూర్యనారాయణ, పొగాకు రైతుల సంఘాలు ఏర్పరుచుకోవాలన్నారు.

శ్రీ రఘురామయ్యగారు మాట్లాడుతూ, పొగాకుగోడు ఢిల్లీలో వినబడేప్పుటికి, యిక్కడి స్థితి, పండించిన రైతు కష్టంకంటే ఏదో వచ్చిన ధరకు వర్తకులకిమ్మనేయడం జరిగి ఉంటుంది. ప్రభుత్వం ప్రయత్నించి, విదేశం నుండోనుంచిధర,విడుదల సంపాదిస్తే దానివలన లాభంపొందేది వర్తకులే. ఈ పరిస్థితి మారాలంటే రైతులు సమసంఘటితులై తమకు పొగాకు పండించినందుకైన ఖర్చులు యింత మనులు వెళ్లాలనీ, ఇంతధరవస్తేనే గట్టిగా చెప్పగలగాలి. ఇదివరకు అనేక రాజకీయ పార్టీలు రైతుసంఘాలు స్థాపించారుగాని, అవి పనిచేయడం లేదు. రైతు పొగాకు నిల్వచేసికోగల్గినట్లయితే మంచిలాభం వస్తుంది. దానికి శీతలీకరణయంత్రాలు అందాలి. నాటుపొగాకుకు ఇంగ్లండు, దాని అనుబంధదేశాలంటున కెనడా, ఆస్ట్రేలియాలతప్ప ఇతరదేశాలలో కొటాలు పొగాకుధర అంతర్జాతీయ ఉత్పత్తి పరిస్థితులపై ఆధారపడి వుంటుంది. ప్రముఖ దేశం లోని పెద్దప్రయివేటు కంపెనీలు అన్ని దేశాలలో తమ ఏజంట్ల ద్వారా ఉత్పత్తి ఎంత అయింది వివరాలు సేకరించి, ఆ ప్రకారం ధరపెట్టి కొంటారు. ప్రభుత్వం కూడా అదే చేయాలి. ఇందు నిమిత్తం పొగాకు బోర్డు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నామని మన రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది.

త్వరలోనే ఏర్పడ వచ్చు. బోర్డు ఏర్పడైనా దానికైనా సలహా ఇచ్చేందుకు రైతు సంఘాల అవసరం. సింధ్రీ అమోనియా మనదేశంలో ఎక్కువగా వాడుతారు. అది వేస్తేనే బాగా పండుతుంది అంటారు. మీ భూములలోని పట్టి మాదిరీలు పంపితే వాటిని పరిశోధన చేసింది, దానికి సింధ్రీ అవసరమా తగినదా రుజువైతే మనకు ఎక్కువ కోటాహక్కుట్టు కూడగలదు. ధరల విషయంలో శ్రీ సూర్యనారాయణగారిడి గారు సభకు వాయిదావేయవలసి వస్తున్నారు.

శ్రీ గద్దె విష్ణుమూర్తి జిల్లా సంఘం ఏర్పరచేందుకు సభ ఏర్పాటుచేసే సమిత్తం శ్రీఆలపాటి సత్యనారాయణగారు సమావేశకర్తగా ఉంటారని సూచించారు.

ఏలూరు పొగాకు బోర్డు వర్తక సంఘాధ్యక్షులు శ్రీ ఉమ్మా జనార్దనరావు, మంత్రి గార్కి విజ్ఞప్తి సమర్పిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం పొగాకు అమ్మకంపై కూడా అమ్మకపుపన్ను విధించాలని ఆలోచిస్తున్నదని ఈ ఆలోచన చాలా గర్హనీయమైనదనీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వారు తమ దూరపు విరమించుకోవలసిందిగా సలహా యివ్వాలనీ కోరారు.

(స్వ.వి.)

కనుమూరు నిష్ఠుల కష్టాలు తాత్కాలికం

పార్వతీపురం ప్రాంతాలలో కరపత్రాలు

విజయనగరం, జనవరి 27 : పార్వతీపురం ఏజెన్సీ ప్రాంతంలో మావో సూక్తులతో పార్వతీపురం ప్రాంతం ఉగ్రవాద కమ్యూనిస్టులు కరపత్రాలు ఎక్కువగా పంచిపెడుతున్నట్లు విజయనగరం పోలీసు ప్రధాన కార్యాలయానికి చేరిన సర్క్యులారునుసరించి తెలుస్తున్నది. ప్రభుత్వం పైన మావో యిస్టు కమ్యూనిస్టు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు.

కురుపాం పోలీసు స్టేషన్ దోపిడి కేసులో ఫిర్యాది షేషగిరి రావుమూర్తి తదితర భూస్వాముల దోపిడీదారులని కరపత్రంలో పేర్కొన్నారు. పలు రైతులను దోచుకున్నారని ఆ కరపత్రంలో పేర్కొన్నారు. ప్రస్తుత పరిపాలనా యంత్రాంగం అమెరికా రష్యాలకు ఏజంట్లుగా వ్యవహరిస్తున్నదని విప్లవ వాదులను దోపిడీదారులుగా పేర్కొంటున్నదని ఆ కరపత్రంలో ఆరోపించారు. ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరు, పలు రాయుధ పోలీసులు చనిపోయినట్లుకూడా కరపత్రంలో పేర్కొన్నారు.

మావో ప్రేరిత విధంగా కమ్యూనిస్టుల కష్టాలు కలకాలం కావురం చేయవన్నారు. ప్రస్తుత పరిపాలనా యంత్రాంగం అంత మొందుతుందన్నారు. సాయుధ పోరాటం జరగాలన్నారు.

కరపత్రాలువ్రాసిన వారిజాడను అచ్చువేసిన ప్రెస్సు జాడను తీయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదు. (స్వ.వి.)

——:o:——

గుడిపాడులో కుటుంబనియంత్రణ ఉపకేంద్రం

నెల్లూరు, జనవరి 27: నెల్లూరుజిల్లా ఆత్మకూరు తాలూకా గుడిపాడు గ్రామంలో కుటుంబ నియంత్రణ ఉపకేంద్రానికి జిల్లా వైద్య అధికారి శ్రీ వి. చంద్రమపులిరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

ఉత్సవసభకు ఆత్మకూరు పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ పి. వెంకటసుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను వివరిస్తూ జిల్లా వైద్య అధికారి డాక్టర్ జి. నరసింహం, డాక్టర్ బి. సుందర రామిరెడ్డి, శ్రీ డి. ఎస్. నారాయణరెడ్డిలు ప్రసంగించారు.

కుటుంబనియంత్రణ ఉపకేంద్రం ప్రయోజనాలను వినియోగించుకోవలసిందిగా గ్రామస్తులకు శ్రీ ఎ. పాపారావు విజ్ఞప్తి చేశారు.

ఆత్మకూరు ఉపాధ్యక్షుడు శ్రీ షేక్ ఖాదర్. బి. డి. ఓ. శ్రీ ఎం. ఎం. దస్తగిరిలు ఉత్సవానికి హాజరయినారు.

అన్నసముద్రంపేట, పెద్దబ్బాయిపురం, గుడిపాడు, అబ్బాసాహెబ్‌పేట, నాగసముద్రం గ్రామాలను కలిపే 12మైళ్ల రోడ్డు నిర్మాణానికి శ్రీ వి. చంద్రమపులి ప్రారంభోత్సవం చేశారు.

సర్పంచ్ శ్రీ శిద్దవరపు వెంకటసుబ్బారెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

ఆకాశవాణి

బుధవారం, జనవరి 29

హైదరాబాద్—ఎ

(405.4 మీటర్లు)

ఉ:—6.30 వందేమాతరం 6.40 భక్తి రంజని 7.15 బి. లలిత 7.45 సంకీర్తనం 7.55 సూక్తిముక్తావళి 8.30 వీణ.

మ:—11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 చిత్రసీమ 2.00 ప్రసార సమాప్తి.

సా:—5.55 స్థానికప్రకటనలు 6.05 ప్రాంతీయవార్తలు 6.30 గ్రామీణుల 7.15 వెలుగుబాట7.45 "సంఘమిత్ర" 8.15 వీణ 9.15 నడుస్తున్న చరిత్ర 9.30 ఢిల్లీనుండిరిలే 10.00 బి. లలిత 11.35 జనగణమన.

హైదరాబాద్ బి

ఉ:—6.30 వందేమాతరం 6.45 సుగం సంగీత్ 7.00 ఖయాల్.

మ:—2.00 చిత్రపటాసే 2.20 సుగం సంగీత్ 2.50 సుగంసంగీత్.

రా:—8.30 ప్రాదేశిక సంగీత్ 9.00 చిత్రపటాసే 10.00 వి. ఆర్. ఆత్వాలే 10.30 జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ:—6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్ వలె 8.30 హైదరాబాద్ వలె

మ:—11.45 పాటశాలలకు 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 మహిళా సమాజం 1.40 పసిడిపంటలు.

సా:—5.30 బి. రామకృష్ణశాస్త్రి 5.55 స్థానిక కటనలు 6.15 వాద్యబృందము 6 30 జానపదగేయాలు 6 45 వెలుగు బాట 7 15 పం: సీమలు 7 45 సంఘమిత్ర" 8 15 శ్రోతలకొరివిపాటలు 9 15 క్లారినెట్‌పై రాగప్రసారం 10 00 బి రామకృష్ణశాస్త్రి 10 35 జనగణమన.

మద్రాసు—ఎ

(416 7 మీటర్లు)

ఉ:— 6 00 వందేమాతరం 6 45సంగీతామృతం 7.30 పామాలై 8.15 లక్ష్మీరాజగోపా 8.45 చిత్రగానం 9.15 వయోలిన్ 9.45 వాద్యసంగీతం 10.00 వి. శ్రీవత్స 10.30 మధురగీతం.

మ:- 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.40 వాద్యగోష్ఠి.

సా:— 5.30 సంగీతపాటలు 5.45 సంస్కృతిపాటలు 6.45 చిత్రగానం 8.00 నాటిక 8.30 మెల్లిశ్రీ 9.30 వయోలిన్ 10.00 చిత్రగానం 11.00 జనగణమన.

బలము మరియు ఆరోగ్యమునకు వాటర్‌బరీస్ కాంపౌండ్ త్రాగండి



వాటర్‌బరీస్ కాంపౌండ్—అత్యంత నమ్మకమైన టానిక్

వార్నర్-హిందుస్తాన్ లిమిటెడ్
WH 7987 TL

కొత్తగూడెంలో వీరభద్రయ్యకు సన్మానం

(స్వకీయ విలేఖరి)

కొత్తగూడెం, జనవరి 27: మద్యనిషేధ మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు ఖమ్మంలో స్థానిక రంగస్థల నటుడు శ్రీ మద్దూరి వీరభద్రయ్యను సన్మానించి ఆయనకు "రంగసింహ" అను బిరుదును ప్రదానం చేశారు.

కొత్తగూడెంకాలరీ అధికారులు సంఘం హాలులోజరిగిన యీ సన్మానసభకు డిప్యూటీ కలెక్టరు శ్రీ యం.కె.ఆర్.వినాయకరావు అధ్యక్షత వహించారు. శ్రీ కై. భాస్కరరావు, శ్రీ జి. కమలాకరరావు స్వాగతం చెప్పారు.

మంత్రి శ్రీ వెనిగళ్ళ సత్యనారాయణరావు శ్రీ కె. సుదర్శన్. శ్రీ యం. చంద్రశేఖర శర్మ మొదలగువారు శ్రీ వీరభద్రయ్య ప్రజ్ఞాపాటవాలను ప్రస్తుతించారు.

బేబీ యం. మంజుల భరతనాట్యప్రదర్శన, శ్రీ వీరభద్రయ్యచే "భార్గవరావ "అను మోనాయాక్టు జరిగాయి.

శ్రీ రాజారావు వందన సమర్పణ కావించారు.

సర్వోత్తమ తెలుపుకోసం టినోపాల్

ఆఖరిసారి బట్టలు జాడించడానికి ముందు కాస్త టినోపాల్ వేయండి.

మరి చూడండి. మీ తెల్ల బట్టలన్నీ మిరుమిట్లు గొలిపేలా మెరుస్తాయి—పర్దులు, చీరెలు, దువ్వట్లు, తువ్వాళ్లు.

ఈ అదనపు తెల్లదనం మూలంగా మీకు ఖర్చు ఎంతో? ఒక బట్టకు ఒక పైసా కూడా కాదు. టినోపాల్ శాస్త్రీయంగా తయారుచేయబడిన తెల్లదనమునిచ్చే తయారు. ఇది బట్టలకు ఏ విధంగానూ హాని చేయదు.

టినోపాల్ యొక్క యితర ప్యాకులు: